

నిర్మలమ్మ పద్దుపై మిశ్రమ స్పందన వ్యక్తం అవుతోంది. చెప్పుకోదగ్గ ఊరట ఏమీ లభించలేదు. అలాగే పెద్దగా వడ్డింపులు లేవు. గురువారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో ఆదాయ పన్ను పరిమితిని రూ.10లక్షలకు పెంచుతారని అందరూ ఆశించారు. గతంలో వలే రూ.7లక్షలకు పరిమితం చేయడంపై వేతన జీవులు, మధ్యతరగతి వర్గాలు నిరాశ చెందాయి. అలాగే పీఎం కిసాన్ సాయం ప్రస్తుతం ఇస్తున్న రూ.6వేలకే పరిమితం చేయడం రైతులను నిరాశపర్చింది. అయితే పూర్తి స్థాయి బడ్జెట్‌లో పలు అంశాలకు ప్రాధాన్యత ఉంటుందని కొన్ని వర్గాలు అంచనా వేస్తుండగా మరికొన్ని వర్గాలు పెదవి విరుస్తున్నాయి.

నిర్మలమ్మ మధ్యంతర బడ్జెట్‌పై మిశ్రమ స్పందన

- ఎటువంటి ఊరట లేదంటున్న విభిన్న వర్గాలు
- పెరగని ఆదాయ పన్ను పరిమితి
- పీఎం కిసాన్ యోజనలోనూ లేని మార్పు
- రాష్ట్రానికి కేటాయింపులపైనా పెదవి విరుపు
- రైల్వే ప్రాజెక్టులపై స్పష్టత కరువు

ఉపాధికి ఊరట



గతంలో భారీగా నిధుల కోత విధించిన గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ఈసారి రూ.86వేల కోట్లు కేటాయింపు మంచి పరిణామమే. అధికంగా ఆ పనులు జరిగే జిల్లాలకు ఇది ఉపయుక్తం కానుంది. జిల్లాలో మొదటి నుంచి ఉపాధి పనులు ఎక్కువగానే జరుగుతున్నాయి.

సాదాసీదానే..!

ఒంగోలు, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి) : లోక్‌సభలో గురువారం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2024-25 మధ్యంతర బడ్జెట్ సాదాసీదాగా ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ కాకుండా మూడు మాసాలకు సరిపడా మధ్యంతర బడ్జెట్‌ను మంత్రి ప్రవేశపెట్టారు సాధారణంగా విధాన నిర్ణయాలు, భారీగా కొత్త పథకాలు, ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా ఈ తరహా బడ్జెట్‌లో ఉండే అవకాశం లేదు. అయితే జనరల్ ఎన్నికల ముందు కావడంతో ఉన్న పథకాల అమలు, అత్యవసర అంశాలతోపాటు వివిధ వర్గాలకు ఊరట కలిగించే అంశాలు ప్రకటించే అవకాశం ఉందని అందరూ ఆశించారు. అందులో ప్రధానంగా వేతన జీవులు, మధ్యతరగతి వర్గాల వారు ఎదురు చూసే ఆదాయ పన్ను పరిమితి పెంపు, ప్రస్తుతం రైతులకు పీఎం కిసాన్ యోజన పేరుతో ఇస్తున్న నగదు పెంపు ఉంటుందని విస్తృతంగా ప్రచారం జరిగింది. అలాగే ఇతర కొన్ని కీలక అంశాలపైనా ఆయా వర్గాల్లో చర్చ సాగింది. ఎన్నికలు త్వరలో జరగనున్న విషయాన్ని పరిగణనలోకి తీసుకొని కొత్తగా ప్రజలపై భారాలు పడకుండా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జాగ్రత్తలు తీసుకున్నారు.



సుమారు రూ.48లక్షల కోట్లతో బడ్జెట్ ప్రతిపాదనలు చేయగా రూ.30లక్షల కోట్లు పన్నుల రూపంలో వస్తాయని ప్రకటించారు. మిగిలిన రూ.18లక్షల కోట్లు సమకూర్చుకోవడంపై స్పష్టత లేకపోగా ప్రత్యక్ష, పరోక్ష పన్నుల పెంపు లేకపోవడం ఊరట కలిగించే అంశం. అంగన్‌వాడీలు, ఆశాలను ఆయుష్మాన్ భారత్ పథకంలో చేర్చడం, ఇళ్ల నిర్మాణం, మౌలిక రంగాలకు కేటాయింపులు అంకెల రూపంలో భారీగానే కనిపిస్తున్నా మూడవ వంతు నిధులు అప్పులకు చెల్లింపులు చేయాల్సిన పరిస్థితుల్లో కేటాయింపులకు అనుగుణంగా ఖర్చు ఏ మేరకు అన్నది ప్రశ్నార్థకంగా ఆయా వర్గాల నుంచి వినిపిస్తోంది.

కేంద్ర బడ్జెట్ సమతుల్యత

- ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి



కేంద్ర మధ్యంతర బడ్జెట్‌లో సమతుల్యత ఉంది. అన్నిరంగాలకు సముచిత స్థానం కల్పించింది. మౌలిక సదుపాయాల కల్పనకు రూ.11.11 లక్షల కోట్లు, రక్షణ శాఖకు రూ.6.2 లక్షల కోట్లు, హోంశాఖకు రూ.2.03 లక్షల కోట్లు, రైల్వేశాఖకు రూ.2.55లక్షల కోట్లతోపాటు ఆహార సబ్సిడీ, వ్యవసాయం, రైతు సంక్షేమానికి, గ్రామీణాభివృద్ధి, హైవేల విస్తరణ, కమ్యూనికేషన్ రంగాలకు ప్రాధాన్యతిచ్చారు. రాష్ట్రాల ఆర్థికాభివృద్ధికి వడ్డీ రహిత రుణాల కేటాయింపుతోపాటు ఆర్థికలోటులో ఉన్న ఏపీకి న్యాయం జరుగుతుంది.

జిల్లాపై ప్రతికూలతే!

రాష్ట్రంలోని కీలక అంశాలకు పెద్దగా ప్రాధాన్యత లేదని తెలుస్తోంది. ఆ ప్రభావం జిల్లాపై తప్పకుండా పడుతుందని విశ్లేషకుల అంచనా. ప్రధానంగా నత్తనడకన సాగుతున్న నడికుడి- శ్రీకాళహస్తి రైల్వేలైన్ పనులు గురంచి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సి ఉండగా, ఆ స్థాయిలో కేటాయింపులు జరగనట్లేనని వామపక్ష నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే జాతీయ రహదారుల నిర్మాణం నత్తనడకన సాగడంతోపాటు నిమ్జ్ ఇతర పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి, జల రవాణా వంటి ప్రాజెక్టులు నిర్లక్ష్యం కానున్నాయి.

ఏపీని విస్మరించిన కేంద్రం

- జీవీ కొండారెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు



కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రాన్ని విస్మరించింది. ప్రత్యేక హోదా, విభజన చట్టం అమలు, పోలవరం, రాజధాని నిర్మాణం, మంజూరైన కేంద్ర సంస్థల పూర్తి, విశాఖ రైల్వేజోన్ ఏర్పాటు, కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణాలపై కనీస ప్రస్తావన కూడా లేదు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిలిపివేస్తామని చెప్పలేదు. ప్రకటించిన ఆక్వా హబ్‌లలో ఆంధ్రకు కేటాయింపు లేదు. నడికుడి- శ్రీకాళహస్తి రైల్వే లైను, ఇతర రైల్వే మార్గాల పూర్తికి నిధులు, కనిగిరి నిమ్జ్, దొనకొండ కారిడార్ల అభివృద్ధికి ప్రోత్సాహం వంటివి ఏమి లేవు.

అన్ని వర్గాలకూ ప్రాధాన్యం

-శిరసనగండ్ల శ్రీనివాసులు, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు



కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ బడ్జెట్‌లో అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పించారు. వచ్చే ఐదేళ్ల కాలంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 2కోట్ల ఇళ్లను నిర్మించడంతోపాటు రూఫ్ టాప్ సోలార్ పాలసీ కింద కోటి ఇళ్లకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందించనున్నారు. ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లకు ఆయుష్మాన్ పథకాన్ని వర్తింపజేయడంతోపాటు ఆదాయ పన్నులో పాత స్లాబులే కొనసాగించనుంది.

వైసీపీలో హైడ్రామా

చెవిరెడ్డికి పార్టీ బాధ్యతలపై ఆశ్చర్యం

ఆగమేఘాలపై ఒంగోలులో స్థలాల వ్యవహారం కదలిక

రైతుల ఖాతాల్లోకి సాయంత్రం నిధుల విడుదల

మార్కాపురం వదిలేది లేదు: ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

అధిష్ఠానం తాజా నిర్ణయాలతో అధికార వైసీపీలో ప్రకంపనాలు ప్రారంభమయ్యాయి. తనను మళ్లీ మోసం చేశారంటూ ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ ప్రత్యేక సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డితో రుసరుసలాడారు. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి పార్టీలో ప్రత్యేక బాధ్యతలు ఇచ్చిన నేపథ్యంలో జిల్లాలోని యావత్తూ వైసీపీ నేతలు, శ్రేణుల్లో కలకలం ఆరంభమైంది. ఇదిలా ఉండగా.. పోటీచేస్తే మార్కాపురంలో చేయాలే తప్పా గిద్దలూరు వెళ్లాలన్నా అధిష్ఠానం నిర్ణయాన్ని అంగీకరించకూడదని మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి అతని కుటుంబసభ్యులు నిర్ణయించుకున్నట్లు తెలిసింది.

ఆకస్మికంగా పార్టీ బాధ్యతలు

ఒంగోలు లోక్‌సభతోపాటు ఎస్‌ఎన్‌పాడు, కందుకూరు, కావలి అసెంబ్లీ స్థానాల పార్టీ బాధ్యతలు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి అప్పగించటం వైసీపీలో అలజడిని రేకెత్తించింది. ఈ విషయమై ఎమ్మెల్యే బాలినేని తీవ్ర అసంతృప్తికి గురికావటమే కాక ఆ విషయాన్ని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. అధిష్ఠానం ఆకస్మికంగా భాస్కర్‌రెడ్డికి పార్టీ బాధ్యతలను అప్పగించడంపై కొందరు నేతలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆ ప్రాంతాల్లో గెలాక్సీ గ్రానైట్, రామాయపట్నం ఓడరేవుల ఆదాయ వనరులను దృష్టిలో పెట్టుకొని బాధ్యతలను అప్పగించినట్లుగా భావిస్తున్నారు. దీంతో తీవ్ర అసంతృప్తికి గురైన బాలినేని వెంటనే సజ్జలకు ఫోన్ చేసినట్లు తెలిసింది. ఈ నిర్ణయంతో తనను మరోసారి మోసం చేశారని అంటూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది.

భూములిచ్చిన రైతులకు డబ్బులు

రాత్రికిరాత్రి హైదరాబాద్ వెళ్లిన బాలినేని తన రాజకీయ భవితవ్యంపై మంతనాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. రెండుమూడు రోజుల్లో ఈ అంశాలపై తుది నిర్ణయానికి వచ్చే అవకాశం కనిపిస్తుంది. ఇదే సమయంలో ఒంగోలులో అధికారులు భూసేకరణకు సంబంధించిన రైతులకు ఇవ్వాల్సిన డబ్బులను హడావుడిగా వారి అకౌంట్లలో వేయటం విశేషం. ఈవిషయాన్ని మూడు నాలుగు రోజులుగా అధికారులు సాగతీశారు. గురువారం 216మంది రైతుల బ్యాంక్ అకౌంట్లకు రూ.126.34 కోట్లను జమచేశారు. అంతేకాక రైతుల అకౌంట్లలో డబ్బులు వేసి పట్టాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేసినట్లు సాక్షాత్తు ఆర్డీవోనే ప్రకటన విడుదల చేశారు. తద్వారా బాలినేనిని సంతృప్తిపర్చే ఎత్తుగడలో భాగంగానే హడావుడిగా రైతులకు డబ్బులు ఇచ్చినట్లుగా భావిస్తున్నారు.

ఎట్టి పరిస్థితుల్లోనూ మార్కాపురాన్ని వదలకూడదు

పార్టీ అధిష్ఠానం గిద్దలూరు నుంచి పోటీచేయాలని చేసిన సూచనను అంగీకరించకూడదని మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి నిర్ణయించుకున్నట్లుగా తెలిసింది. మార్కాపురంతో ఉన్న అనుబంధంతో పార్టీ టికెట్ ఇస్తే ఇక్కడే పోటీ చేయాలని లేకపోయినా పోటీకి దూరంగా ఉండాలే కాని గిద్దలూరు వెళ్లాలనే ప్రతిపాదనను అంగీకరించకూడదనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. తన తండ్రి పరంగా, తన మామ పరంగా నియోజకవర్గంలో ఉన్న అనుబంధాన్ని దృష్టిలో ఉంచుకొని కుటుంబసభ్యులు, అనుచరులతో తర్జనభర్జనల అనంతరం ఆ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అయితే ఆ విషయాన్ని అధిష్ఠానానికి సున్నితంగానే తెలిపాలని భావించి సమాచారం పంపినట్లు చెబుతున్నారు.



కుటుంబ సభ్యుల మధ్య జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న గోపాలకృష్ణ

జేసీగా గోపాలకృష్ణ బాధ్యతల స్వీకరణ

ఒంగోలు (కలెక్టరేట్), ఫిబ్రవరి 1 : జాయింట్ కలెక్టర్‌గా రోణంకి గోపాలకృష్ణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా బంగ్లాలో కలెక్టర్ దినేష్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కలెక్టరేట్‌లోని జేసీ చాంబర్‌లో పండితుల వేదమంత్రాల మధ్య గోపాలకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల లక్ష్యాలను సాధించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విజయవాడలోని సర్వే సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ అడిషనల్ డైరెక్టర్‌గా పనిచేస్తూ బదిలీపై జిల్లాకు వచ్చి జేసీగా బాధ్యతలు స్వీకరిస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా జేసీని డీఆర్వో ఆర్.శ్రీలత, ఆర్డీవో విశ్వేశ్వరరావు, కలెక్టరేట్ ఏవో చిరంజీవి, ఒంగోలు తహసీల్దార్ మురళీతో పాటు పలువురు సెక్షన్ల అధికారులు కలిసి అభినందనలు తెలిపారు. ఏపీఎన్‌జీవో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కే శరత్‌బాబు, కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో, వీఆర్వోల సంఘం జిల్లా కార్యదర్శి ఆదిరెడ్డి ఆధ్వర్యంలో ఆ సంఘాల నేతలు జేసీకి బొకే ఇచ్చి అభినందించారు.

ప్రగతి లేని ప్రకాశం

- ఐదున్నర దశాబ్దాలైనా ముందడుగు లేదు
- వైసీపీ పాలనలో జిల్లా అభివృద్ధిపై తీవ్ర నిర్లక్ష్యం
- ఐదేళ్లయినా అందని వెలిగొండ, గుండ్లకమ్మ గేట్లకు దిక్కులేని దుస్థితి
- పడకేసిన పారిశ్రామిక ప్రగతి, ఉపాధి కోసం వలసలు
- అడుగు ముందుకు పడని విద్య, వైద్య సంస్థలు
- వర్షాకాలంలోనూ తప్పని తాగునీటి ఇక్కట్లు
- నేడు జిల్లా 55వ ఆవిర్భావ దినోత్సవం

ఒంగోలు, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : ఐదున్నర దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొలిగా ఆవిర్భవించిన ప్రకాశం జిల్లా ప్రగతి ఆశించిన స్థాయిలో జరగలేదు. అభివృద్ధే లక్ష్యంగా నాడు గుంటూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాల్లోని మూడు ప్రాంతాలను కలిపి 1970 ఫిబ్రవరి 2న ఒంగోలు కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయగా అనంతరం రెండేళ్లకు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, జిల్లా వాసి అయిన ప్రకాశం పంతులు పేరు పెట్టారు. ఈ ఐదున్నర దశాబ్దాల కాలంలో కాలానుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనులు తప్ప జిల్లా ఏర్పాటు లక్ష్యానికి అనుగుణంగా సాగు, తాగునీరు రవాణా, కమ్యూనికేషన్లు, వైద్య, విద్య రంగాల అభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి మార్గాలు, పరిశ్రమలు ఏర్పాటు వంటివి అవసరమైన స్థాయిలో జరిగిన పరిస్థితి లేదు. జిల్లా అభివృద్ధి విషయంలో గతంలో టీడీపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు కొంతమేర కృషిచేసినా ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ కాలంలో మాత్రం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. అదేమని ప్రశ్నించలేని అధికార వైసీపీకి చెందిన ప్రజాప్రతినిధుల అసమర్థత, ప్రభుత్వ పెద్దల నిర్లక్ష్యం జిల్లాకు శాపంగా మారింది. జిల్లా ఆవిర్భావం జరిగి 55వ ఏటా శుక్రవారం అడుగేయనుంది. ఈ సందర్భంగా గతంలో జరిగిన కీలక రంగాల అభివృద్ధి అంశాలను అలా ఉంచి గడిచిన ఐదేళ్లుగా వైసీపీ పాలనను పరిశీలిస్తే జిల్లాను మూడు ముక్కలుగా విభజించడం మినహా చేసిందేమీ లేదు. అది కూడా హేతుబద్ధత లేకుండా జిల్లా కేంద్రానికి 50 నుంచి 60 కి.మీలోపు ఉండే ప్రాంతాలను ఇతర జిల్లాల్లోకి, దాదాపు 120 నుంచి 150 కిలోమీటర్ల దూరంలో ఉండే పశ్చిమ ప్రాంతాన్ని ఈ జిల్లాలో ఉంచుతూ కొత్త జిల్లాలు చేశారు.

కీలక ప్రాజెక్టులన్నీ పడకే..

తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే వెలిగొండ నీరిస్తామని పదేపదే నాడు పాదయాత్రలో, ఎన్నికల ప్రచార సభలలో వైసీపీ అధినేతగా జగన్మోహన్‌రెడ్డి ఇతర ఆ పార్టీ నాయకులు ఊదరగొట్టారు. ఆ స్థాయిలో జిల్లాలోని ప్రజల ఓట్లను దండుకున్నారు. మరో మూడు మాసాలలో మరో ప్రభుత్వం రానుండగా ఇంతవరకు వెలిగొండకు నీరివ్వ లేదు ప్రత్యేకించి వేలాది నిర్వాసిత కుటుంబాలను తీవ్ర నిర్లక్ష్యం చేశారు. మరో కీలకమైన గుండ్ల కమ్మ ప్రాజెక్టు నిర్వహణ గాలికి వదిలేశారు. కనీసం గేట్ల మరమ్మతులు కోసం ఒక కోటి రూపాయలు కూడా సకాలంలో ఇవ్వని కారణంగా వరుసగా రెండేళ్ల గేట్లు కొట్టుకపోయి విలువైన నీళ్లన్నీ సముద్రం పాలయ్యాయి. సాగర్ జలాల సరఫరాలో సరైన విధానం లేక ఆయకట్టు బీళ్లుగా మారాయి. ఎత్తిపోతల పథకాలు పూర్తి నిరక్షానికి గురయ్యాయి. ఇక జిల్లాలో ప్రత్యేకించి పశ్చిమ ప్రాంతంలో వర్షాకాలంలో సైతం తాగునీటి కోసం జనం తల్ల డిల్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. వెలిగొండ నీరు ఆధారంగా గత టీడీపీ ప్రభుత్వం రూ.1,250 కోట్ల తో మంజూరు చేసిన వాటర్‌గ్రిడ్‌ను వైసీపీ ప్రభుత్వం అటకెక్కించింది. ఆ స్థానంలో మరో పథకాన్ని మంజూరు చేసినా ఆచరణలో రూపుదాల్చలేదు. కేంద్ర నిధుల భాగస్వామ్యంతో మంజూరైన జలజీవన్ మిషన్ పనులు సగం కూడా జరిగిన పరిస్థితి లేకపోగా చివరకు ట్యాంకర్లతో తాగునీటిని తొలిన వారికి సైతం బిల్లులు ఇవ్వక వారూ ఆపేస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో రూ.40 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉండగా నేటికి అనేక గ్రామాల్లో నీటి కోసం జనం తల్లడిల్లుతున్నారు.

వలసబాటలో జిల్లావాసులు


జిల్లాలో ప్రధాన ఉపాధి మార్గాలైన వ్యవసాయం, పాడిపరిశ్రమలు కకావికలమై పల్లె జనం వలసలు వెళ్తున్నారు. జిల్లాలో అధికంగా వర్షాభావం కారణంగా శనగ, కంది, మిర్చి, పత్తి, పొగాకుతో పాటు సాగర్ ఆయకట్టులో వరి వేస్తారు. అయితే వాటిలో ఏ ఒక్క పంట పరిస్థితి ఆశాజనకంగా లేకపోగా, ప్రభుత్వపరంగా ప్రోత్సాహం కొరవడింది. ఇక పాడిపరిశ్రమ చూస్తే జిల్లాకు తలమానికంగా ఉండే ఒంగోలు డెయిరీని వైసీపీ ప్రభుత్వం పాడెక్కించింది. జగనన్న పాల వెల్లువ పేరుతో అమూల్ సంస్థతో ఒప్పందం చేసుకొని మూడేళ్లుగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నా నాల్గో వంతు గ్రామాల నుంచి కూడా పాలు రావడం లేదు. గత ప్రభుత్వాలు మంజూరు చేసి అభివృద్ధి పరిచిన దొనకొండ కారిడార్, కనిగిరి నిమ్జ్‌ల ఊసే పట్టించుకోకపోగా అంతో ఇంతో ఆధారంగా ఉన్న గ్రానైట్ పరిశ్రమ కూడా ప్రభుత్వ తీరుతో తీవ్ర ఒడిదుడుకుల్లో ఉంది. ఒంగోలుకు మంజూరైన యూనివర్సిటీ, కనిగిరి ప్రాంతంలో మంజూరైన ట్రిపుల్ ఐటీ నిర్మాణాలకు వైసీపీ ప్రభుత్వ కాలంలో ఒక్క ఇటుక కూడా పెట్టలేదు. వైద్య రంగంలో ఒంగోలులోని రిమ్స్‌లో నేటికీ సరైన సౌకర్యాలు లేవు. మార్కాపురం మెడికల్ కాలేజీ, దోర్నాలలో గిరిజన స్పెషాలిటీ హాస్పటల్ నిర్మాణం నత్తనడకన సాగుతోంది. కొత్తపట్నంలో రూ.350 కోట్లతో మంజూరైన ఫిషింగ్ హార్బర్ టెండర్ల దశ దాటలేదు. జిల్లావ్యాప్తంగా రోడ్లు అధ్వానంగా మారాయి.



ప్రకాశం భవన్

ఆరుగురు డీఎస్పీలకు స్థానచలనం

ఒంగోలు డీఎస్పీగా ప్రస్తుతం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో ఉన్న కిషోర్‌బాబును నియమించారు. ఒంగోలులో పనిచేస్తున్న వి.నారాయణస్వామిరెడ్డిని భీమవరం ఎస్‌డీపీవోగా నియమించారు. అదేవిధంగా గుంటూరు ట్రాఫిక్ డీఎస్పీగా ఉన్న ఎం.బాలసుందరరావును మార్కాపురం బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న జి.వీరరాఘవరెడ్డి అనంతపురం డీఎస్పీగా నియమితులయ్యారు. ఒంగోలు ట్రాఫిక్ డీఎస్పీగా పనిచేస్తున్న విక్రం శ్రీనివాసరావును ఒంగోలు పీటీసీకి బదిలీ చేశారు. నెల్లూరు జిల్లా కందుకూరు డీఎస్పీగా పనిచేస్తున్న ఎ.రామచంద్రను ఎస్బీ డీఎస్పీగా బదిలీ చేశారు. ఒంగోలులో ఎస్బీ డీఎస్పీగా పనిచేస్తున్న ఎం.మరియదాసు గతనెల 31న ఉద్యోగ విరమణ చేశారు. ఒంగోలు పీటీసీలో పనిచేస్తున్న ఎం.సుధాకర్‌ను పల్నాడు జిల్లా దిశ పోలీసుస్టేషన్‌కు బదిలీ చేశారు. అదే విధంగా ఒంగోలు దిశ డీఎస్పీగా పనిచేస్తున్న సీహెచ్.శ్రీనివాసరావును బాపట్ల క్రైమ్స్ డీఎస్పీగా మార్చారు. గుంటూరు ఎస్బీ డీఎస్పీగా పనిచేస్తున్న తుపాకుల వెంకటరత్న స్వామిని ఒంగోలు దిశ డీఎస్పీగా బదిలీ చేశారు.



ఎన్నికల మార్కు బదిలీలు

పోలీసు శాఖలో భారీగా స్థానచలనం

ఆరుగురు డీఎస్పీలు, 45 మంది ఎస్సైలు

ఒంగోలు(క్రైం), ఫిబ్రవరి 1 : సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధం చేస్తున్నారు. ముఖ్యంగా పోలీసుశాఖలో భారీగా మార్పులు చోటుచేసుకున్నాయి. ఎస్ఐల నుంచి డీఎస్పీల వరకు చాలావరకు బదిలీలు చేశారు. ఎన్నికల నియమావళికి అనుగుణంగా చేసినప్పటికీ వైసీపీ నేతల కనుసన్నల్లోనే బదిలీలు జరిగాయి.బుధవారం రాత్రికి ఆరుగురు డీఎస్పీలు, 45 మంది ఎస్ఐలకు స్థానచలనం చేసి భారీగా మార్పులు చేశారు. ఒంగోలు, మార్కాపురం, దిశ, ట్రాఫిక్, ఎస్బీ డీఎస్పీలతోపాటు పీటీసీలో ఉన్న ఓ డీఎస్పీని మార్చేశారు. వారి స్థానాల్లో వైసీపీ నేతలు తమకు ఇష్టులను తెచ్చుకున్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఇన్‌చార్జిలుగా ఉన్న వారు సీఐలు, ఎస్ఐల విషయంలో పట్టుబట్టి మార్పులు చేయించుకున్నారు. మొత్తం 45మంది ఎస్ఐలు బదిలీ కాగా ప్రాధాన్యత ఉన్న పోస్టుల్లో 27 మంది, అప్రాధాన్యత పోస్టుల్లోకి 18 మంది వెళ్లారు.

భారీగా ఎస్ఐల బదిలీలు

త్రిపురాంతకంలో పనిచేస్తున్న బి.సుదర్శనను ఎర్రగొండపాలెం, అక్కడ పనిచేస్తున్న రాజేష్‌ను పొన్నలూరుకు పంపారు. పొన్నలూరులో పని చేస్తున్న బి.సాంబశివయ్యను త్రిపురాంతకం, వీఆర్‌లో ఉన్న టి.త్యాగరాజును కనిగిరికి, అక్కడ పనిచేస్తున్న కె.మాధవరావును కొనకనమిట్లకు, అక్కడ పనిచేస్తున్న బి.బ్రహ్మనాయుడును ఎస్బీపాడుకు బదిలీ చేశారు. వీఆర్‌లో ఉన్న పి.సురేష్‌ను కొండపి, కొండపిలో పని చేస్తున్న వై.నాగరాజును ముండ్లమూరు, అక్కడ పనిచేస్తున్న క్రిష్ణయ్యను చీమకుర్తికి మార్చారు. వీఆర్‌లో ఉన్న ఎం.శివను వెలిగండ్ల, ఎల్.సంపత్‌కుమార్‌ను దొనకొండ, దొనకొండలో పనిచేస్తున్న ఎం.సైదుబాబును పామూరు, ఒంగోలు డీసీఆర్‌బీలో పనిచేస్తున్న ఎ.నాగేశ్వరరావును టంగుటూరు బదిలీ చేశారు. వీఆర్‌లో ఉన్న జి.శివన్నారాయణను దర్శి, ఆర్.సుమన్ కురిచేడు, యు.పున్నారావు దిశ పోలీసు స్టేషన్‌కు, సిహెచ్. రాజ్యలక్ష్మీ దిశ, ఎస్.కె.అబ్దుల్ రహమాన్ మార్కాపురం, కె.వి.కోటేశ్వరరావును కొమరోలుకు స్థానచలనం కల్పించారు. వీఆర్‌లో ఉన్న జి.వెంకటసైదులు పెద్దారవీడు, టి.రమేష్‌బాబు వీసీపల్లి బదిలీ అయ్యారు. గిద్దలూరులో పనిచేస్తున్న వి.మహేష్‌ను దిశకు, దిశలో పనిచేస్తున్న ఎం.ఫిరోజ్‌ఫాతిమా పుల్లలచెరువు, వీఆర్‌లో ఉన్న టి.కిషోర్‌బాబు, వి.ప్రేమయ్యలను ఒంగోలు వన్‌టౌన్‌కు బదిలీ చేశారు.

ప్రకాశం ఎస్పీగా పరమేశ్వరరెడ్డి

తిరుపతికి గర్గ్ బదిలీ



ఒంగోలు(క్రైం), ఫిబ్రవరి 1 : జిల్లా ఎస్పీగా పి.పరమేశ్వరరెడ్డి నియమిస్తూ చీఫ్ సెక్రటరీ కె.ఎస్.జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో పనిచేస్తున్న మలికగర్గ్ తిరుపతి ఎస్పీగా అక్కడ పనిచేస్తున్న పరమేశ్వరరెడ్డిని జిల్లా ఎస్పీగా మారుస్తు ఉత్తర్వులు గురువారం రాత్రి వెలువడ్డాయి. మలికగర్గ్ 2021 ఫిబ్రవరి 15న ఇక్కడ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలో 30నెలల 16 రోజులు పనిచేశారు. అయితే చారుసిన్హా తర్వాత మహిళ అధికారి ఎస్పీగా సుదీర్ఘంగా పనిచేసి తనదైన ముద్ర వేసుకున్నారు. గుడ్ ట్రయిల్ మానిటరింగ్ ద్వారా కేసులు సత్వరమే పరిష్కారం చేసేందుకు కృషిచేశారు. అదేవిధంగా రహదారి భద్రతపై చర్యలు తీసుకొని రోడ్డుప్రమాదాలను తగ్గించారు. నిజాయితీ గల అధికారిగా పేరు తెచ్చుకున్నప్పటికీ చివర్లో ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లకు తలొగ్గక తప్పలేదు.

నిలిచిన రేషన్ పంపిణీ

రెండుసార్లు వేలిముద్రలపై ఎండీయూ ఆపరేటర్ల ఆందోళన

స్పందించిన అధికారులు, వెర్షన్ మార్పునకు అంగీకారం

కార్డుదారుడు పాత పద్ధతిలో ఒక వేలిముద్ర

ఒంగోలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 1: జిల్లావ్యాప్తంగా రేషన్ పంపిణీ నిలిచిపోయింది. రేషన్ వాహనాల ద్వారా గురువారం నుంచి కార్డుదారులకు సరుకులు పంపిణీని చేయాల్సి ఉండగా ఎండీయూ ఆపరేటర్లు నిలిపివేశారు. ఇటీవలి వరకు కార్డుదారులకు సరుకులు పంపిణీ చేసే సమయంలో రెండుసార్లు వేలిముద్రలు వేయించాల్సి ఉంది. తొలిసారి వేలిముద్ర మిషన్ బాగానే తీసుకుంటుండగా రెండోసారి తీసుకోవడం లేదు. దీంతో సరుకులు పంపిణీ జాప్యం జరుగుతుండటంతో కొన్ని ప్రాంతాల్లో ఘర్షణలు కూడా జరిగిన పరిస్థితి. ఈ నేపథ్యంలో వాహనాల ఆపరేటర్లు నాలుగైదు నెలల నుంచి కార్డుదారుడు రెండుసార్లు వేలిముద్రలు వేసే విధానాలను రద్దుచేసి ఒక్కసారి వేసే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్రస్థాయిలో ఉన్నతాధికారులను కలిసి విన్నవించుకుంటూ వచ్చారు. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో గురువారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా వాహనాల ఆపరేటర్లు బియ్యం, ఇతర నిత్యావసర సరుకుల పంపిణీని నిలిపివేశారు. దీంతో రాష్ట్ర స్థాయిలో గురువారం ఆపరేటర్లతో ఉన్నతాధికారులు చర్చలు జరిపినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో గతంలో మాదిరిగానే కార్డుదారుల నుంచి ఒకసారి వేలిముద్రలు తీసుకునే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు సమాచారం. అదేవిధంగా మిషన్‌లో వెర్షన్ మార్చుతామని, ఈ ప్రక్రియ నాలుగు రోజులు పడుతుందని చెప్పినట్లు తెలిసింది. ఆ తర్వాత రేషన్ సరఫరా చేయాలని సూచించడంతో ఆపరేటర్లు అందుకు అంగీకరించినట్లు తెలిసింది. జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో గురువారం సాయంత్రం రేషన్ పంపిణీ ప్రక్రియను ప్రారంభించగా మిగిలిన ప్రాంతాల్లో శుక్రవారం నుంచి అందజేయనున్నారు.





50వ డివిజన్ ప్రచారంలో జనార్దన్‌కు హారతులిస్తున్న మహిళ

సైకో జగన్‌ను సాగనంపడానికి జనం సిద్ధంగా ఉన్నారు

టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్

ఒంగోలు (కార్పొరేషన్), ఫిబ్రవరి 1 : రాష్ట్రంలో వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందులేనని, సైకో జగన్‌ను సాగనంపడానికి జనం సిద్ధంగా ఉన్నారని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ తెలిపారు. బాబు షూరిటీ- భవిష్యత్‌కు గ్యారెంటీ, జనం కోసం జనార్దన్ కార్యక్రమం గురువారం నగరంలోని 50వ డివిజన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్దన్ ప్రజలతో మాట్లాడారు. ప్రతి ఇంటికీ వెళ్ళి టీడీపీ మినీ మేనిఫెస్టోను వివరించారు. ఒంగోలు నియోజకవర్గం అభివృద్ధి తెలుగుదేశం పార్టీ హయంలోనే జరిగిందన్నారు. తాను ఎమ్మెల్యేగా నగర అభివృద్ధి కోసం, అవినీతికి తావులేకుండా పనిచేశానని వివరించారు. ఒక్కచాన్స్ తో అధికారంలోకి వచ్చిన జగన్ అన్నీ వర్గాలపై ఆర్థిక భారాలు మోపాడన్నారు. ఇసుక, మైనింగ్, మద్యం మాఫియా, అలాగే ఆర్టీసీ చార్జీలు పెంచేశాడన్నారు. చివరికి ఎప్పుడూ లేనిది చెత్తపై పన్ను విధించిన దుర్మార్గపు ముఖ్యమంత్రికి జనం తగిన గుణపాఠం చెప్పాలన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు దామచర్ల జనార్దన్‌కు హారతులిచ్చి ఘనంగా స్వాగతం పలికారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నాలో పాల్గొన్న ఏపీటీఎఫ్ నేతలు, ఉపాధ్యాయులు

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

● ధర్నాలో ఏపీటీఎఫ్ డిమాండ్

ఒంగోలు(విద్య), ఫిబ్రవరి 1: మునిసిపల్ ఉపాధ్యాయులకు సర్వీసు రూల్స్ వెంటనే అమలు చేయడంతో పాటు విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు సీహెచ్‌మంజుల డిమాండ్ చేశారు. మునిసిపల్, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నాకు జిల్లా అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ధర్నాలో మంజుల మాట్లాడుతూ మునిసిపల్ ఉపాధ్యాయుల బదిలీలను అనుసరించి పదోన్నతులనువెంటనే చేపట్టాలన్నారు. ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన పట్టణ జనాభాకు అనుగుణంగా మునిసిపల్ పాఠశాలల విస్తరణ జరగలేదని, ప్రభుత్వం చిత్తశుద్ధితో మునిసిపల్ పాఠశాలలను ఆధునీకరించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాసులు మాట్లాడుతూ మునిసిపల్ ఉపాధ్యాయుల పీఎఫ్ సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి బి. రఘుబాబు మాట్లాడుతూ మునిసిపాలిటీలు, కార్పొరేషన్లకు ఎంఈవో, డిప్యూటీ డీఈవోల పోస్టులను మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు ఐ విజయసారథి, నాయబ్‌రసూల్, శేషారావు, కే తిరుమల, పి. హనుమంతరావు, రాజశేఖరరెడ్డి, లేవీ ప్రసాద్, ఎస్‌కే బషీరున్నీసా, కే శ్రీనివాసరావు, కే రవి, ఖాదర్‌బాషా, ఎం. శ్రీనివాసరావు, పి. సుబ్బారావు, టి. సుబ్బారావు, టి. సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వార్షిక వేడుకల్లో భాగంగా సినీ నటుడు సంపూర్ణేష్‌బాబుకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలుకుతున్న సంస్థ చైర్మన్ గోరంట్ల రవికుమార్

హర్షిణీలో ఘనంగా వార్షిక వేడుకలు

ఒంగోలు(విద్య), ఫిబ్రవరి 1 : ఒంగోలు సమీపంలోని ఏడుగుండ్లపాడులో శ్రీ హర్షిణీ జూనియర్ కళాశాలలో గురువారం వార్షిక వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా ప్రముఖ హీరో సంపూర్ణేష్‌బాబు పాల్గొన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు తమ ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సంస్థ చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ 2003 సంవత్సరంలో 100 మందితో ప్రారంభమైన శ్రీ హర్షిణీ విద్యా సంస్థ నేడు పదివేల మంది విద్యార్థినీ, విద్యార్థులతో కొనసాగుతున్నదన్నారు. అందుకు కారణమైన పూర్వ విద్యార్థినీ, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంటర్ బాలుర క్యాంపస్‌లో స్థాపించిన మొదటి సంవత్సరంలోనే వెయ్యి మంది విద్యార్థులు చేరారని తెలిపారు. హీరో సంపూర్ణేష్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి తను నటించిన సినిమాలోని పాటలకు డ్యాన్సులు వేసి విద్యార్థులను ఉత్సాహ పరిచారు.పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరి అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కరణం నారాయణ, దివి రమేష్, ఏవో శేఖర్‌బాబు, జీఎం శివరాం, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి. ఆంజనేయులు, వైస్ ప్రిన్సిపాల్ వీరేశలింగం, ఏవో ర్యాంకర్ శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

11న ఒంగోలులో టీడీపీ బీసీల భరోసా బాట

ఒంగోలు (కార్పొరేషన్), ఫిబ్రవరి 11 : తెలుగుదేశం పార్టీ జిల్లా రజక సాధికార కమిటీ ఆధ్వర్యంలో బీసీల భరోసా బాట కార్యక్రమం ఈనెల 11న ఉదయం 10 గంటలకు ఒంగోలులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరుగుతుందని బీసీ నాయకులు పొదిలి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు హాజరవుతారని, అలాగే జిల్లాకు చెందిన టీడీపీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు.

4న విజయవాడలో ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల రాష్ట్రమహాసభలు

ఒంగోలు(రూరల్)ఫిబ్రవరి1: ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల రాష్ట్ర మహాసభలు ఈనెల 4వ తేదీ ఒంటి గంటకు విజయవాడ కామినేని వైద్యశాల రోడ్డులోని అనువెలు గార్డన్స్‌లో జరుగుతుందని ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ బట్టు బాలాజీ, కె.బాల చందర్‌లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

మహిళలకు మహాశక్తితో అండగా నిలుస్తాం

కొండపి ఎమ్మెల్యే స్వామి



పాకలలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే స్వామి, టీడీపీ నేతలు

సింగరాయకొండ, ఫిబ్రవరి 1 : మారో మూడు నెలల్లో టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహాశక్తి పథకాన్ని అమలు చేసి మహిళలకు అండగా నిలుస్తామని ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి చెప్పారు. మండలంలోని పాకలలో గురువారం నిర్వహించిన బాబు ష్యూరిటీ, భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వైసీపీ పాలనలో మహిళల సంక్షేమాన్ని జగన్ రెడ్డి పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత మహాశక్తి పథకం ద్వారా ఆడబిడ్డ నిధి కింద 18 నుంచి 59 ఏళ్ల వరకు ఇంట్లో ఎంతమంది ఉన్నా ఒక్కొక్కరికీ నెలకు రూ.1500 చెల్లిస్తామని చెప్పారు.

తల్లికి వందనం పేరిట ఇంట్లో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉన్నా ఏడాదికి ఒక్కొక్కరికీ రూ. 15 వేలు చెల్లిస్తామన్నారు. ఒక్కో మహిళకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామని స్వామి హామీ ఇచ్చారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంటుందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం రాగానే 45 ఏళ్లు దాటిన బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు పెన్షన్ ఇస్తానని చేసిన వాగ్దానాన్ని జగన్‌రెడ్డి తుంగలో తుక్కారని స్వామి ధ్వజమెత్తారు. డ్వాక్రా సంఘాలను ఏర్పాటుచేసి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసిన దార్శినికుడు చంద్రబాబు అని కొనియాడారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక మద్యపానాన్ని నిషేధిస్తానని హామీ ఇచ్చి తీరా బినామీల పేరిట జగన్ సొంత లిక్కర్ కంపెనీలు నడుపుతున్నారని స్వామి దుయ్యబట్టారు. అనంతరం ఇంటింటికీ తిరిగి బాబు ష్యూరిటీ, భవిష్యత్ గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు వేల్పుల సింగయ్య, ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణ, పాకల సర్పంచ్ సైకం చంద్రశేఖర్, నేతలు సందానీబాషా, కూనపరెడ్డి సుబ్బారావు, రాజగోపాల్‌రెడ్డి, సుదర్శి చంటి, మించల బ్రహ్మయ్య, గుదే వెంకటేశ్వర్లు, నర్రా రాంబాబు, యస్థాని, సనావుల్లా, బ్రహ్మేశ్వరరావు, కళ్లగుంట నరసింహ, రేణుమాల పోతురాజు, అంబటి కోటేశ్వరరావు, జమ్ము శంకర్ పాల్గొన్నారు.

కొండపి అభివృద్ధి టీడీపీకే సాధ్యం

● దామచర్ల సత్య

మర్రిపూడి, ఫిబ్రవరి 1 : నియోజకవర్గ అభివృద్ధి టీడీపీకే సాధ్యమని ఆపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య చెప్పారు. మండలంలోని చిలంకూరు, శివరాయనిపేట, కాకర్ల, పన్నూరు, కెల్లంపల్లి, గుండ్లసముద్రం, మర్రిపూడి, వల్లాయపాలెం, చిమట, రామాయపాలెం, ధర్మవరం, వెంకటక్రిష్ణాపురం గ్రామాల్లో గురువారం సత్య మండల నాయకులతో కలిసి పర్యటించారు. ఆయా గ్రామాల కార్యకర్తలు, నాయకులతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీ కార్యకర్తలు సమష్టిగా పనిచేసి ఎమ్మెల్యే స్వామి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ఓటు హక్కులేని అర్హులను గుర్తించి వారిని ఓటర్లుగా నమోదు చేయించేందుకు నాయకులు చొరవచూపాలన్నారు. దివంగత మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు, ప్రస్తుత ఎమ్మెల్యే స్వామి నియోజకవర్గ అభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని గుర్తు చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధిని తుంగలో తొక్కిందని విమర్శించారు. మండలంలో 60కోట్ల రూపాయల మేర రహదారుల అభివృద్ధికి టీడీపీ ప్రభుత్వంలో నిధులు మంజూరైతే ఆ పనులను పూర్తి చేయించలేని అసమర్థ వైసీపీ ప్రభుత్వం అని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా శివరాయనిపేటలో ఉపసర్పంచ్ ముకుంద రమణయ్యతోపాటు పది కుటుంబాలవారు టీడీపీలో చేరారు. వల్లాయపాలెంలో వెలగపూడి వెంకటస్వామి, నలగట్ల సుబ్బయ్య, షేక్ ఫరీద్‌ల ఆధ్వర్యంలో మరో 15 కుటుంబాలు టీడీపీలో చేరగా వారికి దామచర్ల సత్య పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ధర్మవరంలో జరిగిన ఆత్మీయ సమావేశానికి మహిళలు అధికసంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో నాయకులు యర్రమోతు శ్రీనివాసులు, టీడీపీ మండల అధ్యక్షుడు చేరెడ్డి నరసారెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు తుళ్లూరి నరసింహారావు, నాయకులు రేగుల వీరనారాయణ, మలసాని కోటేశ్వరరావు (కోటు), మలసాని నాగేశ్వరరావు, కొండా కోటిరెడ్డి, సారెడ్డి యోగిరెడ్డి, దుద్దుకుంట రమణారెడ్డి, గోపిరెడ్డి ఓబుల్‌రెడ్డి, ఉప్పు రమణయ్య, గురజాల పోలయ్య, కొణిదెన మోహన్‌రావు, ఈదుమూడి గురుబ్రహ్మం, మర్రిపూడి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



వల్లాయపాలెంలో టీడీపీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న సత్య నాయకులు

రైతు పక్షపాతిగా చెప్పుకోవడం దుర్మార్గం

బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కుమారస్వామి

ఒంగోలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 1 : రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం రైతుపక్షపాతిగా చెప్పుకోవడం దుర్మార్గంగా ఉందని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి మండిపడ్డారు. రైతులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసింది ఏమిలేదన్నారు. రైతుల పట్ల ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కిసాన్ మోర్చా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నాకు బొంతల కృష్ణ అధ్యక్షత వహించారు.ధర్నాలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కుమారస్వామి మాట్లాడుతూ ఐదు లక్షల ఎకరాల సాగు, 15 లక్షల మంది ప్రజలకు తాగునీటిని అందించాలనే లక్ష్యంతో పశ్చిమ ప్రాంతంలో నిర్మిస్తున్న వెలిగొండ ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేయడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని 2005లో ప్రారంభించినా ఇంత వరకు పూర్తి చేయలేదన్నారు. టన్నెల్ పనులను పూర్తి చేయడంతో పాటు నిర్వాసితులకు ఆర్‌ఆర్ ప్యాకేజీని అందించాలని డిమాండ్ చేశారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు కొట్టుకొని పోయినా ఆ గేట్ల స్థానంలో కొత్త గేట్లు పెట్టేందుకు ప్రభుత్వం ముందుకు రాకపోవడం దుర్మార్గంగా ఉందన్నారు. ఇటీవల మిచౌంగ్ తుఫాన్ కారణంగా జిల్లాలో రైతాంగం తీవ్రంగా నష్టపోయినా ప్రభుత్వం ఆదుకోని పరిస్థితి ఏర్పడిందన్నారు.

జిల్లాలో మిర్చి, వరి, మొక్కజొన్న, పొగాకు కంది తదితర ర కాల పంటలు దెబ్బతిన్నా ప్రభుత్వం ఇంత వరకు పరిహారం ఇచ్చిన పరిస్థితి లేకుండా పోయిందన్నారు. నాలుగున్నరేళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వం రైతులకు చేసింది ఏమి లేదన్నారు. ప్రభుత్వం ఇదే విధంగా వ్యవహరిస్తే రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ధర్నాలో జిల్లా అధ్యక్షుడు పీవీ శివారెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు సురేందర్‌రెడ్డి, పరుచూరి శ్రీనివాసరావు, ఆదినారాయణరెడ్డి, ఈదర మోహన్‌బాబు, యోగయ్యయాదవ్, బొద్దులూరి అంజనేయులు, సురవరం వీరరాఘవరెడ్డి. రమేష్‌రెడ్డి, పీవీ కృష్ణారెడ్డి, వినోద్, పువ్వాడి నారాయణ తదితరులు ఉన్నారు.

సెర్ప్ ఉద్యోగుల సమ్మె విరమణ



సమ్మె విరమిస్తున్నట్లు పీడీ వసుంధరకు తెలియజేస్తున్న సెర్ప్ ఉద్యోగులు

ఒంగోలు నగరం, ఫిబ్రవరి 1: డిమాండ్ల సాధన కోసం గత నెల 23వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్ళిన సెర్ప్ ఉద్యోగులు గురువారం సమ్మెను విరమించారు. బుధవారం ప్రభుత్వంతో జరిగిన చర్చలు సఫలీకృతం కావటంతో ఉద్యోగులు సమ్మెను వి రమించి గురువారం విధుల్లో చేరారు. రెగ్యులర్ పేస్కేలు అమలు చేయాలని, చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు అమలు చేయాలని తదితర డిమాండ్లతో గత నెల 23వ తేదీ నుంచి సమ్మె బాట పట్టారు. రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తదితరులు సెర్ప్ ఉద్యోగుల జేఏసీ నాయకులతో చర్చలు జరిపారు. ఈ చర్చలు సఫలీకృతం కావటంతో సమ్మెను విరమించారు. సమ్మెను విరమిస్తున్నట్లు జిల్లా సెర్ప్ ఉద్యోగుల జేఏసీ నాయకులు నరేంద్రకుమార్, నారాయణరావు, గోపినాథ్, గుంజి రాంబాబు, కోటేశ్వరరావు, ఎజ్రా తదితరులు జిల్లా వైయస్సార్ కేపీ ప్రాజెక్టు డైరెక్టర్ వసుంధరకు లిఖితపూర్వకంగా తెలియజేశారు.

రుణాల రికవరీపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

ఒంగోలు నగరం, ఫిబ్రవరి 1: పొదుపు సంఘాల మహిళలు తీసుకున్న రుణాల రికవరీలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని వైఎస్సార్‌కేపీ ప్రాజెక్టు డైరెక్టర్ వసుంధర కోరారు. గురువారం స్థానిక వెలుగు టీటీడీసీ భవనంలోని సమావేశం హాలులో కమ్యూనిటీ కో ఆర్డినేటర్లు, అసిస్టెంట్ మేనేజర్లు, జిల్లా ప్రాజెక్టు మేనేజర్లతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుణాల రి కవరీలో జిల్లా బాగా వెనుకబడి ఉందన్నారు. సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. గ్రామైక్య సంఘాల సమావేశాలు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. వీవోల సమావేశం ప్రతి నెలా రెండు సార్లు జరిగేలా కమ్యూనిటీ కో ఆర్డినేటర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసరా పథకం మహిళల కోసం అమలు చేస్తున్నందున ప్రతి మహిళా ఈ కార్యక్రమానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పీడీ వసుంధర, హాజరైన ఉద్యోగులు

పెరిగిన ధరలతో ప్రజల అవస్థలు

ఒంగోలు(రూరల్), ఫిబ్రవరి1: పెరిగిన ధరలతో సామాన్యులు బతకలేక పోతున్నామని అన్నవరప్పాడు ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఒంగోలు నగరం 15 డివిజన్‌లోని అన్నవరప్పాడులో గురువారం జనసేన నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా అక్కడి ప్రజలు మాట్లాడుతూ ఈప్రభుత్వంలో నిత్యావసర ధరలుపెరగటంతో కొనుగోలు చేయలేక పోతున్నామన్నారు. జనసేన నాయకులు మాట్లాడుతూ అన్నింటి ధరలు పెరగటంతో ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. రానున్న ఎన్నికలలో ఈ ప్రభుత్వాన్ని మార్చాల్సిన బాధ్యత ప్రజలపై ఉన్నదన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చిట్టెం ప్రసాదు, ముత్యాల కల్యాణ్ , పల్లప్రమీల ,ఆకుపాటి ఉష, మాదాసు సాయినాయుడు ,షేక్ సుభాని, ఉంగరాల వాసు, తన్నీరు ఉష, కోట సుధీర్, నరసింహారావు, వినుకొండ అనిల్, తోట రవి, అవినాష్‌నాయుడు, శనగల కిరణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



అన్నవరప్పాడులో ఇంటింటి ప్రచారంలో భాగంగా కరపత్రాలు పంపిణీ చేస్తున్న జనసేన నాయకులు

విధుల్లో చేరిన టంగుటూరు ఎంపీడీవో

టంగుటూరు, ఫిబ్రవరి 1 : టంగుటూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నియమితులైన సుబ్రహ్మణ్యం గురువారం విధుల్లో చేరారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన రత్నజ్యోతిని గుంటూరు జిల్లా పొన్నూరు బదిలీ చేశారు. నెల్లూరు జిల్లా కొడవలూరు నుంచి సుబ్రహ్మణ్యం ఎంపీడీవోగా టంగుటూరు వచ్చారు. ఈ సందర్భంగా కొత్త ఎంపీడీవో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో నిబంధనలకు లోబడి నిర్ణీత అధికారులంతా వారి పనులు పూర్తి చేయాలని, ఎన్నికల విషయంలో అలసత్వం తగదని చెప్పారు.

సింగరాయకొండ ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ

సింగరాయకొండ, ఫిబ్రవరి 1 : సింగరాయకొండ నూతన ఎంపీడీవోగా నెల్లూరు జిల్లా పొదలకూరు నుంచి బదిలీపై వచ్చిన టి.నగేష్‌కుమారి గురువారం స్థానిక కార్యాలయంలో ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఆమెను కలిసి అభినందనలు తెలిపారు. ఇక్కడ సుదీర్ఘకాలం ఎంపీడీవోగా పనిచేసిన షేక్ జమీవుల్లా నెల్లూరు జిల్లా బోగోలుకు బదిలీ అయ్యారు.

కొండపి ఎంపీడీవోగా నాగమణి

కొండపి, ఫిబ్రవరి 1 : కొండపి ఎంపీడీవోగా నాగమణి గురువారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఎంపీడీవోగా పనిచేసిన ఎంపీ రమణమూర్తి ఎన్నికల నేపథ్యంలో బదిలీ కాగా, పీఎస్సార్ నెల్లూరు నుంచి నాగమణి ఇక్కడకు వచ్చారు.

ఉపాధి కూలీలకు హౌసింగ్ అటెండెన్స్

టంగుటూరు, ఫిబ్రవరి 1 : ఉపాధి హామీ కూలీగా జాబ్‌కార్డు ఉన్న వారు ప్రభుత్వం నిర్మించే పక్కా గృహాల లబ్ధిదారులై ఉంటే ప్రస్తుతం ఆ పథకం ద్వారా హాజరు నమోదు చేస్తున్నారు. పక్కా గృహాల లబ్ధిదారులకు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ఇంటి పనులు చేసుకుంటే రూ.90 రోజులు కూలిగా రూ.24,300 చెల్లిస్తారు. ప్రస్తుతం మండలంలో 670 మంది లబ్ధిదారులున్నారు. వీరందరికీ పక్కా గృహ నిర్మాణంలో పనిచేసినట్లుగా హాజరు వేస్తున్నారు. ఇంటి నిర్మాణం బేస్‌మెంట్ లెవల్ వరకు పూర్తి చేస్తే 28 రోజుల కూలి చెల్లిస్తారు. అలాగే రూఫ్‌లెవల్‌కు కడితే మరో 36 రోజులు కూలి ఇస్తారు. రూఫ్ కాస్ట్, ఇంటి నిర్మాణం పూర్తి చేస్తే మరో 54 రోజులు కలిపి మొత్తం 90 రోజులకు అటెండెన్స్ వేసి కూలి చెల్లిస్తారు.

గుండ్లకమ్మకు గేట్లు ఏర్పాటు చేయాలి

మద్దిపాడు, ఫిబ్రవరి 1: గుండ్లకమ్మ గేట్ల నిర్మాణంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని, సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతుంటే అధికారులు పట్టించుకోవటం లేదని గుండ్లకమ్మ ఆయకట్టు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వడ్డె హనుమారెడ్డి అన్నారు. గురువారం మద్దిపాడులో గుండ్లకమ్మ ఆయకట్టు రైతు సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వం గుండ్లకమ్మకు గేట్లు నిర్మించే వరకు పోరాటం చేస్తామన్నారు.ఈ సమావేశంలో రైతు నాయకులు పోకూరి వెంకటేశ్వర్లు, చుంచు ఆదినారాయణ, కొల్లూరి వెంకటరావు, ఎస్. వెంకటేశ్వర్లు, పావులూరి అంజయ్య, పి.స్వరూప్, ఎల్. ఆంజనేయులు, నల్లజర్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.

రేపటి నుంచి గ్రామగ్రామానికి టీడీపీ

మద్దిపాడు, ఫిబ్రవరి1: గ్రామగ్రామానికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం మద్దిపాడు మండలంలో శనివారం నుంచి ప్రారంభం అవుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షులు మండవ జయంతిబాబు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, జనసేన పార్టీ నాయకులతో సమన్వయం చేసుకుని విజయవంతంగా నిర్వహించాలని ఆయన కోరారు.

అవీ..ఇవీ..

నగర కమిషనరుగా జశ్వంత్‌రావు బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న కమిషనర్ జశ్వంత్‌రావు

ఒంగోలు (కార్పొరేషన్), ఫిబ్రవరి 1 : ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనరుగా జశ్వంత్‌రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు తెనాలి మునిసిపల్ కమిషనరుగా పనిచేసిన ఆయనను ప్రభుత్వం ఒంగోలు బదిలీచేసింది. ఈమేరకు ఆయన నగర కమిషనరుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఈ జానీ బాషా, అసిస్టెంట్ సిటీ ప్లానర్ కే. వెంకటేశ్వర్లు, ఆర్. మధుబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఎన్. పిచ్చయ్య, షేక్ బాబ్జి ఇతర కార్యాలయ సిబ్బంది నూతన కమిషనరును మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన కార్యాలయ ఉద్యోగులను, అధికారులను పరిచయం చేసుకున్నారు.

వైద్యశాఖ ఇన్‌చార్జి ఏవోగా శ్రీవాణి

ఒంగోలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 1 : వైద్య ఆరోగ్యశాఖ ఇన్‌చార్జి పరిపాలన అధికారి(ఏవో) గా డాక్టర్ శ్రీవాణి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏవోగా పనిచేస్తున్న గీతాంజలి ఐదు నెలల పాటు సెలవుపై వెళ్లడంతో ఆమె స్థానంలో డాక్టర్ శ్రీవాణికి ఏవోగా బాధ్యతలు అప్పగించారు. దీంతో ఆమె గురువారం బాధ్యతలు స్వీకరించారు.

మాజీ సీఎంను కలిసిన కోలా

ఒంగోలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 1 : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ప్రభాకర్ కలిశారు. హైదరాబాద్‌లోని మాజీ సీఎం నివాసంలో గురువారం కిరణ్‌కుమార్‌రె డ్డినికలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలపై విస్తృతంగా చర్చించారు.

మద్దిపాడు ఎంపీడీవోగా సుగుణమ్మ

మద్దిపాడు, ఫిబ్రవరి 1 : మద్దిపాడు ఎంపీడీవోగా టి. సుగుణమ్మ గురువారం బాధ్యతలు స్వీకరించారు. మండలపరిషత్ పరిధిలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈసందర్భంగా మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యాలయ సిబ్బంది ఎంపీడీవోను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పచ్చాకు ట్రాక్టర్ బోల్తా

● ఒకరు మృతి, ఇద్దరికి తీవ్రగాయాలు



ట్రాక్టర్ ట్రక్కుకింద పడి మృతిచెందిన రాణి

మద్దిపాడు, ఫిబ్రవరి 1 : పచ్చాకు ట్రాక్టర్ బోల్తాపడి ఒకరు మృతి చెందిన సంఘటను గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గడియపూడి కాలువకట్ట ఎగువన గడ్డం చెన్నయ్య అనే రైతుకు పొగాకుపనుల నిమిత్తం రాచవారిపాలెం దళితవాడకు చెందిన పలువురు కూలీలు ట్రాక్టర్‌లో వచ్చారు. ట్రాక్టర్‌కు పచ్చాకు నింపి ఇంటికి వచ్చే క్రమంలో ట్రాక్టర్ బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ట్రాలీ కిందపడి సుదర్శి శోభారాణి (38) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. యాదాల యల్లమ్మ, గోగులమూడి శుభ అనే మరో ఇద్దరికి తీవ్రగాయాలపాలయ్యారు. కూలినాలి చేసుకొని జీవనం సాగిస్తున్న శోభారాణి మృతి చెందడంపై గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. జీవనోపాధికి వెళితే జీవితమే పోయిందని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. స్థానికుల సమాచారం మేరకు మద్దిపాడు ఎస్ఐ బుదాల శ్రీకాంత్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. మృతదేహాన్ని 108 వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

హోంగార్డుల సేవలు అభినందనీయం

ఒంగోలు (క్రైం), ఫిబ్రవరి 1 : పోలీసులకు దీటుగా హోంగార్డులు సేవలు అందించి ఉద్యోగ విరమణ చేసిన వారిని ఎస్పీ సత్కరించి అభినందించారు. జిల్లాలో సుదీర్ఘకాలం హోంగార్డులుగా పనిచేసిన దేవరపల్లి బాబురావు, అహ్మద్ బాషాలు ఉద్యోగవిరమణ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్పీ మలికగర్గ్ వారికి శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు ఇచ్చి సత్కరించారు. ఎస్పీ మాట్లాడుతూ నిబద్ధతతో విధులు నిర్వహించి ఉద్యోగవిరమణ చేసిన అనంతరం మిగిలిన జీవితాన్ని ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సీతారామిరెడ్డి, ఏఆర్ఎస్సై రమణయ్య ఇన్‌స్ట్రక్టర్ సుబ్బారావు పాల్గొన్నారు.

కామేపల్లి పోలేరమ్మ ప్రచార రథం ఊరేగింపు



కామేపల్లి అమ్మవారి ఉత్సవ విగ్రహం రథం వద్ద పూజలు చేస్తున్న భక్తులు

కొండపి, ఫిబ్రవరి 1 : ధర్మ ప్రచార వారోత్సవాల్లో భాగంగా గురువారం చివరిరోజున కామేపల్లి పోలేరమ్మ ప్రచార రథం కొండపికి చేరుకుంది. శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో పోలేరమ్మ ఆలయ ఈవో రావెళ్ల శివశంకర్, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ సూరంపల్లి కొండయ్య, చాగంటి కొండయ్య, అర్చకస్వామి సాయి పాల్గొన్నారు.

క్యూరింగ్, గ్రేడింగ్‌పై అవగాహన



క్యూరింగ్‌లోని పొగాకును పరిశీలిస్తున్న వేలం అధికారులు

జరుగుమల్లి(కొండపి), ఫిబ్రవరి 1 : క్యూరింగ్, గ్రేడింగ్‌లో రైతులు మెళకువలు పాటించాలని కొండపి పొగాకు వేలంకేంద్రం నిర్వహణాధికారి గర్నిపూడి సునీల్‌కుమార్ చెప్పారు. గురువారం సాయంత్రం మండలంలోని వర్ధినేనివారిపాలెంలో వేలం నిర్వహణాధికారి ఆధ్వర్యంలో రైతుమిత్ర బృందం రైతులకు ఆకు రెలుపు, క్యూరింగ్, గ్రేడింగ్‌లో పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కలిగించారు. సీనియర్ గ్రేడింగ్ అధికారి టి. సాయికుమార్, సిబ్బంది మోతీలాల్, కొండలు పాల్గొన్నారు.

తప్పుల సవరణకు దరఖాస్తులు చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న నారదముని

కొండపి, ఫిబ్రవరి 1 : ఓటరు లిస్టులో తప్పులు, సవరణలకు ఓటర్లు దరఖాస్తు చేసుకోవాలని నియోజకవర్గ ఈఆర్వో నారదముని చెప్పారు. గురువారం కొండపి తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల రెవెన్యూ అధికారులు, ఎన్నికల అధికారులు, రాజకీయ పార్టీల నాయకులతో జరిగిన సమావేశంలో నారదముని మాట్లాడారు. ఓటర్లు తమకు సంబంధించి ఏవైనా సవరణలు ఉంటే ఇపుడు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సమావేశంలో తహసీల్దార్ పి. శింగారావు, టీడీపీ నాయకుడు యనమద్ది వెంకటేశ్వర్లు, సీపీఎం మండల నాయకుడు కేజీ మస్తాన్ పాల్గొన్నారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న దుర్గాప్రసాద్

చీమకుర్తి సీఐగా దుర్గాప్రసాద్

చీమకుర్తి,ఫిబ్రవరి1 : చీమకుర్తి అర్బన్ సీఐగా ఓ. దుర్గాప్రసాద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.చీమకుర్తి పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన సీఐకి సిబ్బంది ఘనస్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన తదుపరి ఒంగోలు వెళ్లి ఎస్పీ మలికగర్గ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందచేశారు.



బదిలీపై వెళ్తున్న జేసీ శ్రీనివాసులుకు మెమెంటోను అందజేస్తున్న కలెక్టర్ ఇతర శాఖల అధికారులు

జేసీ సేవలు ప్రశంసనీయం

● ఆత్మీయ వీడ్కోలు సభలో కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 1: జాయింట్ కలెక్టర్ డాక్టర్ కే శ్రీనివాసులు జిల్లాలో అందించిన సేవలు ప్రశంసనీయమని కలెక్టర్ దినేష్‌కుమార్ అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలులో నంద్యాల జిల్లా కలెక్టర్‌గా బదిలీ అయిన డాక్టర్ కే శ్రీనివాసులుకు ఆత్మీయ వీడ్కోలు, నూతన జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆర్. గోపాలకృష్ణలకు ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జేసీ సేవలను, పనితీరును, సుగుణాలను ప్రశంసించారు. ఏ పనినైనా పూర్తి చేయాలన్నా ధృక్పథంతో ఉంటారన్నారు. తన సబ్జెక్టులతో అటు ఇతర అంశాలపై కూడా దృష్టి పెట్టి పూర్తి చేసే వ్యక్తి శ్రీనివాసులు అని కొనియాడారు. ఈ సందర్భంగా జేసీ శ్రీనివాసులును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, జిల్లా రెవెన్యూ అధికారి ఆర్. శ్రీలత, కలెక్టరేట్‌ఏవో చిరంజీవితో పాటు పలుశాఖల అధికారులు ఉన్నారు. కాగా రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆర్‌వీఎస్ కృష్ణమోహన్ ఆధ్వర్యంలో రెవెన్యూ ఉద్యోగులు శ్రీనివాసులును సత్కరించడంతో పాటు బాధ్యతలు స్వీకరించిన గోపాలకృష్ణను అభినందించారు. అదే విధంగా వీఆర్వోల సంఘం కార్యదర్శి ఆదిరెడ్డి ఆధ్వర్యంలో శ్రీనివాసులును సత్కరించారు.



పర్చూరులో గోటితో తలంబ్రాలను సిద్ధంచేస్తున్న మహిళా భక్తులు

కోటి తలంబ్రాల సేకరణలో మహిళా భక్తులు

» సీతారాముల కల్యాణానికి సిద్ధంచేస్తున్నవైనం

పర్చూరు, ఫిబ్రవరి 1: గోటి కోటి తలంబ్రాల కార్యక్రమంలో మహిళా భక్తులు పాల్గొని భక్తిని చాటుతున్నారు. భద్రాద్రిలో సీతారాముల కల్యాణ కార్యక్ర మానికి సంబంధించిన తలంబ్రాలను గోటితో వలచి సిద్ధం చేస్తున్నారు. పర్చూ రులోని శ్రీవే ణుగోపాలస్వామి ఆలయంలో అద్దంకి నాంచారమ్మ భక్త సేవాసమితి ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ రాష్ట్రం జైశంకర్ భూపాల్‌పల్లి జిల్లా, గణపవరం మండలం, చేల్పూరు గ్రామానికి చెందిన రామదాసు భక్తమండలి పంపిన తలంబ్రాలకు సం బంధించిన ధాన్యాన్ని మహిళా భక్తులు గోటితో ఒలిచి సిద్ధంచేసే పనిలో నిమగ్న మయ్యారు. స్వామివారి తలంబ్రాల కార్యక్రమంలో పాల్గొనే అవకాశాన్ని అదృష్టంగా భావిస్తున్నామని మహిళా భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. స్వామివార్ల తలం బ్రాలను రామదాసు, తిరుపతి దంపతులు పంపినట్లు సేవా సమితి ప్రతినిధులు కఠారి సత్యం, కొసనా వెంకటేశ్వర్లు తెలిపారు.

గ్రానైట్ యాజమాన్యాల అరెస్టుల్లో కుట్ర

» దాడులు, అరెస్టులు ఉద్దేశపూర్వకమే!

» పోలీసుల తీరు హేయం

» ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



పర్చూరు, ఫిబ్రవరి 1: రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ప్రతిపక్ష పార్టీకి చెందిన పారిశ్రామిక వర్గాన్ని నిర్వీర్యం చేస్తూ కార్మికుల జీవనాన్ని పూర్తిగా దెబ్బతీశారని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఈమేరకు గురువారం ఒక్రపకట న విడుదల చేశారు. మార్టూరు గ్రానైట్ పరిశ్రమలపై మైనింగ్ అధికారు లు వైసీపీ రౌడీలతో వచ్చి దాడులు నిర్వహించిన సంఘటనలో వారిని పోలీసులకు అప్పగించినా పారిశ్రామిక యాజమాన్యంపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ పెద్దల ఆదేశాల మేరకు ఉద్దేశపూర్వకంగా తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఫ్యాక్టరీలపై దాడులు నిర్వహించారని మండిపడ్డారు. మారణాయుధాలు, కారంపొట్లాలు, కర్రలతో వచ్చినవారిని వదిలి, వారిపై ఫిర్యాదు చేసేందుకు వచ్చిన పరిశ్రమల యాజమాన్యం, తెలుగుదేశం పార్టీ నాయకులపై కే సులు నమోదు చేయటం హేయమైన చర్య అన్నారు. వేలాది మంది కార్మికులతోపాటు, ఇతర రాష్ట్రాల కార్మికులకు జీవనోపాధిని అందిస్తున్న పరి శ్రమలపై ప్రభుత్వం కక్ష కట్టిందన్నారు. ప్రభుత్వ చర్యలతో గ్రానైట్ పరిశ్ర మలు మూతపడే దిశగా తీసుకుపోయిన ఘనత ప్రభుత్వ పెద్దలకే దక్కు తుందన్నారు. తక్షణమే మైనింగ్ అధికారులు కక్షపూరిత ధోరణిని నిలిపి వేసి పారిశ్రామికోన్నతికి తోడ్పాడు అందించాలన్నారు.

ఫిర్యాదు చేసిన వారిపై కేసులా..

మార్టూరు గ్రానైట్ పరిశ్రమల్లో మైనింగ్ అధికారులతో వచ్చిన వైసీపీ రౌడీ మూకలపై ఫిర్యాదు చేసేందుకు వెళ్ళిన గ్రానైట్ యాజమాన్యాలపై కేసు నమోదు చేయటం విడ్డూరంగా ఉందన్నారు. దాడులు చేసిన వారిని వదిలి పరిశ్రమల యాజమాన్యంపై తప్పుడు కేసులు బనాయించటం వైసీపీ ప్రభుత్వ పెద్దల నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. అధికార పార్టీకి పోలీసులు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష పార్టీ నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఏలూరి పేర్కొన్నారు.

ఉద్దేశపూర్వకంగా అరెస్టులు

రాజకీయ ఒత్తిళ్ళకు తలొగ్గి తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులపై దాడులు చేసి అరెస్టులు చేశారని, కేసులు, కోర్టులో ప్రవేశ పెట్టడంలోనూ జాప్యం చేశారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు అన్నారు. ఈనెల 30న ఫిర్యాదు చేయటానికి వెళ్ళిన గ్రానైట్ పరిశ్రమ యాజమాన్యాలు, పార్టీ నాయకులను స్టేషన్‌లో బలవంతంగా ఉంచి రాత్రి మొత్తం స్టేషన్‌లోనే కూర్చోపెట్టారన్నారు. మరుసటిరోజు 31వ తేది ఉదయం 7 గంటలకు అ ద్దంకి కోర్టుకు తీసుకువెళ్ళి మధ్యాహ్నం 2.30 గంటల వరకు రిమాండ్ నిమిత్తం హాజరు పర్చకుండా పోలీసులు ఉద్దేశపూర్వకంగానే కాలయాపన చేశారన్నారు. దీనికి వెనుక కుట్రకోణం దాగి ఉందని ఏలూరి సాంబ శివ రావు ఆరోపించారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు రాజకీయ పక్షపాతం లేకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, పోలీసుపై నమ్మకం పెంచాలని హితవు పలికారు.

ఆదరించండి..అభివృద్ధి చేసి చూపిస్తా

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, ఫిబ్రవరి 31: కనిగిరి ప్రాంత ప్ర జ లు ఆదరిస్తే కనిగిరిని అభివృద్ధి చేసి చూపిస్తానని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో గురువారం పట్టణ, మండల టీడీపీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికలు అభివృద్ధికి, అక్రమాలకు జరుగుతున్న ఎన్నికలన్నారు. టీడీపీని గెలిపిస్తే అభివృద్ధిలో కనిగిరి రాష్ట్ర స్థాయిలో ముందంజ ఉండేలా కృషి చేస్తానని డాక్టర్ ఉగ్ర పేర్కొన్నారు. వైసీపీని గెలిపిస్తే తిరిగి రాష్ట్రంతో పాటు గ తంలో మాదిరిగా కనిగిరిలో కూడా అక్రమాలు పెచ్చురిల్లిపోతాయన్నారు. ప్రజలు ఆలోచించుకుని సరైన పాలకుడిని ఎన్నుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కనిగిరి ప్రాంత ప్ర జలకు మంచి భవిష్యత్ కావాలంటే వచ్చే ఎన్ని కల్లో తనను గెలిపించాలని అభ్యర్థించారు. ప్రతి టీడీపీ కార్యకర్త 100 ఓటర్లకు బాధ్యత తీసకుని పనిచేస్తే కనిగిరి నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగురవేయటం సునాయాసం అవుతుందన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. అందరినీ సమన్వయంతో కలుపుకోవాలన్నారు. కనిగిరి నియోజకవర్గంలో టీడీపీ విజయం సాధిస్తే ఐదు గ్యారెంటీలకు టీడీపీ అధినేత చంద్రబాబు వాటిని నెరవేర్చేందుకు హామీ ఇవ్వటం జరిగిందన్నారు. వైసీపీ అరాచక పాలనపై టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలన్నారు. వచ్చే ఎన్నికల్లో అఖండ విజయం టీడీపీకి వచ్చేలా ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని కోరారు. బాబు ష్యూరిటీ కార్యక్రమం లో టాప్-5లో నిలిచిన బూత్ ఇన్‌చార్జిలకు ప్రోత్సాహక బహుమతులను అందచేశారు. సమావేశంలో క్లస్టర్ ఇన్‌చార్జి దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, మండల కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, రాచమల్ల శ్రీనివాసులురెడ్డి, తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, షేక్ ఫిరోజ్, ముచ్చుమూరి చెంచిరెడ్డి, గుడిపాటి ఖాదర్, బుల్లా బాలబాబు, ఐవి నారాయణ, తెలుగు మహిళలు కరణం అరుణ, షేక్ వాజిదాబేగం, దొరసాని, నాయకులు, కార్యకర్తలు, తెలుగుమహిళలు, శ్రేణులు పాల్గొన్నారు.



విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఉగ్ర

కార్యకర్తను పరామర్శించిన డాక్టర్ ఉగ్ర

వెలిగండ్ల, ఫిబ్రవరి 1 : వెలిగండ్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మల్లెబోయిన రామయ్య ఇటీవల కాలంలో కనిగిరిలో చంద్రబాబు తలపెట్టిన రా కదలిరా కార్యక్రమంలో తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో కాలికి తీవ్ర గాయ మైంది. ఇంటివద్ద ఆయన్ని టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఉగ్ర గురువారం పరామర్శించా రు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని వారి కు టుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. టీడీపీ పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌చార్జి దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్, కొండు భాస్కర్‌రెడ్డి, మీనిగ కాశయ్య గవదకట్ల మాలకొండయ్య, తిరుపతిరెడ్డి, వెంటేశ్వర్లు, ఆవుల మాలకొండారెడ్డి, కోటిరెడ్డి, సోమన్‌రాజు పాల్గొన్నారు.



15వ డివిజన్ సమావేశంలో మాట్లాడుతున్న నాగసత్యలత

ఒంగోలు అభివృద్ధి టీడీపీ హయాంలోనే : నాగసత్య లత

ఒంగోలు (కార్పొరేషన్), ఫిబ్రవరి 1: ఒంగోలు నగర అభివృద్ధి, తెలుగుదేశం హయాంలోనే జరిగిందని దామచర్ల జనార్దన్ సతీమణి నాగసత్యలత అన్నారు. గురువారం 15వ డివిజన్‌లో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ పాలనలో అన్నీ వర్గాల ప్రజలు అవస్థలు పడ్డారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో అభివృద్ధి ప్రదాత, నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. మహిళలు టీడీపీకి అండగా ఉండాలని తెలిపారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, దామచర్ల జనార్దన్ ఎమ్మెల్యేగా గెలిస్తే ఒంగోలు నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. మహిళలు అందరూ టీడీపీని గెలించాలని కోరారు.



దామచర్ల సమక్షంలో టీడీపీలో చేరిన యువకులు

వైసీపీ యూత్ టీడీపీలో చేరిక

ఒంగోలు (కార్పొరేషన్), ఫిబ్రవరి 1 : నగరంలోని 18వ డివిజన్‌కు చెందిన పలువురు వైసీపీకి చెందిన యువత గురువారం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ నేతృత్వంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసీపీ అరాచకాలకు విసుగు పుట్టి సుమారు 30 కుటుంబాలకు చెందిన ముస్లిం యువత ఆపార్టీని వీడి టీడీపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. కాగా జనార్దన్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టీడీపీ గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. అలాగే దామచర్ల మాట్లాడుతూ అన్ని వేళలా తాను అందుబాటులో ఉంటానని తెలిపారు.

టెన్త్‌లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి

● సాంఘిక సంక్షేమశాఖ డీడీ లక్ష్మానాయక్

ఒంగోలు నగరం, ఫిబ్రవరి 1: జిల్లాలోని వసతి గృహాల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు మార్చిలో జరగనున్న పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మానాయక్ కోరారు. గురువారం ప్రగతిభవన్‌లోని ఆయన చాంబర్ నుంచి జిల్లాలోని వసతిగృహాల సంక్షేమాధికారులు, సహాయ సంక్షేమశాఖాధికారులతో జూమ్ సమావేశం ద్వారా మాట్లాడారు. చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. దూర ప్రాంతాల వారికి వసతి గృహాల్లో ఉండే సౌకర్యాల గురించి అవగాహన కల్పించి వారిని వసతి గృహంలో చేర్పాలన్నారు.

కమిషనర్‌గా అహ్మద్ రషీద్ బాధ్యతల స్వీకరణ

అద్దంకి, ఫిబ్రవరి 1: అద్దంకి మున్సిపల్ కమిషనర్‌గా అహ్మద్ రషీద్ గు రువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ కమిషనర్‌గా ఉన్న శ్రీనివాసులు రామచంద్రాపురం బదిలీ కాగా నూజివీడు నుంచి అహ్మద్ రషీద్ వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన రషీద్‌కు మేనేజర్ శ్రీదేవి, సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

13 మంది ఉపాధి సిబ్బందిపై సస్పెన్షన్ ఎత్తివేత

ముండ్లమూరు, ఫిబ్రవరి 1 : మండలంలోని ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న సిబ్బందిపై విధించిన సెస్పన్షన్‌ను ఎత్తి వేస్తూ తిరిగి వివిధ స్థానాల్లో పోస్టింగ్‌లు కల్పించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు డ్వామా పీడీ గురువారం ఉత్తర్వులు పంపారు. గత ఏడాది ఆగస్టు 31వ తేదీన ఏపీవో కే చినకొండయ్యతో పాటు ఈసీ వెంకట ఈశ్వరిదేవి, ఐదుగురు టెక్నికల్ అసిస్టెంట్‌లు, నలుగురు ఫీల్డ్ అసిస్టెంట్‌లపై సస్పెన్షన్ విధించారు. ఐదు నెలల తరువాత ఏపీవో కొండయ్యపై సస్పెన్షన్ ఎత్తి వేసి తర్లుపాడు మండలానికి ఏపీవోగాను, ఈసీ డీ వెంకట ఈశ్వరిదేవిని కొనకనమిట్లకు, టెక్నికల్ అసిస్టెంట్‌లు సుధాకర్‌కు గిద్దలూరు, అశోక్ మార్కాపురం, మాలకొండారెడ్డికి కొండేపి, నాగేశ్వరరావుకు దొనకొండ, రూతమ్మకు మద్రిపూడి, బీటీ నాగరాజుకు తాళ్లూరు మండలాలకు కేటాయించారు. పసుపుగల్లు ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, ముండ్లమూరు ఫీల్డ్ అసిస్టెంట్ జీ శివ పార్వతి, కెల్లంపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ ఇమ్మానియేలు, ఈదర ఫీల్డ్ అసిస్టెంట్ అడపాల నాగలక్ష్మిల పై సస్పెన్షన్ ఎత్తివేసినట్లు డ్వామా పీడీ సీనారెడ్డి ఉత్తర్వులు పంపారు.

ప్రజా ఉద్యమాలకు సహకరించండి

పామూరు, ఫిబ్రవరి 1 : ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజల తరుపున పోరాడుతున్న సీపీఎం ఉద్య మాల బలోపేతానికి విరాళాలు అం దించి ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ విజ్ఞప్తి చేశారు. ఇంటింటికీ సీపీఎం కార్యక్రమంలో భాగంగా పామూరు మేజర్ పంచాయతీ పరిధి లోని డీ వీపాలెంలో విరాళాల సేకరణ ప్రారంభించారు.

శింగరకొండ దేవస్థానం పాలకమండలి నియామకం లేనట్టేనా!

» చివరి నిమిషంలో బ్రేక్ పడిన ఉత్తర్వులు

» వైసీపీలో అంతర్యుద్ధంతో ఆశావహుల్లో నిరుత్సాహం

» పది నెలలుగా ఎదురుచూపులే!

అద్దంకి, ఫిబ్రవరి 1: శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం పాలకమండలి నియామకం ప్రస్తుత ప్రభుత్వంలో జరిగే అవకాశాలు లేనట్లేనని పలువురు ఆశావహులు నిరుత్సాహం చెందుతున్నారు. గతంలో సుమారు పుష్కరకాలం పాటు పాలకమండలి నియామకం జరగలేదు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత సుమారు రెండేళ్ళకు పాలకమండలి నియామకం జరిగింది. చైర్మన్‌గా కోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గత ఏడాది మార్చి నెలతో పాలక మండలి గడువు ముగిసింది. అప్పటి వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాచిన కృష్ణచైతన్యతో కోట శ్రీనివాసరావుకు సత్సం బంధాలు లేకపోవటంతో, అనంతరం కొత్త వ్యక్తులను నియమించే విధంగా ఏర్పాట్లు జరిగాయి.

కొత్త పాలకమండలి నియామకానికి సంబంధించి అక్టోబర్‌లో ఉత్తర్వులు వచ్చినా చివరి నిమిషంలో బ్రేక్ పడింది. ఈలోపు వైసీపీ ఇన్‌చార్జ్‌గా పాణెం హనిమిరెడ్డి రావటంతో కథ మళ్ళీ మొదటికి వచ్చింది. పాత ఉత్తంస్వలు బుట్టదాఖలు అయ్యాయి. త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉండటంతో ఈ ప్రభుత్వంలో కొత్త పాలక మండలి నియామకం జరగటం సాధ్యం కాదన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. దీంతో చైర్మన్ పోస్టు ఆశించిన పలువురు ఆర్యవైశ్యులు నిరుత్సాహానికి గురయ్యారు. వైసీపీ అధికారంలో ఉన్న కాలంలో రెండు పాలకమండళ్ళు పూర్తికాలం పనిచేసే అవకాశం ఉన్నప్పటికీ ఒక పాలకమండలితో సరిపోయిందన్న విమర్శలు వస్తున్నాయి. వైసీపీ నేతల మధ్య అంతర్యుద్ధం వల్లనే ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం పాలకమండలి నియామకం జరగలేదన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఈ ప్రభావం వచ్చే ఎన్నికలలో ఆర్యవైశ్య ఓటర్లపై ప్రభావం చూపే అవకాశం ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. అద్దంకి పట్టణంలోని ఆర్యవైశ్యులలో వైసీపీ ఓటింగ్ శాతం ఇప్పటికే అంతంతమాత్రంగా ఉండగా చైర్మన్ నియామకం జరగకపోవటం ఇబ్బందికరమైన పరిస్థితి ఎదుర్కోక తప్పదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.



శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం

మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యం

జడ్పీ చైర్‌ఎర్సన్ వెంకాయమ్మ

దొనకొండ, ఫిబ్రవరి 1 : గ్రామాల్లోని మహిళలకు ఎన్నో రకాల సం క్షేమ పథకాలను అందిస్తూ మహిళల ఆర్థిక స్వాలంబనే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తూ ముందుకు సాగిందని జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. స్థానిక సచివాలయం ఆవరణలో మండలంలోని డ్వాక్రా మహిళలకు ఆసరా పథకం కింద విడుదలైన చెక్కులను గురువారం పంపిణీ చేశారు. ముందుగా వైఎస్సార్, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వసంతరావు నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సభలో వెంకాయమ్మ మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో త మ కుమారుడు శివప్రసాద్‌రెడ్డిని మంచి మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ 20ఏళ్ల దర్శి నియోజకవర్గాన్ని కనిపెట్టుకొని ఎమ్మెల్యేగా ఉన్నా లేకున్నా ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు.

ఎన్నికల నియమావళిపై అవగాహన కలిగిఉండాలి

» నిబంధనలకనుగుణంగా విధులు నిర్వహించాలి

» బాపట్ల ఆర్డీవో రవీందర్

పర్చూరు, ఫిబ్రవరి 1: ఎన్నికల నియమావళిపై అవగాహన కల్గిఉం డాలి, నిబంధనలకు అనుగుణంగా వి ధులు నిర్వహించాలని బాపట్ల ఆర్డీవో గంధం రవీందర్ అన్నారు. గురువారం స్థానిక రోటరీ భవనంలో పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గస్థాయి సెక్టోరియల్ అధికారులు, పోలీసుశాఖ అధికారులతో సమావేశం నిర్వహించా రు. ఎన్నికల విధి విధానాలపై డిజిటల్ ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. ఈసందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన బుక్‌లెట్‌లో పొందుపరిచిన విషయాలను క్షుణ్ణంగా పరి శీలించాలన్నారు. పోలింగ్ కేంద్రానికి సంబంధించి పూర్తిస్థాయిలో వసతు లు కల్పించాల్సిన బాధ్యత సెక్టోరియల్ అధికారిదే అన్న విషయాన్ని గుర్తిం చాలన్నారు. గుర్తింపు కార్డు ఉన్న వ్యక్తులను మాత్రమే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించాలని చెప్పారు. ఎన్నికల ప్రక్రియకు ముందు విధిగా ఆయా రాజకీయపార్టీల సమక్షంలో మాక్‌పోలింగ్ నిర్వహించాలన్నారు. ఎన్నికల మధ్యలో ఈవీఎంలు మొరాయిస్తే ఉన్నత అధికారుల అను మతితో మరో ఈవీఎంను ఉపయో గించుకోవచ్చునని చెప్పారు. పోలిం గ్ సరళిని పరిశీలించేందుకు ఉన్న తాధికారులు వస్తే వారి వివరాలు విజిట్ బుక్‌లో నమోదు చేయాల న్నారు. ఓటు కోసం వచ్చిన వ్యక్తి సంతకం 17(ఎ) సెక్షన్‌లో పొందు పరిచిన విధంగా రిజిస్టర్‌లో నమో దు చేయాలన్నారు. పోలింగ్ స్టేషన్‌కు వచ్చే ముందు సామగ్రిని పరిశీలిం చి తగిన విధంగా సిబ్బంది ఉన్నారా, లేరా అన్నవిషయాన్ని గ్రహించాల న్నారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తప్పవన్నారు.

టీడీపీతోనే బీసీలకు రాజ్యాధికారం

వీసీపల్లి, ఫిబ్రవరి 1 : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాతే బీసీలకు రాజ్యాధికారం సాకారమైందని తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ బీసీ సెల్ కార్యదర్శి కొమటిగుంట్ల వీరయ్య అన్నారు. మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్ చార్జి డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాలతో మండలంలోని నేరేడుపల్లిలో గురువారం పార్టీ ఆధ్వర్యంలో జయహో బీసీ సదస్సును నిర్వహించారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో నే బీసీల అభ్యున్నతి జరిగిందన్నారు. బడుగు ల అభ్యున్నతి కోసం ఎన్టీఆర్ రూ.2కే కిలో బి య్యాన్ని ఇచ్చారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆదరణ పథకం ద్వారా పరికరాలు ఇచ్చి ఉపాధి కల్పనతో ఆర్థిక ఎదుగుదలకు తోడ్పడ్డారన్నారు. నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు కసుకుర్తి మౌలాలి మా ట్లాడుతూ వైసీపీ వచ్చాక బీసీల అభివృద్ధి లే కుండా అన్నిరంగాల్లో అణగదొక్కారన్నారు. బీసీలపై దాడులు చేసి వారిపై అక్రమ కేసులు బనాయించిన ఘనత వైసీపీకే దక్కిందని ఆ యన ఎద్దేవా చేశారు. అన్ని రంగాల్లో బీసీలు మ రింత అభివృద్ధి సాధించాలంటే వచ్చే ఎ న్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబును, కనిగిరి ఎమ్మెల్యేగా ఉగ్రను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సభలో మండల పార్టీ అధ్యక్షుడు వేమూరి రామయ్య బీసీసెల్ మండల అధ్యక్షుడు ముప్పూరి పెదబ్రహ్మయ్య గ్రామసర్పంచ్ పల్లా మల్లికార్జున,మాజీ సర్పంచ్ మారిల్ల మాలకొండయ్య, బీసీ సెల్ నాయకుడు చెన్నుబోయిన మాలకొండ య్య పాలూరి సత్యం, కసిరెడ్డి ఓబుల్‌రెడ్డి, గుదేవారిపాలెం సర్పంచ్ కనపర్తి శాంసన్, తిరుపాలు, రత్తయ్య యాదవ్, మాచర్ల, చాగంరెడ్డి మాలకొండయ్య, హజరత్, మూలె వెంకటేశ్వరరెడ్డి, బీసీసెల్ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



మాట్లాడుతున్న మౌలాలి



టీడీపీతోనే మహిళల సంక్షేమం

• వై.పాలెం నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎరిక్షన్‌బాబు

• కంభంలో ముత్తుముల సమక్షంలో టీడీపీలో పలువురు చేరిక



ఎగువ చెర్లోపల్లిలో బాబుష్యూరిటీ బాండ్లు అందజేస్తున్న ఎరిక్షన్‌బాబు

పెద్దదోర్నాల, ఫిబ్రవరి 1: టీడీపీలోనే మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఉంటుందని, ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. మండలంలోని ఎగువ చెర్లోపల్లి గ్రామంలో 'బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులను కలిసి వైసీపీ ప్రభుత్వంలో ఎంతగా ఇబ్బందులు పడ్డామో తెలియజేస్తూనే టీడీపీ-జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. టీడీపీ ఆవిర్భావం నుంచి మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. దివంగత ఎన్టీఆర్ మహిళలకు ఆస్తి హక్కు ఇచ్చారన్నారను. ఆయన అడుగుజాడల్లో నడుస్తూనే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పొదుపు సంఘాలు ఏర్పాటు చేసి ఆర్థికంగా తోడ్పాటు అందించారన్నారు. దీపం పథకం ద్వారా గ్యాస్ సిలెండర్లు, అందించారన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, కుటుంబంలో ఎంతమంది ఆడబిడ్డలున్నా ఒక్కొక్కరికి నెలనెలా రూ.1500లు, ఏటా మరో రూ.15,000లు అందజేస్తారన్నారు. ఏడాదికి మూడు సిలెండర్లు ఉచితంగా ఇస్తారన్నారు. ఆ మేరకు టీడీపీ అమలుచేసే సంక్షేమ పథకాల బాండ్లను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు ఏర్వ మల్లికార్జునరెడ్డి, నాయకులు షేక్ మాబు, దొడ్డా శేషాద్రి, ఈదర మల్లయ్య, దేసు నాగేంద్రబాబు, చంటి, ఎలకపాటి చెంచయ్య, చల్లా వెంకటేశ్వర్లు, షేక్ బాష, ఇస్మాయిల్, సీనియర్ నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, షేక్ మంజూర్ భాష, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

ఎర్రగొండపాలెం(పుల్లలచెరువు) : వచ్చే 2024 ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఎర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు కోరారు. గురువారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో బాబుష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల ప్రణాళికలపై బూత్ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ కన్వీనర్లు ఓటర్ల జాబితాపై అప్రమత్తంగా ఉండాలన్నారు. నియోజకవర్గంలో ఏ గ్రామం చూసినా, సీసీ రోడ్లు, డ్రేనేజీలు లేక గ్రామాల్లో మురుగురోడ్లపైకి వస్తోందన్నారు. నియోజవర్గంలో వైసీపీ నాయకులు అవినీతికి అడ్డు అదుపులేకుండా పోయిందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు అమలుజేసే సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. నియోజకవర్గంలోని ఎమ్మెల్యే మంత్రిగా ఉన్నా.. రోడ్లు అధ్వానంగా తయారయ్యాయన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు వేసిన రోడ్లు తప్ప ఎక్కడ రోడ్డులు లేవని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం రానున్న ఎన్నికల్లో ప్రజలు టీడీపీకి మద్దతుగా ఉండాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు చేకూరి సుబ్బయ్య, మాజీ ఎంపీపీ మంత్రునాయక్, చేవుల అంజయ్య, చిట్యాల వెంగళరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎరిక్షన్‌బాబు



కార్యకర్తలను టీడీపీలోనికి ఆహ్వానిస్తున్న ముత్తుముల అశోక్‌రెడ్డి

టీడీపీలో పలు కుటుంబాల చేరిక

కంభం : పట్టణంలో సంగవీధిలోని పలు కాపు కుటుంబాలు స్థానిక టీడీపీ నాయకులు గుడిమెట్ట శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. అశోక్‌రెడ్డి వారికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీడీపీ హయాంలో కాపులకు కల్పించిన 5శాతం రిజర్వేషన్‌ను రద్దు చేసిన కాపు ద్రోహిగా జగన్‌రెడ్డి మిగిలారన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి తగినబుద్ధి చెప్పాలన్నారు. నియోజకవర్గంలో టీడీపీ-జనసేన ఉమ్మడి అభ్యర్థిగా తన గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్.చిన్నమస్తాన్‌రావు, కొండా వెంకటేశ్వర్లు, టి.వెంకటేశ్వర్లు, డి.శ్రీనివాసులు, ఎం.ప్రసాద్, ఎస్.శ్రీనివాసులు, వార్డు సభ్యులు కంటా రంగలక్ష్మి, రిటైర్డ్ ఎస్సై కొండయ్య, డి.భరత్‌కుమార్, కటారి ప్రసాద్, యగటీల ప్రసాద్, యగటీల రంగ, రంగస్వామి, రఘు, వెంకటసుబ్బయ్య, నాగేంద్ర, రఘు, టీడీపీ మండల అధ్యక్షులు తోట శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి మల్లికార్జున, పట్టణ అధ్యక్షులు ఓబులరెడ్డి మాధవ, కాపు జేఏసీ రాష్ట్ర నాయకులు పొలిటికల్ కన్వీనర్ డి.బాలీశ్వరయ్య, పార్లమెంటు నాయకులు కేతం శ్రీనివాసులు, సయ్యద్ అనీస్, మైనారిటీ నాయకులు దాదా, ఎస్సీసెల్ అధ్యక్షులు గోన చెన్నకేశవులు, రైతు అధ్యక్షులు తోట శ్రీను, జనసేన మండల అధ్యక్షులు టి.ప్రసాద్, పార్లమెంటు కార్యదర్శి లంకా నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో గృహోపకరణాలు దగ్ధం



కాలిపోయిన గృహోపకరణాలు

కంభం, ఫిబ్రవరి 1 : కంభం పంచాయతీ పరిధిలోని పకీర్ బజారు (ఇస్లాం పేటలో) తాళం వేసిన గృహంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో గృహోపకరణాలు దగ్ధమయ్యాయి. సుమారు రూ.3లక్షలకు పైగా ఆస్తినష్టం సంభవించింది. వివరాల్లోకి వెళితే.., పకీర్ బజారులో నివసిస్తున్న సయ్యద్ జానీభాషా కుటుంబం, పిల్లలు ఆడుకునే ఆటబొమ్మలు అమ్ముకుని జీవిస్తోంది. అయితే జిల్లాలో జరిగే తిరునాళ్లలో అమ్ముకోవడానికి బుధవారం ఇంటికి తాళం వేసి కుటుంబంతో సహావెళ్లారు. గురువారం సాయంత్రం ఇంట్లో షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఇంట్లోని వస్తువులన్నీ కాలిపోయాయి. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి వెళ్లి ఇంటి తాళం పగులగొట్టి మంటలను అదుపు చేశారు. అగ్నిప్రమాదంలో సుమారు రూ.3లక్షలకు పైగా ఆస్తినష్టం సంభవించినట్లు భావిస్తున్నారు. బాధితులు వస్తే ఎంతమేరకు నష్టం జరిగిందో తెలుస్తుంది.

నూతన సీఐగా సుబ్బారావు బాధ్యతలు



త్రిపురాంతకం, ఫిబ్రవరి 1: త్రిపురాంతకం నూతన సీఐగా ఎస్.సుబ్బారావు గురువారం విధుల్లో చేరారు. ఇక్కడ పనిచేస్తున్న గూడూరి పాపారావు బదిలీ కాగా రేంజ్ వీఆర్ నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చిన సుబ్బారావు విధుల్లో చేరారు. ఈ సందర్భంగా త్రిపురాంతకం, కురిచేడు, దొనకొండ ఎస్సైలతో సమావేశం నిర్వహించి, స్థానిక పరిస్థితులపై చర్చించారు.

పట్టణ ఎస్ఐగా అబ్దుల్ రహమాన్

మార్కాపురం రూరల్, ఫిబ్రవరి 1: పట్టణ ఎస్ఐగా అబ్దుల్ రెహమాన్‌ను నియమించనున్నట్లు గురువారం పోలీస్‌శాఖ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. గతంలో ఎస్ఐగా విధులు నిర్వర్తించిన కోటేశ్వరరావు జిల్లా ఎస్పీ కార్యాలయం వీఆర్‌కు బదిలీ అయ్యారు. ఒంగోలు వీఆర్ నుంచి మార్కాపురం పట్టణ ఎస్ఐగా అబ్దుల్ రెహమాన్ ఇక్కడికి వచ్చినట్లు పోలీస్ శాఖ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మార్కాపురం డీఎస్పీ అనంతపురానికి బదిలీ

మార్కాపురం డీఎస్పీ వీర రాఘవరెడ్డి అనంతపురానికి బదిలీ అయ్యారు. ఆ మేరకు గురువారం పోలీస్‌శాఖ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. మార్కాపురం డీఎస్పీగా బాలసుందరరావును నియమించారు. ఈయన గతంలో గుంటూరు ట్రాఫిక్ విభాగంలో పనిచేస్తున్నట్లు తెలిపారు.

రుణాల రికవరీలో ప్రత్యేక శ్రద్ధ చూపాలి



సమావేశంలో మాట్లాడుతున్న పీడీ వసుందర

ఒంగోలు నగరం, ఫిబ్రవరి 1: పొదుపు సంఘాల మహిళలు తీసుకున్న రుణాల రికవరీలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని వైఎస్సార్‌కేపీ ప్రాజెక్టు డైరెక్టర్ వసుంధర కోరారు. గురువారం స్థానిక వెలుగు టీటీడీసీభవనంలోని సమావేశం హాలులో కమ్యూనిటీ కో ఆర్డినేటర్లు, అసిస్టెంట్ మేనేజర్లు, జిల్లా ప్రాజెక్టు మేనేజర్లతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుణాల రికవరీలో జిల్లా బాగా వెనుకబడి ఉందన్నారు. సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. గ్రామైక్య సంఘాల సమావేశాలు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. వీవోల సమావేశం ప్రతి నెలా రెండు సార్లు జరిగేలా కమ్యూనిటీ కో ఆర్డినేటర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసరా పథకం మహిళల కోసం అమలు చేస్తున్నందున ప్రతి మహిళా ఈ కార్యక్రమానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.

బీజేపీలో పలువురి చేరిక



బీజేపీలోనికి కార్యకర్తలను ఆహ్వానిస్తున్న కృష్ణారావు

మార్కాపురం వన్‌టౌన్, ఫిబ్రవరి 1: స్థానిక బీజేపీ కార్యాలయంలో పలువురు యువకులు బీజేపీలో గురువారం చేరారు. ఈ సందర్భంగా బీజేపీ నియోజవర్గ ఇన్‌చార్జ్ పీవీ కృష్ణారావు మాట్లాడుతూ ప్రధాని మోదీ పాలనకు ఆకర్షితులై డి.కాశీం, జి.సుబ్బారెడ్డి, డి.శ్రీనివాసరావు, డి.శీను తదితరులు బీజేపీలో చేరారన్నారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు శ్రీకాంత్, అసెంబ్లీ కో-కన్వీనర్ డి.చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు పైడిమర్రి రామచంద్ర పాల్గొన్నారు.

నిఘా ఉండదు.. నాణ్యత కానరాదు

అధికారులు లేకుండానే సీసీ రోడ్డు నిర్మాణం

నాణ్యతకు తిలోదకాలు



అధికారులు, కాంట్రాక్టర్లు లేకుండా కూలీలే వేస్తున్న సిమెంట్‌రోడ్డు

రాచర్ల, ఫిబ్రవరి 1 : ప్రభుత్వ అధికారుల సమక్షంలో వేయాల్సిన రోడ్డు ఏ అధికారులు లేకుండానే ఇష్టానుసారం వేస్తున్నారు. దీంతో రోడ్డు పనులపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడింది. కిందస్థాయి అధికారులు చెప్పిందే వేదంగా మారింది. దశాబ్దాల పాటు ఉండాల్సిన సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు అధికారులు లేకుండానే వచ్చిన కూలీలే చేస్తుండడం, వారే కాంట్రాక్టర్లుగా వ్యవహరిస్తుండడంతో అక్కడి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. రాచర్ల మండలంలోని పాలకవీడు పంచాయతీ పరిధిలోని అనుమలవీడు గ్రామానికి కొన్ని వీధులకు సిమెంటు రోడ్లు మంజూరయ్యాయి. అందులో భాగంగా పెద్దమసీదుకు సంబంధించి అక్కడి వీధికి సిమెంటు రోడ్డు మంజూరైంది. దాదాపు రూ.4.90 లక్షలతో సిమెంటు రోడ్డు మంజూరు కాగా రోడ్ల నిర్మాణం చేపట్టారు. అధికారులు లేకుండానే రెండు రోజులుగా రోడ్డు పనులు చేస్తున్నారు. పనులు నాశిరకంగా చేస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

తాగునీటి పైపులైన్ వాల్వ్ లీక్

పట్టించుకోని అధికారులు



వృథాగా పోతున్న తాగునీరు

రాచర్ల, ఫిబ్రవరి 1 : మండలంలోని కాలువపల్లి గ్రామానికి వెళ్లే తాగునీటి పైపుకు సంబంధించి వాల్వ్‌ల వద్ద లీకుల ద్వారా నీరు బయటకు పోతోంది. అయినప్పటికీ, పంచాయతీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. కాలువపల్లి బస్టాండ్ నుంచి గ్రామంలోకి పైపులైన్ ద్వారా తాగునీరు అందుతోంది. డంపింగ్‌యార్డ్ వద్ద ఒక వాల్వ్, బ్రిడ్జి దగ్గర వాల్వ్ ఏర్పాటు చేశారు. అందులోంచి నీరు వృథాగా పోతుండడంతో నీరంతా కాలువ ద్వారా బయటకు పోతోంది. దీంతో ఇవి ఒకరకంగా చిన్నపాటి కుంటలను తలపిస్తున్నాయి. పశువులు, పందులు సైతం ఈ నీటిలోనే సేద తీరుతున్నాయి. అధికారులు స్పందించి వాల్వ్‌లను రిపేరు చేసి నీటి వృథాను అరికట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి: చంద్రశేఖర్

వై.పాలెంలో వైసీపీతో పరిచయ కార్యక్రమం



ర్యాలీ నిర్వహిస్తున్న చంద్రశేఖర్

ఎర్రగొండపాలెం, (పుల్లలచెరువు), ఫిబ్రవరి 1: 2024 ఎన్నికల్లో వైసీపీని గెలిపించేందుకు కార్యకర్తలు సమష్టిగా పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకురావాలని వై.పాలెం నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ తాటిపర్తి చంద్రశేఖర్ కోరారు. గురువారం పట్టణంలోఎర్రగొండపాలెం మండల కార్యకర్తలతో పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను పెట్టి వారి అభివృద్ధికి కృషి చేస్తోందని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు నుంచి నీరు ఇచ్చేది వైసీపీ ప్రభుత్వమేనని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్, ఒంగోలు మూర్తిరెడ్డి, ఉడుముల శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనరు కొప్పర్తి ఓబుల్‌రెడ్డి జేడ్పీటీసీ చేదూరి భాస్కర్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ ప్రక్రియ పరిశీలన



రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న రిజిస్ట్రార్ ఉపేంద్ర

పొదిలి, జనవరి 28 : జగనన్న నవరత్నాల్లో భాగంగా ప్రతి ఒక్కరికి ఇళ్లు కార్యక్రమానికి సంబంధించి కాలనీల ఇంటిస్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్ర గురువారం ప్రారంభించారు. స్థానిక పట్టణంలో మూడవ సచివాలయాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియ గురించి సచివాలయ, రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ చేసే విధానాన్ని సిబ్బందికి వివరించారు. సర్వర్ సమస్య ఉందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఈ రోజు సర్వర్ సమస్య లేకపోవడంతో కొన్ని రిజిస్ట్రేషన్‌లు మొదలుపెట్టామన్నారు. ప్రక్రియలో అలసత్వం చేయకుండా వేగవంతం చేసి అనుకున్న సమయానికి ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అందుకు ప్రణాళిక వేసుకోవాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే సంబంధిత అధికారులకు తెలియపరచాలన్నారు. కార్యక్రమంలో పొదిలి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి రామక్రిష్ణ, వీఆర్వోలు కిలారి సుబ్బారావు, లింగయ్యలు ఉన్నారు.

గుండ్లకమ్మకు గేట్లు ఏర్పాటు చేయాలి

మద్దిపాడు, ఫిబ్రవరి 1: గుండ్లకమ్మ గేట్ల నిర్మాణంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని, సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతుంటే అధికారులు పట్టించుకోవటం లేదని గుండ్లకమ్మ ఆయకట్టు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వడ్డె హనుమారెడ్డి అన్నారు. గురువారం మద్దిపాడులో గుండ్లకమ్మ ఆయకట్టు రైతు సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. తక్షణం గేట్ల వద్దకు ఇంజన్లతో నీటిని తోడైనా రైతులకు సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గుండ్లకమ్మకు గేట్లు నిర్మించే వరకు పోరాటం చేస్తామన్నారు. రైతులను మరింత సంఘటితం చేసి పెద్దఎత్తున్న పోరాటం చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో రైతు నాయకులు పోకూరి వెంకటేశ్వర్లు, చుంచు ఆదినారాయణ, కొల్లూరి వెంకటరావు, ఎన్.వెంకటేశ్వర్లు, పావులూరి అంజయ్య, పి.స్వరూప్, ఎల్. ఆంజనేయులు, నల్లజర్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన నారాయణరెడ్డి




లోకేష్‌కు బొకే అందజేస్తున్న నారాయణరెడ్డి

మార్కాపురం వన్‌టౌన్ : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ శ్రీశైల పుణ్యక్షేత్రానికి గురువారం వచ్చారు. ఈ సందర్భంగా మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సున్నిపెంటలోని హెలీప్యాడ్ వద్ద లోకేశ్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారితో కలిసి శ్రీశైలంలోని భ్రమరాంబిక మల్లికార్జునస్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో మార్కాపురం మున్సిపల్ టీడీపీ కౌన్సిలర్ నాలి కొండయ్య పాల్గొన్నారు.

నిరుపయోగంగా ఆర్‌అండ్‌బీ భవనం

అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిన వైనం



నిరుపయోగంగా ఉన్న భవనం

మార్కాపురం వన్‌టౌన్, ఫిబ్రవరి 1: మార్కాపురం పట్టణంలోని ప్రెస్‌క్లబ్ పక్కనే ఉన్న ఆర్‌అండ్‌బీ పాత కార్యాలయం నిరుపయోగంగా నిలబడి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. 1936 ఆంగ్లేయులు నిర్మించిన ఈ భవనంలో ఆర్‌అండ్‌బీ కార్యాలయంగా, అతిథి గృహంగా ఉపయోగపడేది. కాలక్రమేనా ఆర్టీసీ బస్టాండ్ వైపు కార్యాలయం తరలి పోవడంతో ఈ భవనాలు వృథాగా పడి ఉన్నాయి. విలువైన టేకు తలుపులు, కిటికీలు, దంతెలు దొంగిలించుకెళ్లారు. చుట్ట ప్రక్కల నివాసాలు లేక ఎక్కడిక్కడి చెత్తను, వ్యర్థాలను ఈ భవనంలో వేయటం మరింత ఆశ్చర్యానికి గురి చేస్తుంది. రాత్రి పూట అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా మారింది. ఆర్‌అండ్‌బీ అధికారులు ఇప్పటికైనా ఈ భవనం వినియోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

అవీ..ఇవీ..

ప్రమాదపుటంచున ట్రాన్స్‌ఫార్మర్



ప్రమాదభరితంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

గిద్దలూరు, ఫిబ్రవరి 1 : పట్టణంలోని స్టేట్ బ్యాంక్ పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదానికి అంచున ఉంది. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఎండిపోయిన చెట్లు, కంప, చెత్తాచెదారం ఉంది. పొరపాటున అక్కడ నిప్పురవ్వలు రేగినా, ఎవరైనా సిగరెట్ విసిరేసినా, ట్రాన్స్‌ఫార్మర్ దగ్ధమయ్యే అయ్యే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ పక్కనే ఏటీఎం స్టేట్‌బ్యాంక్ మెయిన్‌బ్రాంచి ఉండడంతో ఈ ప్రాంతం ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. ఆ ప్రాంతంలో ట్రాన్స్‌ఫార్మర్ పేలితే పెద్దప్రమాదమే జరిగే అవకాశాలు ఉన్నాయి. విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ చెత్తాచెదారం, ఎండిన కంప లేకుండా చేయాలని ప్రజలు, ఖాతాదారులు కోరుతున్నారు.

విద్యార్థులకు వర్క్‌షాపు

త్రిపురాంతకం, ఫిబ్రవరి 1: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా స్థానిక గౌతమి ఐటీఐ కళాశాలను సందర్శించి నైపుణ్యతపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఒకేషనల్ విద్యలో విద్యార్థులకు ఎలక్ట్రానిక్స్ ట్రేడ్‌కు సంబంధించిన అంశాలను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు, ఆనందరావు, విజయరాజు, సురేష్‌రెడ్డి, ఎస్తేరురాణి, పీఈటీ సురేంద్రకుమార్ పాల్గొన్నారు.

దోర్నాలలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

• 13 మందికి కంటి శస్త్రచికిత్సలు

పెద్దదోర్నాల, ఫిబ్రవరి 1: స్థానిక సామాజిక ఆరోగ్యకేంద్రంలో ఆరోగ్య సురక్ష పథకంలో భాగంగా గురువారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కమ్యూనిటీ హెల్త్‌సెంటర్ వైద్యురాలు మెర్సీప్రియాంక ప్రారంభించారు. ఈ వైద్యశిబిరంలో గుంటూరుకు చెందిన శంకర్‌కంటి వైద్యశాల ఆధ్వర్యంలో పలువురికి కంటి పరీక్షలు చేశారు. వారిలో 13 మందికి శస్త్రచికిత్సలు అవసరం కావడంతో శంకర్ వైద్యశాల యాజమాన్యం ఏర్పాటు చేసిన బస్సులో రోగులను గుంటూరుకు తరలించారు. శస్త్ర చికిత్సల అనంతరం మందులు, కంటి అద్దాలు ఉచితంగా అందజేశారు. ఆ బస్సులోనే దోర్నాలలో వదిలి పెట్టనున్నట్లు ఆరోగ్య మిత్ర చంద్రశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో ఆప్తమాలిక్ అసిస్టెంట్ కవిత, సూపర్‌వైజర్ సూర్యనారాయణరావు, ఏఎన్ఎం నాగలక్ష్మీ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఏఎంసీ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

మార్కాపురం రూరల్, ఫిబ్రవరి 1: స్థానిక మార్కెట్ యార్డులో నూతన కార్యవర్గం శుక్రవారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేసింది. మార్కెట్ యార్డు గౌరవ చైర్మన్‌గా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి, చైర్మన్‌గా మీర్జా షంషీర్ అలీబేగ్, వైస్ చైర్మన్‌గా పానుగంటి మురళీలతో కలిసి మొత్తం 20 మంది సభ్యులతో పాలకవర్గం ఏర్పాటు కానుంది.

నేడు ఆసరా సంబరాలు

గిద్దలూరు, ఫిబ్రవరి 1 : పట్టణంలోని శ్రీ పాతాళ నాగేశ్వరస్వామి దేవాలయం ఆవరణలో శుక్రవారం ఉదయం 10 గంటలకు వైఎస్ఆర్ ఆసరా 4వ విడత సంబరాలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. మెప్మా కార్యక్రమాలలో భాగంగా నిర్వహించనున్న వైఎస్ఆర్ ఆసరా 4వ విడత సంబరాలకు లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు : ఎమ్మెల్యే



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి, జంకె వెంకటరెడ్డి

మార్కాపురం రూరల్, ఫిబ్రవరి 1: గ్రామస్థాయిలో ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలను అందిస్తున్నామని ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి అన్నారు. మండలంలోని వేములకోట గ్రామంలో రైతుభరోసాకేంద్రం, విలేజ్ ఆరోగ్య కేంద్రాలను మాజీ ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాలలోనే ప్రజలకు అన్నిరకాల సేవలను అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో తోట చందన, ఎంపీపీ పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి, వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు, ఉద్యానవన శాఖ అధికారి రమేష్, గ్రామసర్పంచ్ గుంజ రాజేశ్వరి, ఎంపీటీసీ వీరయ్య పంచాయతీ సెక్రటరీ నారాయణరెడ్డి, సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

ఆసక్తికరంగా కబడ్డీ పోటీలు



క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

మార్కాపురం వన్‌టౌన్, ఫిబ్రవరి 1: స్థానిక ఓంసాయి వికాస్ విద్యానికేతన్‌లో కబడ్డీ పోటీలు ఆసక్తికరంగా జరిగాయి. పాఠశాలలో ప్రైవేట్ స్కూల్స్ ఇంటర్ స్కూల్స్ కాంపిటీషన్ పోటీలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కబడ్డీ పోటీలను బిజేయూ సభ్యులు ఎస్‌వీ.రమణ ప్రారంభించారు. మొదటి బహుమతి ఓంసాయి వికాస్ జూనియర్స్ విభాగంలో గెలుపొందారు. రెండో బహుమతి కూడా శివాజీ నగర్ ఓం సాయి వికాస్ విద్యార్థులు పొందారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పీవీ.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ చలమయ్య, ప్రైవేట్ పాఠశాలల డివిజన్ అధ్యక్షులు జి.మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుస్తుల అందజేత



దుస్తులు అందజేస్తున్న కిట్టీపార్టీ సభ్యులు

గిద్దలూరు, ఫిబ్రవరి 1 : పట్టణంలోని పీఆర్ కాలనీలోని సంజీవిని వృద్ధాశ్రమానికి వనితా కిట్టిపార్టీ సభ్యులు నిత్యవసర వస్తువులు, దుస్తులు, వంట సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో వనితా కిట్టిపార్టీ ప్రతినిధులు శ్రీదేవి, సుజాత, భాగ్యం, సరిత, కోటిరత్నం, కల్యాణి, వసంత, వృద్ధాశ్రమం నిర్వాహకులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై సుదర్శన్ బదిలీ

త్రిపురాంతకం, ఫిబ్రవరి 1: స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న బి.సుదర్శన్‌ను ఎర్రగొండపాలెం బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. గత నవంబరు 11న త్రిపురాంతకంలో విధుల్లో చేరిన సుదర్శన్‌ను రెండున్నర నెలల్లోనే బదిలీ చేశారు. కాగా పొన్నలూరులో పనిచేస్తున్న వి.సాంబశివయ్యను ఇక్కడ స్టేషనుకు ఎస్సైగా కేటాయించారు.

ఆదరించండి..అభివృద్ధి చేసి చూపిస్తా



భువనేశ్వరి ఓదార్పు యాత్రకు బ్రహ్మరథం

పామూరు, ఫిబ్రవరి 1 : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి చేపడుతున్న నిజం గెలవాలి ఓదార్పు కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని టీఎన్ఎస్వీ మాజీ జిల్లా కార్యదర్శి పోకా నాయుడుబాబు అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు వార్తను జీర్ణించుకోలేక పలువురు టీడీపీ అభిమానులు గుండెపోటుతో మృతిచెందిన విషయం తెలిసిందే. బాధిత కటుంబాలకు అండగా, ఆసరాగా నిలిచేందుకు భువనేశ్వరి ఓదార్పు యాత్ర నిర్వహిస్తున్నారు. గురువారం కందుకూరు నియోజకవర్గంలోలో భువననేశ్వరి పర్యటన సాగుతుండగా పోకా నాయుడుబాబు ఆమెను కలిసి పుష్పగుచ్ఛమిచ్చి అభినందించారు.

తహసీల్దార్ బదిలీ

ముండ్లమూరు, ఫిబ్రవరి 1 : తహసీల్దార్ ఎండీ నయూం అహమ్మద్‌ను ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పల్నాడు జిల్లాకు బదిలీ చేశారు. ముండ్లమూరుకు ఇంకా ఎవరినీ నియమించలేదు.

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, ఫిబ్రవరి 31: కనిగిరి ప్రాంత ప్ర జ లు ఆదరిస్తే కనిగిరిని అభివృద్ధి చేసి చూపిస్తానని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో గురువారం పట్టణ, మండల టీడీపీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికలు అభివృద్ధికి, అక్రమాలకు జరుగుతున్న ఎన్నికలన్నారు. టీడీపీని గెలిపిస్తే అభివృద్ధిలో కనిగిరి రాష్ట్ర స్థాయిలో ముందంజ ఉండేలా కృషి చేస్తానని డాక్టర్ ఉగ్ర పేర్కొన్నా రు. వైసీపీని గెలిపిస్తే తిరిగి రాష్ట్రంతో పాటు గ తంలో మాదిరిగా కనిగిరిలో కూడా అక్రమాలు పెచ్చురిల్లిపోతాయన్నారు. ప్రజలు ఆలోచించుకుని సరైన పాలకుడిని ఎన్నుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కనిగిరి ప్రాంత ప్రజలకు మంచి భవిష్యత్ కావాలంటే వచ్చే ఎన్ని కల్లో తనను గెలిపించాలని అభ్యర్థించారు. ప్ర తి టీడీపీ కార్యకర్త 100 ఓటర్లకు బాధ్యత తీసకుని పనిచేస్తే కనిగిరి నియోజకవర్గంలో టీడీ పీ జెండా ఎగురవేయటం సునాయాసం అవుతుందన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. అందరినీ సమన్వయంతో కలుపుకోవాలన్నారు. కనిగిరి నియోజకవర్గంలో టీడీపీ విజయం సాధిస్తే ఐదు గ్యారెంటీలకు టీడీపీ అధినేత చంద్రబాబు వాటిని నెరవేర్చేందుకు హామీ ఇవ్వటం జరిగిందన్నారు. వైసీపీ అరాచక పాలనపై టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలన్నారు. వచ్చే ఎన్నికల్లో అఖండ విజయం టీడీపీకి వచ్చేలా ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని కోరారు. బాబు ష్యూరిటీ కార్యక్రమంలో టాప్-5లో నిలిచిన బూత్ ఇన్‌చార్జిలకు ప్రోత్సాహక బహుమతులను అందచేశారు. సమావేశంలో క్లస్టర్ ఇన్‌చార్జి దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, మండల కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, రాచమల్ల శ్రీనివాసులురెడ్డి, తమ్మినేని శ్రీనివాసులు రెడ్డి, షేక్ ఫిరోజ్, ముచ్చుమూరి చెంచిరెడ్డి, గుడిపాటి ఖాదర్, బుల్లా బాలబాబు, ఐవీ నారాయణ, తెలుగు మహిళలు కరణం అరుణ, షేక్ వాజిదాబేగం, దొరసాని, నాయకులు, కార్యకర్తలు, తెలుగుమహిళ లు, శ్రేణులు పాల్గొన్నారు.



విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఉగ్ర

కార్యకర్తను పరామర్శించిన డాక్టర్ ఉగ్ర

వెలిగండ్ల, ఫిబ్రవరి 1 : వెలిగండ్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మల్లెబోయిన రామయ్య ఇటీవల కాలంలో కనిగిరిలో చంద్రబాబు తలపెట్టిన రా కదలిరా కార్యక్రమంలో తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో కాలికి త్రీవ గాయమైంది. ఇంటివద్ద ఆయన్ని టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఉగ్ర గురువారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని వారి కు టుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. టీడీపీ పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌చార్జి దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గొనా ప్రతాప్, కొండు భాస్కర్‌రెడ్డి, మీ నిగ కాశయ్య గవదకట్ల మాలకొండయ్య తిరుపతి రెడ్డి, వెంటేశ్వర్లు, ఆవుల మా లకొండారెడ్డి, కోటిరెడ్డి, సొమన్‌రాజు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పువ్వాడి

నేడు టీడీపీ జనరల్ బాడీ సమావేశం

పామూరు, ఫిబ్రవరి 1 : వైసీపీ అవినీతి అరాచక పాలనతో విసుగెత్తిన ప్రజలు రానున్న ఎన్నికల్లో చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. పువ్వాడి క్యాంప్ కార్యాలయంలో 2వ తేదీన శుక్రవారం జరిగే టీడీపీ శ్రేణుల జనరల్‌బాడీ సమావేశంపై ముఖ్య నాయకులతో చర్చించారు. సమావేశానికి మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఉగ్ర ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు చెప్పారు. టీడీపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, మండల కమిటీలు, అనుబంధ కమిటీలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, బూత్ కమిటీ కన్వీనర్లు, సోషల్ మీడియా, ఐటీడీపీ, కోఆర్డినేటర్లు, తెలుగు మహిళా కమిటీలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో టీడీపీ మండల క్లస్టర్ ఇన్‌చార్జిలు అడుసుమల్లి ప్రభాకర్‌చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, భైరెడ్డి వెంకటేశ్వర్లు, దేవరపు మాల్యాద్రిచౌదరి, బత్తుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం



కుట్టు శిక్షణకు హాజరైన మహిళలు

తాళ్లూరు, ఫిబ్రవరి 1 : మాగుంట చారిటబుల్ ట్రస్ట్, శింగర్ కంపెనీ సౌజన్యంతో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, కుమారుడు యువనాయకుడు మాగుంట రాఘవరెడ్డి సహకారంతో తాళ్లూరులో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మారం ఇంద్రసేనారెడ్డి దీనిని ప్రారంభిచారు. మహిళలను ప్రోత్సహించేందుకు మాగుంట చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కుట్టు మిషన్లు సమకూర్చారని మారం తెలిపారు. కుట్టు మిషన్‌పై శిక్షణ ఇచ్చేందుకు ఇన్‌స్ట్రక్టర్‌గా మూల శివపార్వతిని నియమించినట్లు చెప్పారు. మొదటి విడతగా 15మందికి శిక్షణ ఇచ్చి, సర్టిఫికెట్లు అందజేస్తారన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తూము శంకరరెడ్డి, ఐ.వి.సుబ్బారెడ్డి, శిక్షకులు పాల్గొన్నారు.

నూతన ఎంపీడీవోగా సీతారామయ్య

కురిచేడు, ఫిబ్రవరి 1: కురిచేడు నూతన ఎంపీడీవోగా సీతారామయ్య గురువారం విధుల్లో చేరారు. శావల్యాపురం ఎంపీడీవోగా పనిచేస్తున్న సీతారామయ్య ఎన్నికల బదిలీలలో భాగంగా కురిచేడు మండలానికి వ చ్చారు. ఎన్నికల విధులు సజావుగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

టీడీపీ విజయానికి ఐక్యంగా కృషి చేయాలి



సమావేశానికి హాజరైన టీడీపీ నాయకులు

దొనకొండ, ఫిబ్రవరి 1 : మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల్లో ఐక్యంగా కృషి చేసి టీడీపీని గెలిపించాలని మండల అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వరరావు పిలుపునిచ్చారు. పార్టీ కార్యాలయంలో టీడీపీ బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌చార్జిలకు గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకోటేశ్వరరావు మాట్లాడుతూ వైసీపీ అరాచకాలను ప్రజలకు వివరించి, చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించి ఎన్నికల్లో టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి గెలుపునకు బాధ్యతగా కృషి చేయాలన్నారు. దొనకొండలో టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధే తప్ప జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. కార్యక్రమంలో నాయకులు మోడి వెంకటేశ్వర్లు, విప్పర్ల లక్ష్మీరావు, యగ్గొని యల్లారెడ్డి, యరగొర్ల బసవయ్య, సుబ్బారావు పలు గ్రామాల శ్రేణులు పాల్గొన్నారు.

కనిగిరి సీఐ, ఎస్ఐల బదిలీ..!

సీఐ బాధ్యతల స్వీకరణ

కనిగిరి, ఫిబ్రవరి 1 : ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం చేపట్టిన అధికారుల బదిలీల్లో భాగంగా రెండు రోజుల తేడాతో కనిగి రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్, సబ్‌ఇన్‌స్పెక్టర్‌లను బదిలీ చేస్తూ పోలీసు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అందులో భాగంగా కనిగిరి ఎస్‌గా పనిచేస్తున్న మాధవరావును కొనకనమిట్ల మండలానికి బదిలీ చేయగా, ఆయన స్థానంలో ఒంగోలు వీఆర్‌లో ఉన్న టీ త్యాగరాజును కనిగిరికి బదిలీ చేయడంతో పాటు, పామూరు, పీసీపల్లి ఎస్‌లను కూడా బదిలీ చేశారు. కనిగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా వి ధులు నిర్వహిస్తున్న శివరామకృష్ణారెడ్డి అద్దంకి రూరల్‌కు బదిలీ కాగా, ఆయన స్థానంలో దాసరి వెంకటేశ్వరరావును కనిగిరి సీఐగా బదిలీ చేశారు. ఈ మేరకు గురువారం ఆయన కనిగిరి సీఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. గత ఎన్నికల సందర్భంగా కేసులు నమోదైన, రౌడీషీటర్లుగా ఉన్న వారిపై నిఘా ఉంచుతామన్నారు. అదేవిధంగా కనిగిరిలో ప్రధానంగా నెలకొన్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈవ్ టీజింగ్, అల్లర్లుకు వంటి వాటికి పాల్పడినా, ప్రోత్సహించినా వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎస్ఐగా సైదు బాబు నియామకం

పామూరు : పామూరు ఎస్ఐగా సైదు బా బు నియమితులయ్యారు. ఆయన దొనకొండ ఎస్ఐగా పని చేస్తూ ఎన్నికల బదిలీల్లో భా గంగా ఇక్కడకు బదిలీ అయ్యారు. గతంలో ఎస్ఐగా సేవలు అందించిన కే సురేష్ సీఐగా ఉద్యోగోన్నతిపై మాచర్లకు బదిలి అయ్యారు. ఎస్ఐ సైదుబాబు రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరించనున్నట్లు సిబ్బంది తెలిపారు.

ఎస్ఐ బదిలీ

ముండ్లమూరు : ఎస్ఐగా పని చేస్తున్న యూ వెంకట కృష్ణయ్య చీమకుర్తికి బదిలీ చేస్తూ ఎస్పీ ఉత్తర్వులు పంపారు. కొండెపి ఎస్ఐ నాగరాజు ఇక్కడకు వస్తున్నారు.

టీడీపీతోనే బీసీలకు రాజ్యాధికారం

పీసీపల్లి, ఫిబ్రవరి 1 : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాతే బీసీలకు రాజ్యాధికారం సాకారమైందని తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ బీసీ సెల్ కార్యదర్శి కొమటిగుంట్ల వీరయ్య అన్నారు. మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాలతో మండలంలోని నేరేడుపల్లిలో గురువారం పార్టీ ఆధ్వర్యంలో జయహో బీసీ సదస్సును నిర్వహించారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలోనే బీసీల అభ్యున్నతి జరిగిందన్నారు. బడుగుల అభ్యున్నతి కోసం ఎన్టీఆర్ రూ.2కే కిలో బియ్యాన్ని ఇచ్చారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆదరణ పథకం ద్వారా పరికరాలు ఇచ్చి ఉపాధి కల్పనతో ఆర్థిక ఎదుగుదలకు తోడ్పడ్డారన్నారు. నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు కసుకుర్తి మౌలాలి మాట్లాడుతూ వైసీపీ వచ్చాక బీసీల అభివృద్ధి లేకుండా అన్నిరంగాల్లో అణగదొక్కారన్నారు. బీసీలపై దాడులు చేసి వారిపై అక్రమ కేసులు బనాయించిన ఘనత వైసీపీకే దక్కిందని ఆయన ఎద్దేవా చేశారు. అన్ని రంగాల్లో బీసీలు మ రింత అభివృద్ధి సాధించాలంటే వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబును, కనిగిరి ఎమ్మెల్యేగా ఉగ్రను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సభలో మండల పార్టీ అధ్యక్షుడు వేమూరి రామయ్య, బీసీసెల్ మండల అధ్యక్షుడు ముప్పూరి పెద బ్రహ్మయ్య, గ్రామసర్పంచ్ పల్లా మల్లికార్జున, మాజీ సర్పంచ్ మారిల్ల మాలకొండయ్య, బీసీ సెల్ నాయకుడు చెన్నుబోయిన మాలకొండయ్య, పాలూరి సత్యం, కసిరెడ్డి ఓబుల్‌రెడ్డి, గుదేవారిపాలెం సర్పంచ్ కనపర్తి శాంసన్, తిరుపాలు, రత్తయ్యయాదవ్, మాచర్లు, చాగంరెడ్డి మాలకొండయ్య, హజరత్, మూలె వెంకటేశ్వర రెడ్డి, బీసీసెల్ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



మాట్లాడుతున్న మౌలాలి

ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి

ముండ్లమూరు, ఫిబ్రవరి 1 : సచివాలయాల పరిధిలో పని చేస్తున్న ఏఎన్ఎంల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మండల ఏఎన్ఎంలు గురువారం ఎంపీడీవో బీ శంకరరావుకు వినతిపత్రం అందజేశారు. ఆర్‌సీహెచ్ ఆన్‌లైన్ వరకు నిలిపివేత సంబంధిత అలవెన్స్ సచివాలయం గ్రేడ్-3 హెల్త్ సెక్రటరీలకు ఎంపీహెచ్ఏ ఫిమేల్ ప్రమోషన్ కల్పించాలని, 2019 నుంచి నిర్వహిస్తున్నటువంటి ఆర్‌సీహెచ్ ఆన్‌లైన్ అలవెన్స్ ఇప్పటి వరకు రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు. కార్యక్రమంలో విజయమ్మ, ప్రియదర్శిని పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబుల పంపిణీ

పామూరు, ఫిబ్రవరి 1 : ప్రభుత్వం 8వ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉచిత ట్యాబులు అందించడం శుభపరిణామమని విద్యా కమిటీ చైర్మన్ ఓగూరి తులసీ అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8 వ తరగతికి చెందిన 186 మంది విద్యార్థులకు గురువారం ఉచితంగా ట్యాబులను అందచేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం, ఎం.రామస్వామి, మత్స్యకారుల సంక్షేమ సం ఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓగూరి ఏడుకొండలు, ఉపాధ్యాయులు వేణుగోపాలరావు, భోగేశ్వరరావు, సుధాకర్ పాల్గొన్నారు.

4న మస్తానయ్య వర్ధంతి

పామూరు, ఫిబ్రవరి 1 : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మత సామరస్యవాది నీరుకట్టు మస్తానయ్య వర్ధంతి కార్యక్రమం 4వ తేదీ ఆదివారం సీపీఐ కార్యాలయంలో జరుగుతుందని మండల కార్యదర్శి పి ప్రభాకర్ తెలిపారు. జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు హాజరు కావాలని కోరారు.

13 మంది ఉపాధి సిబ్బందిపై సస్పెన్షన్ ఎత్తివేత

ముండ్లమూరు, ఫిబ్రవరి 1 : మండలంలోని ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న సిబ్బందిపై విధించిన సెస్పన్షన్‌ను ఎత్తి వేస్తూ తిరిగి వివిధ స్థానాల్లో పోస్టింగ్‌లు కల్పించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు డ్వామా పీడీ గురువారం ఉత్తర్వులు పంపారు. గత ఏడాది ఆగస్టు 31వ తేదీన ఏపీవో కే చినకొండయ్యతో పాటు ఈసీ వెంకట ఈశ్వరిదేవి, ఐదుగురు టెక్నికల్ అసిస్టెంట్‌లు, నలుగురు ఫీల్డ్ అసిస్టెంట్‌లపై సస్పెన్షన్ విధించారు. ఐదు నెలల తరువాత ఏపీవో కొండయ్యపై సస్పెన్షన్ ఎత్తివేసి తర్లుపాడు మండలానికి ఏపీవోగాను, ఈసీ డీ వెంకట ఈశ్వరిదేవిని కొనకనమిట్లకు, టెక్నికల్ అసిస్టెంట్‌లు సుధాకర్‌కు గిద్దలూరు, అశోక్ మార్కాపురం, మాలకొండారెడ్డికి కొండేపి, నాగేశ్వరరావుకు దొనకొండ, రూతమ్మకు మర్రిపూడి, బీటీ నాగరాజుకు తాళ్లూరు మండలాలకు కేటాయించారు. పసుపుగల్లు ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, ముండ్లమూరు ఫీల్డ్ అసిస్టెంట్ జీ శివ పార్వతి, కెల్లంపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ ఇమ్మానియేలు, ఈదర ఫీల్డ్ అసిస్టెంట్ అడపాల నాగలక్ష్మిల పై సస్పెన్షన్ ఎత్తివేసినట్లు డ్వామా పీడీ సీనారెడ్డి ఉత్తర్వులు పంపారు. వీరు వెంటనే ఆయా స్థానాల్లో విధుల్లో చేరాలని కోరారు.

ప్రజా ఉద్యమాలకు సహకరించండి

పామూరు, ఫిబ్రవరి 1 : ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజల తరుఫున పోరాడుతున్న సీపీఎం ఉద్యమాల బలోపేతానికి విరాళాలు అందించి ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ విజ్ఞప్తి చేశారు. ఇంటింటికీ సీపీఎం కార్యక్రమంలో భాగంగా పామూరు మేజర్ పంచాయతీ పరిధిలోని డీ వీపాలెంలో విరాళాల సేకరణ కార్యక్రమం గురువారం ప్రారంభించారు. సీ పీ ఎం రాష్ట్ర కమిటీలో భాగంగా తేదీ 1 నుంచి 15 వరకు సీపీఎం ప్రజానిధి సే కరణ కార్యక్రమం చేపడుతున్నట్లు హనీఫ్ తెలిపారు.

మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యం



మాట్లాడుతున్న జడ్పీ చైర్ పర్సన్ వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి

జడ్పీ చైర్ పర్సన్ వెంకాయమ్మ

దొనకొండ, ఫిబ్రవరి 1 : గ్రామాల్లోని మహిళలకు ఎన్నో రకాల సంక్షేమ పథకాలను అందిస్తూ మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. స్థానిక సచివాలయం ఆవరణలో మండలంలోని డ్వాక్రా మహిళలకు ఆసరా పథకం కింద విడుదలైన చెక్కులను గురువారం పంపిణీ చేశారు. ముందుగా వైఎస్సార్, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వసంతరావునాయక్ అధ్యక్షతన నిర్వహించిన సభలో వెంకాయమ్మ మాట్లాడారు. 2004 నుంచి దొనకొండ మండల ప్రజలు బూచేపల్లి కుటుంబాన్ని ఆదరిస్తున్నారని అదే స్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో తమ కుమారుడు శివప్రసాద్‌రెడ్డిని మంచి మె జార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 20ఏళ్ల దర్శి నియోజకవర్గాన్ని కనిపెట్టుకొని ఎమ్మెల్యేగా ఉన్నా లేకున్నా ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, అమ్మ జడ్పీ చైర్ పర్సన్ అయిన తర్వాత మండలంలోని పలు పంచాయతీలకు మంచినీటి అవసరాల నిమిత్తం కోటిన్నర రూపాయలు మంజూరు చేశారన్నారు. ఎంపీపీ ఉషామురళి విజ్ఞప్తి మేరకు తాను ఎమ్మెల్యే అయి గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పిస్తామని ప్రభుత్వ నిధులు ఆలశ్యమైతే ట్రస్టు ద్వారా ప్రతి గ్రామానికి నీటి సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం 623 పొదుపు గ్రూపుల మహిళలకు మంజూరైన ఆసరా నగదు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బూచేపల్లి నందిని, పీడీ టి వసుంధరా, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, వైకేపీ ఏ పీఎం వెంకటేశ్వరరావు, సర్పంచ్‌కొంగలేటి గ్రేస్‌రత్నకుమారి, దేవానంద్, మండల వైసీపీ మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి, బీఎస్ రాజు, తమ్మనేని సుబ్బారెడ్డి, గొంగటి పోలిరెడ్డి, ఐలూరి శ్రీనివాసరెడ్డి, పఠాన్‌ఇమ్రాన్‌ఖాన్, ముజాహిద్, పలు గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు, పొ దుపు గ్రూపులకు చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పార్టీ ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టి తొలిసారిగా దొనకొండ విచ్చేసిన సందర్భంగా వైసీపీ మండల మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా బ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అడ్డరోడ్డులోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



బాపట్ల జిల్లా వార్తలు

5

శుక్రవారం 2 ఫిబ్రవరి 2024



బాపట్ల జిల్లా పర్యటనకు వచ్చిన సీఎం జగన్మోహనరెడ్డికి మిచౌంగ్ తుఫాన్ మిగిల్చిన నష్టాన్ని ఫొటోల ద్వారా వివరిస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా(ఫైల్ ఫొటో)

జగనన్న హామీ.. హుళక్కే!

- అన్నదాతలకు ఇంకా అందని మిచౌంగ్ తుఫాన్ పరిహారం
- సంక్రాంతిలోపే ఇస్తామన్న సీఎం మాటలు నీటిమూటలే
- ఇన్‌పుట్ సబ్సిడీ కోసం రైతుల ఎదురుచూపులు
- పంట నష్టం నివేదికల్లోనూ భారీగా కోత

బాపట్ల, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): మిచౌంగ్ తుఫాన్ ఉమ్మడి గుంటూరు జిల్లావ్యాప్తంగా ఉన్న రైతుల్ని అతలాకుతలం చేసి ఇప్పటికే నెలలు గడచిపోయింది. గతేడాది డిసెంబరు మొదటి వారంలో విరుచుకుపడిన తుఫాన్ ధాటికి అన్నదాతలు చిగురుటాకులా వణికిపోయారు. విపత్తు సృష్టించిన నష్టానికి ప్రభుత్వ నిర్లక్ష్యం కూడా తోడవడంతో నష్టం తీవ్రత భారీగా పెరగడంతో అన్నదాత గుండె చెరువైంది. తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను పరామర్శించడానికి గతేడాది డిసెంబరు 8న సీఎం జగన్మోహనరెడ్డి జిల్లా పరిధిలోని కర్లపాలెం మండలం బుద్దాం, పాతనందాయపాలేనికి వచ్చారు. అక్కడ దెబ్బతిన్న వరిపైరును పరిశీలించడంతో పాటు రైతులనుద్దేశించి మాట్లాడారు. సంక్రాంతి పండగలోపే నష్టపోయిన అన్నదాతలందరికీ పరిహారం జమచేస్తామని గొప్పగా ప్రకటించారు. పండగ వచ్చి పోయింది.. కానీ రైతాంగం ఖాతాల్లో డబ్బులు మాత్రం జమ అవ్వలేదు.

నివేదికలతో సరి...

మిచౌంగ్ తుఫాన్‌తో నష్టపోయిన పంటల వివరాలతో నివేదికను గతేడాది డిసెంబరు చివరికి వ్యవసాయశాఖ ప్రభుత్వానికి నివేదించింది. ఉద్యాన పంటలతో కలిపి జిల్లావ్యాప్తంగా మొత్తం 63,301 హెక్టార్లలో పంటకు మిచౌంగ్ తుఫాన్ వల్ల నష్టం వాటిల్లిందని, 92,220 మంది రైతులకు పరిహారం అందించాల్సి ఉంటుందని తెలిపింది. ఈ జాబితా ప్రభుత్వానికి పంపించి కూడా రెండు వారాలు దాటింది. పైగా అన్నదాతలకు సంక్రాంతిలోపే డబ్బులు ఖాతాల్లో జమ అవుతాయని కూడా చెప్పారు.

నష్టం నివేదికల్లోనూ భారీగా కోత..

మిచౌంగ్ తుఫాన్ విరుచుకుపడినప్పుడు వ్యవసాయశాఖ రూపొందించిన ప్రాథమిక నివేదికల ప్రకారం బాపట్ల జిల్లాలో 93,244 హెక్టార్లకు నష్టం వాటిల్లినట్లు తేల్చారు. ఇదే పల్నాడు జిల్లాకు వచ్చేసరికి ఇది 9,370 ఎకరాలుగా తేల్చారు. ఇక గుంటూరు జిల్లాకు 1,04,790 ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లినట్లు అప్పట్లో ప్రాథమికంగా వ్యవసాయశాఖ నిర్ధారణకు వచ్చింది. నష్టం వివరాలను సోషల్ ఆడిట్ కోసం ఆయా రైతుభరోసా కేంద్రాల్లో ఉంచినప్పుడు బాపట్ల జిల్లాలో సంఖ్య 78,173 హెక్టార్లకు తగ్గిపోగా చివరికి ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో అది కాస్తా 63,301 హెక్టార్లకే పరిమితమైంది. ఇక పల్నాడు, గుంటూరు జిల్లాల్లో కూడా తుది జాబితాలో 50 శాతం విస్తీర్ణానికే చోటు దక్కింది.

ఉదారంగా ఆదుకుంటాం..

సీఎం జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు నష్టపోయిన రైతాంగాన్ని ఉదారంగా ఆదుకుంటామనే మాటలు చెప్పారు. నష్టం నివేదికల్లో ఎక్కడా ఉదారత కనబడకపోగా అడ్డగోలుగా దెబ్బతిన్న విస్తీర్ణం తగ్గించడానికే ప్రయత్నించారు. ప్రాథమిక నివేదికలకు, తుది జాబితాకు పొంతన లేకపోవడమే దీనికి నిదర్శనం. పైగా సోషల్ ఆడిట్ పేరుతో తొలుత రూపొందించిన పంటనష్టం జాబితా వివరాలను ఆయా రైతుభరోసా కేంద్రాల్లో ప్రదర్శనకు ఉంచారు. విచిత్రంగా తుది నివేదికలో సోషల్ ఆడిట్‌లో ఉంచిన జాబితా కూడా తగ్గిపోయింది.

ఇచ్చే కాస్తా ఎప్పుడిస్తారు..

దాదాపు ఉమ్మడి గుంటూరు జిల్లావ్యాప్తంగా రూ.500 కోట్ల నష్టాన్ని అన్నదాతలకు మిగిల్చిందని అప్పట్లో అంచనా వేశారు. ఒక్క బాపట్ల జిల్లాలోనే ఈ నష్టం రూ.400 కోట్ల వరకు ఉంటుందని లెక్కకట్టారు. తీరా తుది జాబితాకు వచ్చేసరికి ఒక్క బాపట్ల జిల్లాలో రూ.101.40 కోట్ల నష్టమే జరిగినట్లు ప్రభుత్వానికి నివేదించడంతో అవాక్కవడం రైతాంగం వంతైంది. ఇచ్చే ఆ కాస్తా సాయంపై కూడా ప్రభుత్వం పిల్లిమొగ్గలు వేయడాన్ని అన్నదాతలు తప్పుబడుతున్నారు. సంక్రాంతికి పరిహారం అందిస్తామని జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి చెప్పిన మాటలకే ఇప్పటివరకు మోక్షం కలగలేదని రైతులు వాపోతున్నారు.

పరిహారం అందించడంలో కూడా రాజకీయమా..

వాస్తవానికి సంక్రాంతికి పరిహారం రైతుల ఖాతాల్లో జమ చేయకుండా ఉండడంపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. సమీప దూరంలో ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున ఫిబ్రవరి చివరి వరకు కాలయాపన చేసి అప్పుడు అన్నదాతల ఖాతాల్లో ఇన్‌పుట్ సబ్సిడీ జమ చేస్తే రాజకీయంగా తమకు ఉపయోగం ఉంటుందనే ఆలోచనలో పాలకపార్టీ ఉన్నట్లు తెలుస్తోంది. దీనిని బలపర్చే విధంగానే పరిహారం విషయంలో వ్యవసాయశాఖ సమాధానం ఉంటోంది. నివేదికలను ప్రభుత్వానికి సమర్పించడంతో తమ పని అయిపోయిందని పరిహారం అందించే విషయంలో ప్రస్తుతానికి కదలికలేమి కనబడడం లేదని యంత్రాంగం సమాధానమివ్వడం పలు అనుమానాలకు తావిస్తోంది.

తాజాగా విడుదలైన ఓటర్ల తుది జాబితాలో అక్రమాలు, అవకతవకలు యథాతథంగా కొనసాగుతూనే వున్నాయి. అధికార పార్టీ నేతల ఒత్తిళ్లా? అధికారుల నిర్లక్ష్యమా? అధికార పార్టీ సేవలో తరిస్తున్న అధికారుల అనైతిక వైఖరా? కారణం ఏదన్నా.. తుది ఓటర్ల జాబితాలో కూడా తప్పుల తడకగానే విడుదల అయింది. ఓటర్ల జాబితాపై వెల్లువెత్తిన ఫిర్యాదుల్లో ఒకటి అరా ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని వాటిని మాత్రమే సరిచేసిన అధికారులు మిగిలినవాటిని అలానే వదిలేశారు. గుంటూరు నగరంలో కొత్త, పాత డోర్ నెంబర్లతో విడుదలైన ఓట్ల జాబితాలో నెలకొన్న గందరగోళం తుది జాబితాలో కూడా యథాతథంగా కొనసాగింది. కొత్త డోర్ నెంబర్లతో జాబితాను రూపొందించి, అక్రమాలను అరికట్టాలన్న ప్రతిపక్ష పార్టీల వేడుకోళ్లను పక్కనపెట్టి పాత, కొత్త డోర్ నెంబర్లతోనే తుది జాబితాను విడుదల చేసి అధికారులు చేతులు దులుపుకొన్నారు.



ఓటర్ల జాబితాలో కనిపిస్తున్న డబుల్ ఎంట్రీలు



ఓటర్ల జాబితాలో ప్రత్యక్షమైన మృతుల ఓట్లు

ఆ ఓట్లకు.. మళ్లీ చోటు!

- ఓటర్ల తుది జాబితాలో తప్పులు యథాతథం
- మళ్లీ ప్రత్యక్షమైన డబుల్ ఎంట్రీలు
- ఆందోళన కలిగిస్తున్న మృతుల ఓట్లు
- పాత, కొత్త డోర్ నెంబర్లతో గందరగోళంగా జాబితా
- సరిచేయకుండా చేతులు దులుపుకున్న అధికారులు
- గుంటూరు ఓటర్ల తనిఖీలో వలంటీర్ల హడావుడి

గుంటూరు, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని బూత్ నెంబరు పరిధిలో షేక్ గౌసియా బేగం పేరుతో, సయ్యద్ నబీ పేరుతో రెండేసి ఓట్లు వున్నాయి. ఇలా ఒకే పేరుతో వున్న రెండేసి ఓట్లపై గతంలోనే టీడీపీ నాయకులు ఫిర్యాదులు చేశారు. కానీ అధికారులు మాత్రం వాటిని పట్టించుకోలేదు. దీంతో అవి తుది జాబితాలో తిరిగి ప్రత్యక్షమయ్యాయి. కోబాల్ట్‌పేటకు చెందిన దాసరి జయమ్మ కొన్నాళ్ల క్రితం చనిపోయింది. ఆమె ఓటు ముసాయిదా జాబితాలో వచ్చింది. దానిపై నియోజకవర్గ ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు. కానీ తుది జాబితాలో ఆ పేరు యథాతథంగా వచ్చింది. ఇలా ఒకటి కాదు.. రెండు కాదు.. ఒక్కో నియోజకవర్గంలో చనిపోయినవారి పేరుతో కొనసాగుతున్న ఓట్లు వేలల్లో వున్నాయి.

గుంటూరు 'పశ్చిమ' టార్గెట్..

తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా వున్న గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని అధికారపార్టీ టార్గెట్ చేసింది. ఆ నియోజకవర్గంలో ఎలాగైనా గెలవాలనే లక్ష్యంతో ఏడాది కాలంగా చేయని అక్రమాలు లేవు. ఒకే డోరు నెంబరుతో వందల ఓట్లను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఓటర్ల జాబితాపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. వైసీపీ అనుకూలుర ఓట్లు పెద్దసంఖ్యలో చేర్పించారని, ఒకరి పేరుతోనే రెండూ అంతకంటే ఎక్కువ ఓట్లు వున్నాయని, మృతుల ఓట్లు భారీసంఖ్యలో ఉన్నాయని ఫిర్యాదులు అందాయి. దీనికి తోడు పాత, కొత్త డోర్ నెంబర్లతో ఓటర్ల జాబితా తప్పుల తడకగా వుందని అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లారు. కానీ అధికారులు ఒకటి రెండు ముఖ్యమైన ఫిర్యాదులను పరిష్కరించి వదిలేశారు. ఇప్పటికీ ఆ నియోజకవర్గం పరిదిలో డబుల్ ఓట్లు, మృతుల ఓట్లు లెక్కకు మించి వున్నాయి. ఒక్కో పోలింగ్ బూత్ పరిధిలో 10 నుంచి 15 వరకూ మృతుల ఓట్లు, డబుల్ ఎంట్రీలు వున్నట్లు వెలుగులోకి వస్తోంది. మొత్తంగా నియోజకవర్గం పరిధిలో 282 బూతుల్లో దాదాపు 5 వేల వరకూ మృతుల, డబుల్ ఎంట్రీ ఓట్లు వుంటాయని ప్రతిపక్ష పార్టీలు అంచనా వేస్తున్నాయి. వాటిపై కసరత్తు చేస్తున్నాయి.

మృతుల ఓట్ల తొలగింపు సవాలు...


గుంటూరు తూర్పు నియోజకవర్గంలో మృతుల ఓట్ల తొలగింపు సవాలుగా మారింది. మృతుల ఓట్లను తొలగించాలని నియోజకవర్గ అధికారులకు ఫిర్యాదు చేసిన పలువురు నేతలు చివరకు జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి కూడా సమస్యను తీసుకెళ్లారు. అయినప్పటికీ ఇటీవల విడుదలైన తుది జాబితాలో మృతుల ఓట్లు దర్శనమిచ్చాయి. తాజా లెక్కల ప్రకారం 3 వేల వరకూ మృతుల ఓట్లు ఉన్నట్లు అంచనాకి వచ్చారు. మొత్తంగా జిల్లాలో 10వేలకు పైగా మృతుల ఓట్లు వున్నాయని, అవి యథాతథంగా తుదిజాబితాలో కూడా కనిపిస్తున్నాయని ప్రతిపక్షాల నేతలు ఆరోపిస్తున్నారు. ఈ ఓట్లతో అధికారపార్టీ దొంగ ఓట్ల కుట్రలను కొనసాగిస్తుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.

వలంటీర్ల హడావుడి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వలంటీర్ల హడావుడి కనిపిస్తోంది. ఓటర్ల జాబితా, ఎన్నికల అంశాల్లో వలంటీర్ల జోక్యం ఉండరాదని కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలు ఆదేశించినా ప్రభుత్వం, అధికారపార్టీ వాటిని ఏమాత్రం పట్టించుకోవడం లేదు. వలంటీర్లను ఇంటింటికీ తిప్పి ఓటరు వెరిఫికేషన్, ఓటు నమోదు, తదితర పనులకు వారినే వినియోగిస్తున్న ఘటనలు అనేకం కనిపిస్తున్నాయి.

షెల్టర్ లెస్ చిరునామాతోనూ ఓటర్లు

గుంటూరు, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): జిల్లాలో షెల్టర్ లెస్(నివాస రహిత) డోర్ నెంబరుతోనూ ఓటర్ల చేర్పులు జరిగాయి. ఇవి ఎస్ఎస్ఆర్ - 2024లో భాగంగా జరిగాయా... గత కొన్నేళ్ల క్రితమే నమోదయ్యాయా అన్న దానిపై స్పష్టత లేదు. బీఎల్‌వోలు కేవలం డోర్ టూ డోర్ పరిశీలన మాత్రమే జరిపి ఎవరికైనా ఓటుహక్కు లేకపోతే వారితో ఫారం-6 పెట్టించారు. అంతే తప్పా నివాసం లేకుండా ఉన్న వారి జోలికి అసలు పోలేదు. అయినప్పటికీ పలు పోలింగ్ బూత్‌లలో ఓటర్ల ఇంటి నెంబరు వద్ద షెల్టర్ లెస్ అని పొందుపరిచారు. వీటిపై ప్రతిపక్ష పార్టీలు సందేహాలు వ్యక్తం చేస్తున్నాయి.



Name : UPPARAPALLI SRINIVASA REDDY
Fathers Name : UPPARAPALLI VENKATESWARA REDDY
House Number : SHELTER LESS
Age : 47 Gender : Male
Photo Available

షెల్టర్ లెస్ డోర్ నెంబరుతో ఓటరు

షెల్టర్‌లెస్ వారికి కూడా ఓటుహక్కు కల్పించే నిబంధన ఉన్నది. అయితే ఎక్కడైతే వారికి ఓటుహక్కు కల్పించారో ఆ పరిసరాల్లో సంబంధిత ఓటర్లు ఉంటున్నారా, లేదా అనేది బీఎల్‌వోలు క్షుణ్ణంగా పరిశీలన చేయాల్సి ఉన్నది. నివాసరహిత ఓటర్లు పొట్టకూటి కోసం వేరే ప్రాంతాలకు వెళ్లిపోతుంటారు. అలాంటప్పుడు స్థానికంగా ఉండకపోతే వారి ఓటుని ఫారం-7 పెట్టి తొలగించాలి. ఆ దిశగా ఎలాంటి చర్యలు ఈ దఫా ఎస్ఎస్ఆర్‌లో చేపట్టలేదు. ఇప్పుడు తుది ఓటర్ల జాబితాని విడుదల చేసిన తర్వాత కొంతమంది ఓటర్ల ఇంటి నెంబర్ల వద్ద షెల్టర్ లెస్ అని పేర్కొన్నారు. దీని వలన ఆయా ఓటరు ఎక్కడున్నారనే దానిని తెలుసుకోవడం కూడా కష్టమే.

కాగా 18 ఏళ్ల వయస్సు దాటి గతంలో ఓటు హక్కు పొందలేక గత ఎస్ఎస్ఆర్‌లో దరఖాస్తు చేసుకొన్న వారికి ఈఆర్‌వోలు ఓటుహక్కు కల్పించలేదు. అదేమంటే ఇప్పటివరకు ఎందుకు ఓటరుగా నమోదు కాలేదో తమకు లిఖిత పూర్వకంగా ఇవ్వాలని, దానినే తాము ఈసీకి పంపుతామన్నారు. అలా అండర్‌టేకింగ్ ఇచ్చిన వారికి కూడా ఓటుహక్కుని ఈఆర్‌వోలు జిల్లాలో పలుచోట్ల కల్పించలేదు.

ఓటు.. డిలీట్!

- ఎన్నో ఏళ్లుగా ఉన్న ఓటు తొలగింపు
- ఒకే కుటుంబంలో ఓట్లన్నీ తీసేసి...
- గ్రామంలో నివాసం ఉన్నా ఓటు లేనట్టేనట
- ముగ్గురున్న కుటుంబంలోకి మరో కొత్త ఓటు
- ఎవరిదోకూడా తెలియని విచిత్రం

తెనాలి, ఫిబ్రవరి1 (ఆంధ్రజ్యోతి): బతికున్నవారి ఓట్లు మరణించినట్టు, చనిపోయినవారి ఓట్లు ఉన్నట్లు అనేక చిత్రాలకు చిట్టాగా మారిన మన ఓటర్ల జాబితాలో మరికొన్ని వి'సి'త్రాలు' కనిపిస్తున్నాయి. ఎన్నో ఏళ్లుగా ఓటున్న కుటుంబాలకు కుటుంబాల ఓట్లు ఏ కారణం లేకుండానే డిలీట్ కొట్టేయటం ఒక విచిత్రమైతే, అసలు ఎవరో తెలియని ఓట్లు కొన్ని కుటుంబాల జాబితాలో కలిపేయటం మరో గందరగోళానికి తెరతీస్తోంది.

తెనాలి నియోజకవర్గంలో పెదరావూరు గ్రామంలో నివాసముంటున్న కందేపు హరిప్రసాదరావు, పద్మలత దంపతులు, వారి పిల్లల ఓట్లు కొత్త జాబితాలో కనిపిస్తున్నా, వాటిపై డిలీట్ అని కొట్టి ఉన్నాయి. ఇదే తరహాలో ఇదే గ్రామంలో మరికొన్ని కుటుంబాల ఓట్లుకూడా డిలీట్ చేయటం ఓటర్లను ఆందోళనకు గురిచేస్తోంది. ఒకే ఓటు ఉండటం, వారుకూడా అదే గ్రామంలో ఎన్నో దశాబ్దాలుగా నివాసం ఉంటున్నా వారి ఓటు తొలగింపు కింద డిలీట్ చేయటంపై గందరగోళం నెలకొంది. తెనాలి నియోజకవర్గంలోని పెదరావూరు, సంగంజాగర్లమూడి, అంగలకుదురు, కొలకలూరు, నందివెలుగు, తెనాలి పట్టణంలోని కొన్ని వార్డుల్లో ఓటర్ల పరిస్థితి ఇదే విధంగా ఉంది. ఒక్కో గ్రామంలో కనీసం ఒకటి, రెండు కుటుంబాల ఓట్లు డిలీట్ జాబితాలోకి వెళ్లటం వారిని ఆందోళనకు గురిచేస్తోంది. కొన్నయితే గత సవరణ జాబితా ఓటర్ల లిస్ట్‌లోకూడా సక్రమంగా ఉంటే, ఈసారి జాబితాలో డిలీట్ అని రావటం వంటి విచిత్రాలు కూడా ఉన్నాయని ఓటర్లు చెబుతున్నారు.

తెనాలి పట్టణంలోని 23వ వార్డులో నాగూర్ నివాసం ఉంటున్న ఇంటి నంబర్ కింద వారి కుటుంబంలోని ముగ్గురు ఓట్లే ఉంటున్నాయి. అయితే ఈసారి వారి ఇంటిలో నివాసం ఉంటున్నట్టు అదే ఇంటి నంబర్‌తో రమేష్ దాస్ అనే ఓటు కొత్తగా వచ్చి చేరింది. అయితే గత మూడు సవరణలకు ముందే నాగూర్ దానిని గుర్తించి బీఎల్‌ఓలకు, రెవెన్యూ అధికారులకు వివరించినా, పలుసార్లు రాతపూర్వకంగా అందించినా ఈసారీ ఆ పేరును తొలగించలేదు. ఒకవేళ దానిని తొలగించకపోతే, రేపటి పోలింగ్ రోజున అదే ఓటు దొంగ ఓటు కింద పడే ప్రమాదం ఉందనే అనుమానాన్ని అతను వ్యక్తం చేస్తున్నారు.



తెనాలి నియోజకవర్గం పెదరావూరులో ఒకే కుటుంబంలోని ఐదు ఓట్లు డిలీట్ చేసిన చిత్రం



గ్రామంలోనే నివాసం ఉన్న కందేపు హరిప్రసాదరావు, పద్మలత దంపతుల ఓట్లు డిలీట్ చేసిన చిత్రం

టీడీపీలోకి.. రాయలు రాక

- నరసరావుపేట పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి ఎంపీ లావు
- త్వరలో తెలుగుదేశంలో చేరనున్న శ్రీకృష్ణదేవరాయలు
- లావుతో పాటు పలువురు వైసీపీ నేతలు టీడీపీలోకి...



నరసరావుపేట, ఫిబ్రవరి 1: నరసరావుపేట పార్లమెంట్ నుంచి సిట్టింగ్ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మరోసారి ఎన్నికల బరిలో దిగుతున్నారు. అయితే ఈ సారి తెలుగుదేశం పార్టీ నుంచి ఆయన పోటీ చేయనున్నారు. టీడీపీ అభ్యర్థిగా లావు పేరును ఆ పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. ఇటీవలే ఆయన వైసీపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. త్వరలోనే ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తెలుగుదేశం పార్టీలో చేరనున్నారు. 6వ తేదీ తర్వాత పార్టీలో చేరతారని ఆయన ముఖ్య అనుచరులు తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. లావుతో పాటు వైసీపీలోని కొందరు ముఖ్య నేతలు టీడీపీలో చేరతారన్న ప్రచారం జరుగుతోంది. కొందరు జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మునిసిపల్ కౌన్సిలర్లు, పలువురు ముఖ్య నేతలు చేరనున్నట్లు సమాచారం. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి కూడా లావుతో కలసి టీడీపీలో చేరతారని విస్తృత ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే నారా లోకేశ్‌ను మక్కెన కలసినట్లు సమాచారం.

నరసరావుపేట పార్లమెంట్‌కు గత ఎన్నికల్లో లావు శ్రీకృష్ణ దేవరాయలు వైసీపీ అభ్యర్థిగా పోటీచేసి రాయపాటి సాంబశివరావుపై 1,53,978 ఓట్ల రికార్డు మెజార్టీతో గెలుపొందారు. అదే నరసరావుపేట పార్లమెంట్ వైసీపీ టిక్కెట్‌ను లావు ఆశించారు. అయితే ఆ పార్టీ అధిష్ఠానం ఆయనకు టిక్కెట్ నిరాకరించింది. గుంటూరు పార్లమెంట్ నుంచి పోటీ చేయాలని ప్రతిపాదించింది. నరసరావుపేట నుంచి పోటీ చేస్తానని గుంటూరుకు వెళ్లనని లావు తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంలో ఆయన ఆ పార్టీని వీడారు. ఇదిలా ఉంటే నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ స్థానాలకు పోటీ చేయనున్న టీడీపీ అభ్యర్థులతో లావు టచ్‌లో ఉన్నట్టు చెబుతున్నారు. సత్తెనపల్లి అసెంబ్లీకి టీడీపీ అభ్యర్థిగా మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ పేరును పార్టీ అధిష్ఠానం ప్రకటించిన విషయం తెలిసిందే. మరో మూడు నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేసినప్పటికీ అధికారికంగా అధిష్ఠానం వారి పేర్లు ప్రకటించలేదు.

నరసరావుపేట నియోజకవర్గంలో కొన్ని కీలక కేంద్ర పథకాలను మంజూరుచేయించడంతో లావు శ్రీకృష్ణదేవరాయలు విశేష కృషి చేశారు. వరికపూడిశెల ప్రాజెక్టు సంబంధించి వన్యప్రాణి సంరక్షణ, అటవీశాఖల అనుమతులు రావడం వెనుక ఆయన కృషి ఉంది. రైతుల ప్రయోజనాల కోసం ఇండో ఇజ్రాయిల్ ప్రాజెక్టు సాధించారు. నకరికల్లు మండలం నర్సింగపాడు వద్ద ఇటీవల శంకుస్థాపన చేశారు. జిల్లాలోని పలు రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చేందుకు ఆయన కృషి చేశారు. జిల్లాలో రెండు కేంద్రీయ విద్యాలయాలు మంజూరు చేయించారు. నియోజకవర్గ అభివృద్ధిపై లావు ప్రత్యేక దృష్టిసారించారు.

జిల్లాలో భారీగా.. డీఎస్పీల బదిలీ

- అత్యధిక మందికి స్థానచలనం
- దాదాపు అందరూ కొత్త ముఖాలే



గుంటూరు, ఫిబ్రవరి 1: రానున్న సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకొని కొద్దిరోజులుగా జరుగుతున్న పోలీస్ అధికారుల బదిలీల ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ఇప్పటికే ఎస్పీలు, అదనపు ఎస్పీలను బదిలీ చేసిన ప్రభుత్వం తాజాగా డీఎస్పీలను బదిలీ చేసింది. జిల్లాలో అత్యధిక మంది డీఎస్పీలు బదిలీ అయ్యారు. ఎన్నికల కమిషన్ నిబంధనలతో పాటు స్థానిక వైసీపీ అభ్యర్థులు, ప్రజాప్రతినిధుల సిఫార్సుల ఆధారంగా పెద్దఎత్తున పోలీసుల బదిలీలు జరిగాయి.

బదిలీ అయిన డీఎస్పీల వివరాలు...

తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో విధులు నిర్వహిస్తున్న జీసీ గురునాథ్ బాబును సత్తెనపల్లి డీఎస్పీగా, డీజీపీ కార్యాలయంలో వెయిటింగ్‌లో ఉన్న సి.విజయభాస్కరరావును నెల్లూరు, డీఎస్ఆర్‌పీకు బదిలీ చేశారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు డీఎస్పీ వీఎస్ఎన్ వర్మను నరసరావుపేటకు, కమిషనరేట్‌లోని నార్త్ డివిజన్లో పనిచేస్తున్న సీహెచ్ రవికాంత్‌ను గుంటూరు నార్త్ డీఎస్పీగా, కమిషనరేట్‌లో దిశ డీఎస్పీగా పని చేస్తున్న వీవీ నాయుడును గుంటూరు ట్రాఫిక్ డీఎస్పీగా నియమించారు. కమిషనరేట్‌లో సీటీఎఫ్ డీఎస్పీగా పనిచేస్తున్న బీవీ సుబ్బారావును దిశ డీఎస్పీగా, మైలవరంలో పనిచేస్తున్న ఎం.రమేష్‌ను గుంటూరు సీసీఎస్‌కు, గుంటూరు నార్త్ డీఎస్పీగా పనిచేస్తున్న జవంగుల రాంబాబును మచిలీపట్నం డీఎస్పీగా బదిలీ చేశారు. తుళ్లూరు డీఎస్పీ వి.పోతురాజును గుంటూరు స్పెషల్ బ్రాంచ్‌కు నియమించారు. గుంటూరు వెస్ట్ డీఎస్పీ బి.ఉమామహేశ్వరరెడ్డిని శ్రీకాళహస్తికి, సత్తెనపల్లి డీఎస్పీ బి.ఆదినారాయణను తూర్పుగోదావరి, దిశ డీఎస్పీగా నియమించారు. అలాగే గుంటూరు ట్రాఫిక్ డీఎస్పీ మందుల బాలసుందరరావును మార్కాపురం, గుంటూరు సీసీఎస్ డీఎస్పీ కూరపాటి ప్రకాష్ బాబును ఎన్టీఆర్ కమిషనరేట్ దిశా డీఎస్పీగా నియమించారు. గుంటూరు స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ తుపాకుల వెంకటరత్న స్వామిని ప్రకాశం జిల్లా దిశా డీఎస్పీగా, నరసరావుపేట డీఎస్పీ కేవీ మహేష్‌ను వెస్ట్ డీఎస్పీగా, ప్రకాశం దిశా డీఎస్పీ సీహెచ్ శ్రీనివాసరావును బాపట్ల క్రైమ్ డీఎస్పీగా, బాపట్ల దిశా డీఎస్పీ కె.నాగేశ్వరరావును డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించారు. ఇంటిలిజెన్స్‌లో పనిచేస్తున్న ఎం.వెంకటేశ్వరరావును తుళ్లూరు డీఎస్పీగా నియమించారు.

7లో..

ఇసుక తవ్వకాలను అడ్డుకున్న గ్రామస్తులు

అనుమతులు చూపించే వరకు తవ్వకాలు నిలిపి వేయాలన్న గ్రామస్తులు

గంజాయి రవాణా చేస్తున్న యువకుల అరెస్టు

రూ.10 లక్షల గంజాయి స్వాధీనం

ఎన్నికల మార్క్ బదిలీలు

- పోలీసు శాఖలో భారీగా స్థానచలనం
- ఆరుగురు డీఎస్పీలు, 45 మంది ఎస్సైలు
- ఇంకా మరికొంతమంది ఎస్ఐలు

ఒంగోలు(క్రైం), ఫిబ్రవరి 1 : సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధం చేస్తున్నారు. ముఖ్యంగా పోలీసు శాఖలో భారీగా మార్పులు చోటు చేసుకున్నాయి. ఎస్ఐల నుంచి డీఎస్పీల వరకు చాలావరకు బదిలీలు చేశారు. ప్రజాప్రతినిధుల కనుసన్నల్లో బదిలీలు జరిగినా, ఎన్నికల నియమావళికి అనుగుణంగా చేయడం విశేషం. బుధవారం రాత్రికి ఆరుగురు డీఎస్పీలు, 45 మంది ఎస్ఐలను స్థానచలనం చేసి భారీగా మార్పులు చేశారు. జిల్లాలో ఒంగోలు, మార్కాపురం, దిశ, ట్రాఫిక్, ఎస్సీ డీఎస్పీలతో పాటుగా పీటీసీలో ఉన్న ఓ డీఎస్పీని మార్చేశారు. వారి స్థానాల్లో వైసీపీ ప్రజాప్రతినిధులు తమకు ఇష్టులైన వారిని తెచ్చుకున్నారు. అదేవిధంగా ఆయా నియోజకవర్గాల్లో ఇన్‌చార్జులుగా ఉన్న వారు సీఐలు, ఎస్ఐల విషయంలో పట్టుబట్టి మార్పులు చేయించుకున్నారు. ఈ నేపథ్యంలో మొత్తం 45మంది ఎస్ఐలు బదిలీ కాగా ప్రాధాన్యత ఉన్న పోస్టుల్లో 27 మంది, అప్రాధాన్యత ఉన్న పోస్టుల్లోకి 18 మంది వెళ్లారు.

ఆరుగురు డీఎస్పీల మార్పు

ఒంగోలు డీఎస్పీగా ప్రస్తుతం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో ఉన్న కిషోర్‌బాబును నియమించారు. ఒంగోలులో పనిచేస్తున్న వి.నారాయణస్వామిరెడ్డిని భీమవరం ఎస్‌డీపీవోగా నియమించారు. అదేవిధంగా గుంటూరు ట్రాఫిక్ డీఎస్పీగా ఉన్న ఎం.బాలసుందరరావును మార్కాపురం బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న జి.వీరరాఘవరెడ్డి అనంతపురం డీఎస్పీగా నియమితులయ్యారు. ఒంగోలు ట్రాఫిక్ డీఎస్పీగా పనిచేస్తున్న విక్రం శ్రీనివాసరావును ఒంగోలు పీటీసీకి బదిలీ చేశారు. నెల్లూరు జిల్లా కందుకూరు డీఎస్పీగా పనిచేస్తున్న ఏ.రామచంద్రను ఎస్సీ డీఎస్పీగా బదిలీ చేశారు. ఒంగోలులో ఎస్సీ డీఎస్పీగా పనిచేస్తున్న ఎం.మరియదాసు గతనెల 31న ఉద్యోగ విరమణ చేశారు. ఒంగోలు పీటీసీలో పనిచేస్తున్న ఎం.సుధాకర్‌ను పల్నాడు జిల్లా దిశ పోలీసుస్టేషన్‌కు బదిలీ చేశారు. అదే విధంగా ఒంగోలు దిశ డీఎస్పీగా పనిచేస్తున్న సీహెచ్.శ్రీనివాసరావును బాపట్ల క్రైమ్స్ డీఎస్పీగా మార్చారు. గుంటూరు ఎస్సీ డీఎస్పీగా పనిచేస్తున్న తుపాకుల వెంకటరత్నస్వామిని ఒంగోలు దిశ డీఎస్పీగా బదిలీ చేశారు.

భారీగా ఎస్ఐలు...

త్రిపురాంతకంలో పనిచేస్తున్న బి.సుదర్శనను ఎర్రగొండపాలెం, అక్కడ పనిచేస్తున్న రాజేష్‌ను పొన్నలూరుకు పంపారు. పొన్నలూరులో పనిచేస్తున్న బి.సాంబశివయ్యను త్రిపురాంతకం, వీఆర్‌లో ఉన్న టి.త్యాగరాజును కనిగిరికి, అక్కడ పనిచేస్తున్న కె.మాధవరావును కొనకనమిట్లకు, అక్కడ పనిచేస్తున్న బి.బ్రహ్మనాయుడును ఎన్జీపాడుకు బదిలీ చేశారు. వీఆర్‌లో ఉన్న పి.సురేషను కొండపి, కొండపిలో పనిచేస్తున్న వై.నాగరాజును ముండ్లమూరు, అక్కడ పనిచేస్తున్న క్రిష్ణయ్యను చీమకుర్తికి మార్చారు. వీఆర్‌లో ఉన్న ఎం.శివను వెలిగండ్ల, ఎల్.సంపత్‌కుమార్‌ను దొనకొండ, దొనకొండలో పనిచేస్తున్న ఎం.సైదుబాబును పామూరు, ఒంగోలు డీసీఆర్‌బీలో పనిచేస్తున్న ఏ.నాగేశ్వరరావును టంగుటూరు బదిలీ చేశారు. వీఆర్‌లో ఉన్న జి.శివనారాయణను దర్శి, ఆర్.సుమన్ కురిచేడు, యు.పున్నారావు దిశ పోలీసు స్టేషన్‌కు, సీహెచ్.రాజ్యలక్ష్మీ దిశ, ఎస్.కె.అబ్దుల్ రహమాన్ మార్కాపురం, కె.వికోటేశరరావును కొమరోలుకు స్థానచలనం కల్పించారు. ఇంకా వీఆర్‌లో ఉన్న జి.వెంకటసైదులు పెద్దారావీడు, టి.రమేష్‌బాబు పీసీపల్లి బదిలీ అయ్యారు. గిద్దలూరులో పనిచేస్తున్న వి.మహేష్‌ను దిశకు, దిశలో పనిచేస్తున్న ఎం.ఫిరోజ్‌ఫాతిమా పుల్లలచెరువు, వీఆర్‌లో ఉన్న టి.కిషోర్‌బాబు, వి.ప్రేమయ్యలను ఒంగోలు వన్‌టౌన్‌కు బదిలీ చేశారు.

ప్రకాశం ఎస్పీగా పరమేశ్వరరెడ్డి

తిరుపతికి మలిక గర్గ్ బదిలీ



ఒంగోలు (క్రైం), ఫిబ్రవరి 1 : జిల్లా ఎస్పీగా పి.పరమేశ్వరరెడ్డి నియమిస్తూ చీఫ్ సెక్రటరీ కె.ఎస్.జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో పనిచేస్తున్న మలికగర్గ్ తిరుపతి ఎస్పీగా అక్కడ పనిచేస్తున్న పరమేశ్వరరెడ్డిని జిల్లా ఎస్పీగా మారుస్తు ఉత్తర్వులు గురువారం రాత్రి వెలువడ్డాయి. మలికగర్గ్ 2021 ఫిబ్రవరి 15న ఇక్కడ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలో 30నెలల 16 రోజులు పనిచేశారు. అయితే చారుసిన్హా తర్వాత మహిళ అధికారి ఎస్పీగా సుదీర్ఘంగా పనిచేసి తనదైన ముద్ర వేసుకున్నారు. గుడ్ ట్రయిల్ మానిటరింగ్ ద్వారా కేసులు సత్వరమే పరిష్కారం చేసేందుకు కృషిచేశారు. అదేవిధంగా రహదారి భద్రతపై చర్యలు తీసుకొని రోడ్డుప్రమాదాలను తగ్గించారు. నిజాయితీ గల ఆధికారిగా పేరు తెచ్చుకున్నప్పటికి చివర్లో ప్రజాప్రతినిధుల వత్తిళ్లకు తలొగ్గక తప్పలేదు. అందుకు సంక్రాంతికి జరిగిన కోడి పందేలే ఉదాహరణ.

నిలిచిన రేషన్ పంపిణీ

- రెండు సార్లు వేలిముద్రలపై ఎండీయూ ఆపరేటర్ల ఆందోళన
- స్పందించిన అధికారులు, వెర్షన్ మార్పునకు అంగీకారం
- కార్డుదారుడు పాత పద్ధతిలో ఒక వేలిముద్ర

ఒంగోలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 1 : జిల్లావ్యాప్తంగా రేషన్ పంపిణీ గురువారం నిలిచిపోయింది. రేషన్ వాహనాల ద్వారా గురువారం నుంచి కార్డుదారులకు సరుకులు పంపిణీని చేయాల్సి ఉండగా ఎండీయూ ఆపరేటర్లు నిలిపివేశారు. ఈపోస్ మిషన్లలో వెర్షన్ మార్చుతుండటంతోనే పంపిణీని ఆపారు. ఇటీవలి వరకు కార్డుదారులకు సరుకులు పంపిణీ చేసే సమయంలో రెండు సార్లు వేలిముద్రలు వేయించాల్సి ఉంది. అయితే తొలిసారి వేలిముద్ర మిషన్ బాగానే తీసుకుంటుండగా రెండోసారి తీసుకోవడం లేదు. దీంతో సరుకులు పంపిణీ జాప్యం జరుగుతుండటంతో కొన్ని ప్రాంతాల్లో ఘర్షణలు కూడా జరిగిన పరిస్థితి. ఈ నేపథ్యంలో వాహనాల ఆపరేటర్లు గత నాలుగైదు నెలల నుంచి కార్డుదారుడు రెండు సార్లు వేలిముద్రలు వేసే విధానాలను రద్దుచేసి ఒక్కసారి వేసే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్రస్థాయిలో ఉన్నతాధికారులను కలిసి విన్నవించుకుంటూ వచ్చారు. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో గురువారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా వాహనాల ఆపరేటర్లు బియ్యం, ఇతర నిత్యావసర సరుకుల పంపిణీని నిలిపివేశారు దీంతో రాష్ట్ర స్థాయిలో గురువారం ఆపరేటర్లతో ఉన్నతాధికారులు చర్చలు జరిపినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో గతంలో మాదిరిగానే కార్డుదారుల నుంచి ఒకసారి వేలిముద్రలు తీసుకునే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు సమాచారం. అదేవిధంగా మిషన్‌లో వెర్షన్ మార్చుతామని, ఈ ప్రక్రియ నాలుగు రోజులు పడుతుందని చెప్పినట్లు తెలిసింది. ఆ తర్వాత రేషన్ సరఫరా చేయాలని సూచించడంతో ఆపరేటర్లు అందుకు అంగీకరించినట్లు తెలిసింది. జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో గురువారం సాయంత్రం రేషన్ పంపిణీ ప్రక్రియను ప్రారంభించగా మిగిలిన ప్రాంతాల్లో శుక్రవారం నుంచి అందజేయనున్నారు.

ఆదరించండి..అభివృద్ధి చేసి చూపిస్తా

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, ఫిబ్రవరి 31: కనిగిరి ప్రాంత ప్ర జ లు ఆదరిస్తే కనిగిరిని అభివృద్ధి చేసి చూపిస్తానని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక అమరావ తి గ్రౌండ్స్‌లో గురువారం పట్టణ, మండల టీడీపీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికలు అభివృద్ధికి, అక్రమాలకు జరుగుతున్న ఎన్నికలన్నారు. టీడీపీని గెలిపిస్తే అభివృద్ధిలో కనిగిరి రాష్ట్ర స్థాయిలో ముందంజ ఉండేలా కృషి చేస్తానని డాక్టర్ ఉగ్ర పేర్కొన్నా రు. వైసీపీని గెలిపిస్తే తిరిగి రాష్ట్రంతో పాటు గ తంలో మాదిరిగా కనిగిరిలో కూడా అక్రమాలు పెచ్చురిల్లిపోతాయన్నారు. ప్రజలు ఆలోచించుకుని సరైన పాలకుడిని ఎన్నుకోవాల్సిన సమ యం ఆసన్నమైందన్నారు. కనిగిరి ప్రాంత ప్రజలకు మంచి భవిష్యత్ కావాలంటే వచ్చే ఎన్ని కల్లో తనను గెలిపించాలని అభ్యర్థించారు. ప్ర తి టీడీపీ కార్యకర్త 100 ఓటర్లకు బాధ్యత తీసకుని పని చేస్తే కనిగిరి నియోజకవర్గంలో టీడీ పీ జెండా ఎగురవేయటం సునాయాసం అవుతుందన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నా రు. అందరినీ సమన్వయంతో కలుపుకోవాలన్నారు. కనిగిరి నియోజకవర్గంలో టీడీపీ విజయం సాధిస్తే ఐదు గ్యారెంటీలకు టీడీపీ అధినేత చంద్రబాబు వాటిని నెరవేర్చేందుకు హామీ ఇవ్వటం జరిగిందన్నారు. వైసీపీ అరాచక పాలనపై టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలన్నారు. వ చ్చే ఎన్నికల్లో అఖండ విజయం టీడీపీకి వచ్చేలా ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చే యాలని కోరారు.

సాదాసీదానే..!

- నిర్మలమ్మ మధ్యంతర బడ్జెట్‌పై మిశ్రమ స్పందన
- ఎటువంటి ఊరట లేదంటున్న విభిన్న వర్గాలు
- పెరగని ఆదాయ పన్ను పరిమితి
- పీఎం కిసాన్ యోజనలోనూ లేని మార్పు
- రాష్ట్రానికి కేటాయింపులపైనా పెదవి విరుపు
- రైల్వే ప్రాజెక్టులపై స్పష్టత కరువు

నిర్మలమ్మ పద్దుపై మిశ్రమ స్పందన వ్యక్తం అవుతోంది. చెప్పుకోదగ్గ ఊరట ఏమీ లభించలేదు. అలాగే పెద్దగా వడ్డింపులు లేవు. గురువారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన మధ్యతర బడ్జెట్‌లో ఆదాయ పన్ను పరిమితిని రూ.10లక్షలకు పెంచుతారని అందరూ ఆశించారు. గతంలో వలే రూ.7లక్షలకు పరిమితం చేయడంపై వేతన జీవులు, మధ్యతరగతి వర్గాలు నిరాశ చెందాయి. అలాగే పీఎం కిసాన్ సాయం ప్రస్తుతం ఇస్తున్న రూ.6వేలకే పరిమితం చేయడం రైతులను నిరాశపర్చింది. అయితే పూర్తిస్థాయి బడ్జెట్‌లో పలు అంశాలకు ప్రాధాన్యత ఉంటుందని కొన్ని వర్గాలు అంచనా వేస్తుండగా మరికొన్ని వర్గాలు పెదవి విరుస్తున్నాయి.



ఒంగోలు, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి) : లోక్‌సభలో గురువారం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2024-25 మధ్యంత బడ్జెట్ సాదాసీదాగా ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ కాకుండా మూడు మాసాలకు సరిపడా మధ్యంతర బడ్జెట్‌ను మంత్రి ప్రవేశపెట్టారు సాధారణంగా విధాన నిర్ణయాలు, భారీగా కొత్త పథకాలు, ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా ఈ తరహా బడ్జెట్‌లో ఉండే అవకాశం లేదు. అయితే జనరల్ ఎన్నికల ముందు కావడంతో ఉన్న పథకాల అమలు, అత్యవసర అంశాలతో పాటు వివిధ వర్గాలకు ఊరట కలిగించే అంశాలు ప్రకటించే అవకాశం ఉందని అందరూ ఆశించారు. అందులో ప్రధానంగా వేతన జీవులు, మధ్యతరగతి వర్గాల వారు ఎదురు చూసే ఆదాయపన్ను పరిమితి పెంపు, ప్రస్తుతం రైతులకు పీఎం కిసాన్ యోజన పేరుతో ఇస్తున్న నగదు పెంపు ఉంటుందని విస్తృతంగా ప్రచారం జరిగింది. అలాగే ఇతర కొన్ని కీలక అంశాలపైనా ఆయా వర్గాల్లో చర్చ సాగింది. అయితే ఎన్నికలు త్వరలో జరగనున్న విషయాన్ని పరిగణనలోకి తీసుకొని కొత్తగా ప్రజలపై భారాలు పడకుండా ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ జాగ్రత్తలు తీసుకున్నారు. సుమారు రూ.48లక్షల కోట్లతో బడ్జెట్ ప్రతిపాదనలు చేయగా రూ.30లక్షల కోట్లు పన్నుల రూపంలో వస్తాయని ప్రకటించారు. మిగిలిన రూ.18లక్షల కోట్లు సమకూర్చుకోవడంపై స్పష్టత లేకపోగా ప్రత్యక్ష, పరోక్ష పన్నుల పెంపు లేకపోవడం ఊరట కలిగించే అంశం. కాగా గతంలో భారీగా నిధుల కోత విధించిన గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ఈసారి రూ.86వేల కోట్లు కేటాయింపు మంచి పరిణామమే. అధికంగా ఆ పనులు జరిగే జిల్లాలకు ఇది ఉపయుక్తం కానుంది. జిల్లాలో మొదటి నుంచి ఉపాధి పనులు ఎక్కువగానే జరుగుతున్నాయి. అంగన్‌వాడీలు, ఆశాలను ఆయుష్మాన్ భారత్ పథకంలో చేర్చడం, ఇళ్ల నిర్మాణం, మౌలిక రంగాలకు కేటాయింపులు అంకెల రూపంలో భారీగానే కనిపిస్తున్నా మూడవ వంతు నిధులు అప్పులకు చెల్లింపులు చేయాల్సిన పరిస్థితుల్లో కేటాయింపులకు అనుగుణంగా ఖర్చు ఏ మేరకు అన్నది ప్రశ్నార్థకంగా ఆయా వర్గాల నుంచి వినిపిస్తోంది. ఇక రాష్ట్రంలోని కీలక అంశాలకు పెద్దగా ప్రాధాన్యత లేదని తెలుస్తోంది. ఆ ప్రభావం జిల్లాపై తప్పకుండా పడుతుందని విశ్లేషకుల అంచనా. ప్రధానంగా నత్తనడకన సాగుతున్న నడికుడి- శ్రీకాళహస్తి రైల్వేలైన్ పనులు గురంచి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సి ఉండగా, ఆ స్థాయిలో కేటాయింపులు జరగనట్లేనని వామపక్ష నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే జాతీయ రహదారుల నిర్మాణం నత్తనడకన సాగడంతోపాటు నిమ్జ్ ఇతర పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి, జల రవాణా వంటి ప్రాజెక్టులు నిర్లక్ష్యం కానున్నాయి.

కేంద్ర బడ్జెట్ సమతుల్యత



- ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి

కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ సమతుల్యత ఉంది. అన్నిరంగాలకు సముచిత స్థానం కల్పించింది. మౌలిక సదుపాయాల కల్పనకు రూ.11.11 లక్షల కోట్లు, రక్షణ శాఖకు రూ.6.2 లక్షల కోట్లు, హోంశాఖకు రూ.2.03 లక్షల కోట్లు, రైల్వేశాఖకు రూ.2.55లక్షల కోట్లతోపాటు ఆహార సబ్సిడీ, వ్యవసాయం, రైతు సంక్షేమానికి, గ్రామీణాభివృద్ధి, హైవేల విస్తరణ, కమ్యూనికేషన్ తదితర రంగాలకు ప్రాధాన్యత ఇచ్చారు. రాష్ట్రాల ఆర్థికాభివృద్ధికి వడ్డీ రహిత రుణాల కేటాయింపుతోపాటు విభజనతో ఆర్థికలోటులో ఉన్న ఏపీకి ప్రత్యేకంగా అన్ని విషయాలలో తప్పకుండా న్యాయం జరుగుతుంది.

అన్నివర్గాలకు బడ్జెట్‌లో ప్రాధాన్యం



-శిరసనగండ్ల శ్రీనివాసులు, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు

కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ బడ్జెట్‌లో అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పించారు. వచ్చే ఐదేళ్ల కాలంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 2కోట్ల ఇళ్లను నిర్మించడంతోపాటు రూఫ్‌టాప్ సోలార్ పాలసీ కింద కోటి ఇళ్లకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందించనున్నారు. ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లకు ఆయుష్మాన్ పథకాన్ని వర్తింపజేయడంతోపాటు ఆదాయ పన్నులో పాత స్లాబులే కొనసాగించనుంది.

బడ్జెట్‌లో ఏపీని విస్మరించిన కేంద్రం



- జీవీ కొండారెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు

కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విస్మరించింది. ప్రత్యేక హోదా, విభజన చట్టం అమలు, పోలవరం, రాజధాని నిర్మాణం, మంజూరైన కేంద్ర సంస్థల పూర్తి, విశాఖ రైల్వేజోన్ ఏర్పాటు, కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణాలపై కనీస ప్రస్తావన కూడా లేదు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిలిపివేస్తామని చెప్పలేదు. ప్రకటించిన ఆక్వా హబ్‌లలో ఆంధ్రకు కేటాయింపు లేదు. జిల్లాలో ఏర్పాటు అవుతున్న నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైను, ఇతర రైల్వే మార్గాల పూర్తికి నిధులు, కనిగిరి నిమ్జ్, దొనకొండ కారిడార్ల అభివృద్ధికి ప్రోత్సాహం వంటివి ఏమి బడ్జెట్‌లో లేవు.

ప్రగతి లేని ప్రకాశం

- ఐదున్నర దశాబ్దాలైనా ముందడుగు లేదు
- వైసీపీ పాలనలో జిల్లా అభివృద్ధిపై తీవ్ర నిర్లక్ష్యం
- ఐదేళ్లయినా అందని వెలిగొండ, గుండ్లకమ్మ గేట్లకు దిక్కులేని దుస్థితి
- పడకేసిన పారిశ్రామిక ప్రగతి, ఉపాధి కోసం వలసలు
- అడుగు పడని విద్య, వైద్య సంస్థలు
- వర్షాకాలంలోనూ తప్పని తాగునీటి ఇక్కట్లు
- నేడు జిల్లా 55వ ఆవిర్భావ దినోత్సవం



ఒంగోలు, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : ఐదున్నర దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొలిగా ఆవిర్భవించిన ప్రకాశం జిల్లా ప్రగతి ఆశించిన స్థాయిలో జరగలేదు. అభివృద్దే లక్ష్యంగా నాడు గుంటూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాల్లోని మూడు ప్రాంతాలను కలిపి 1970 ఫిబ్రవరి 2న ఒంగోలు కేంద్రంగా జిల్లా ఏర్పాటు జరగ్గా అనంతరం రెండేళ్లకు ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, జిల్లా వాసి అయిన ప్రకాశం పంతులు పేరు పెట్టారు. ఈ ఐదున్నర దశాబ్దాల కాలంలో కాలానుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనులు తప్ప జిల్లా ఏర్పాటు లక్ష్యానికి అనుగుణంగా సాగు, తాగునీరు రవాణా, కమ్యూనికేషన్లు, వైద్య, విద్య రంగాల అభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి మార్గాలు, పరిశ్రమలు ఏర్పాటు వంటివి అవసరమైన స్థాయిలో జరిగిన పరిస్థితి లేదు. జిల్లా అభివృద్ధి విషయంలో గతంలో టీడీపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు కొంతమేర కృషిచేసినా ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ కాలంలో మాత్రం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. అదేమని ప్రశ్నించలేని అధికార వైసీపీకి చెందిన ప్రజాప్రతినిధుల అసమర్థత, ప్రభుత్వ పెద్దల నిర్లక్ష్యం జిల్లాకు శాపంగా మారింది. జిల్లా ఆవిర్భావం జరిగి 55వ ఏటా శుక్రవారం అడుగేయనుంది. ఈ సందర్భంగా గతంలో జరిగిన కీలక రంగాల అభివృద్ధి అంశాలను అలా ఉంచి గడిచిన ఐదేళ్లుగా వైసీపీ పాలనను పరిశీలిస్తే జిల్లాను మూడు ముక్కలుగా విభజించడం మినహా చేసిందేమీ లేదు. అది కూడా హేతుబద్ధత లేకుండా జిల్లా కేంద్రానికి 50 నుంచి 60 కి.మీలోపు ఉండే ప్రాంతాలను ఇతర జిల్లాల్లోకి, దాదాపు 120 నుంచి 150 కిలోమీటర్ల దూరంలో ఉండే పశ్చిమ ప్రాంతాన్ని ఈ జిల్లాలో ఉంచుతూ కొత్త జిల్లాలు చేశారు.

కీలక ప్రాజెక్టులన్నీ పడకే..

తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే వెలిగొండ నీరిస్తామని పదేపదే నాడు పాదయాత్రలో, ఎన్నికల ప్రచార సభలలో వైసీపీ అధినేతగా జ.గన్మోహన్‌రెడ్డి ఇతర ఆ పార్టీ నాయకులు ఊదరగొట్టారు. ఆ స్థాయిలో జిల్లాలోని ప్రజల ఓట్లను దండుకున్నారు. అయితే మరో మూడు మాసాలలో మరో ప్రభుత్వం రానుండగా ఇంతవరకు వెలిగొండకు నీరివ్వలేదు ప్రత్యేకించి వేలాది నిర్వాసిత కుటుంబాలను తీవ్ర నిర్లక్ష్యం చేశారు. మరో కీలకమైన గుండ్లకమ్మ ప్రాజెక్టు నిర్వహణ గాలికి వదిలేశారు. కనీసం గేట్ల మరమ్మతులు కోసం ఒక కోటి రూపాయలు కూడా సకాలంలో ఇవ్వని కారణంగా వరుసగా రెండేళ్ల గేట్లు కొట్టుకపోయి విలువైన నీళ్లన్నీ సముద్రం పాలయ్యాయి. సాగర్ జలాల సరఫరాలో సరైన విధానం లేక ఆయకట్టు బీళ్లుగా మారాయి. ఎత్తిపోతల పథకాలు పూర్తి నిర్లక్ష్యానికి గురయ్యాయి. ఇక జిల్లాలో ప్రత్యేకించి పశ్చిమంలో వర్షాకాలంలో సైతం తాగునీటి కోసం జనం తల్లడిల్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. వెలిగొండ నీరు ఆధారంగా గత టీడీపీ ప్రభుత్వం రూ.1,250 కోట్లతో మంజూరు చేసిన వాటర్‌గ్రిడ్‌ను వైసీపీ ప్రభుత్వం అటకెక్కించింది. ఆ స్థానంలో మరో పథకాన్ని మంజూరు చేసినా ఆచరణలో రూపుదాల్చలేదు. కేంద్ర నిధుల భాగస్వామ్యంతో మంజూరైన జలజీవన్ మిషన్ పనులు సగం కూడా జరిగిన పరిస్థితి లేకపోగా చివరకు ట్యాంకర్లతో తాగునీటిని తొలిన వారికి సైతం బిల్లులు ఇవ్వక వారూ ఆపేస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో రూ.40 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉండగా నేటికి అనేక గ్రామాల్లో నీటి కోసం జనం తల్లడిల్లుతున్నారు.

వలసబాటలో జిల్లావాసులు

జిల్లాలో ప్రధాన ఉపాధి మార్గాలైన వ్యవసాయం, పాడిపరిశ్రమలు కకావికలమై పల్లె జనం వలసలు వెళ్తున్నారు. జిల్లాలో అధికంగా వర్షాభావం కారణంగా శనగ, కంది, మిర్చి, పత్తి, పొగాకుతో పాటు సాగర్ ఆయకట్టులో వరి వేస్తారు. అయితే వాటిలో ఏ ఒక్క పంట పరిస్థితి ఆశాజనకంగా లేకపోగా ప్రభుత్వపరంగా ప్రోత్సాహం కొరవడింది. ఇక పాడిపరిశ్రమ చూస్తే జిల్లాకు తలమానికంగా ఉండే ఒంగోలు డెయిరిని వైసీపీ ప్రభుత్వం పాడెక్కించింది. జగనన్న పాల వెల్లువ పేరుతో అమూల్ సంస్థతో ఒప్పందం చేసుకొని మూడేళ్లుగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నా నాల్గవ వంతు గ్రామాల నుంచి కూడా పాలు రావడం లేదు. గత ప్రభుత్వాలు మంజూరు చేసి అభివృద్ధి పరిచిన దొనకొండ కారిడార్, కనిగిరి నిమ్జ్‌ల ఊసే పట్టించుకోకపోగా అంతో ఇంతో ఆధారంగా ఉన్న గ్రానైట్ పరిశ్రమ కూడా ప్రభుత్వ తీరుతో తీవ్ర ఒడిదుడుకుల్లో ఉంది. మరోవైపు ఒంగోలుకు మంజూరైన యూనివర్శిటీ, కనిగిరి ప్రాంతంలో మంజూరైన ట్రిపుల్ ఐటీ నిర్మాణాలకు వైసీపీ ప్రభుత్వ కాలంలో ఒక్క ఇటుక కూడా పెట్టలేదు. వైద్య రంగంలో ఒంగోలులోని రిమ్స్‌లో నేటికి సరైన సౌకర్యాలు లేవు. మార్కాపురం మెడికల్ కాలేజీ, దోర్నాలలో గిరిజన స్పెషాలిటీ హాస్పటల్ నిర్మాణం నత్తనడకన సాగుతోంది. కొత్తపట్నంలో రూ.350 కోట్లతో మంజూరైన ఫిషింగ్ హార్బర్ టెండర్ల దశ దాటలేదు. జిల్లా వ్యాప్తంగా రోడ్లు అధ్వానంగా మారాయి.

జేసీగా గోపాలకృష్ణ బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరించిన గోపాలకృష్ణ

ఒంగోలు (కలెక్టరేట్), ఫిబ్రవరి 1 : జాయింట్ కలెక్టర్‌గా రోణంకి గోపాలకృష్ణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా బంగ్లాలో కలెక్టర్ దినేష్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కలెక్టరేట్‌లోని జేసీ చాంబర్‌లో పండితుల వేదమంత్రాల మధ్య గోపాలకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన విలేకరులతో మా ట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల లక్ష్యాలను సాధించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విజయవాడలోని సర్వే సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ అడిషనల్ డైరెక్టర్‌గా పనిచేస్తూ బ దిలీపై జి ల్లాకు వచ్చి జేసీగా బాధ్యతలు స్వీకరిస్తున్నానని తెలిపారు. జేసీని డీఆర్వో ఆర్.శ్రీలత, ఆర్డీవో విశ్వేశ్వరరావు, కలెక్టరేట్ ఏవో చిరంజీవి, ఒంగోలు తహసీల్దార్ మురళీతో పాటు పలువురు సెక్షన్ల అధికారులు కలిసి అభినందనలు తెలిపారు. ఏపీఎన్‌జీవో సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కే.శరత్‌బాబు, కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు, వీఆర్వోల సంఘం జిల్లా కార్యదర్శి ఆదిరెడ్డి, సంఘ నాయకులు జేసీని కలిసి బొకే ఇచ్చి అభినందించారు.

రెండో రోజు దీక్షలు

ఒంగోలు(విద్య), ఫిబ్రవరి 1 : ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆర్థిక బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) ఆధ్వర్యంలో రెండో రోజైన గురువారం కలెక్టరేట్ ఎదుట రిలే దీక్షలు నిర్వహించారు. ఈ శిబిరాన్ని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వీ రాంజనేయులు ప్రారంభించా రు. ఈ సందర్భంగా షేక్ అబ్దుల్‌హై అధ్యక్షతన జరిగిన సభలో వీరాంజనేయులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాల ని డిమాండ్ చేశారు. మొత్తం రూ.20,592కోట్లు రావాల్సి ఉన్నాయన్నారు. ప్రభుత్వం నాలుగున్నరేళ్ల తర్వాత ఆరు వేల ఉపాధ్యాయ పోస్టుల నియామకానికి నోటిఫికేషన్ ఇవ్వడం ఆలోచించాల్సిన విషయమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పదివేలకు పైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేసేందుకు మెగా డీఎస్సీ నిర్వహించకపోవడం దారుణంగా ఉందని ఆరోపించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావును శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కొమ్మాజు శ్రీనివాసరావు సాయంత్రం ఉపాధ్యాయులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ధర్నాలో ఫెడరేషన్ నాయకులు పి. బాలవెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, టి. రాజశేఖర్, బాలరావు, జి.కోటేశ్వరరావు, లక్ష్మీనారాయణ, రసూల్, కామేశ్వరరావు, ఆర్.నారాయణ, జ్యోతి, నిర్మల, సంధ్యారాణి, డి.నాగలక్ష్మీ, కృపారావు, ఎస్‌కే.ఖాసీం, వెంకటేశ్వర్లు, డి.నారాయణరెడ్డి, గంగాధర్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వైసీపీలో హైడ్రామా

- చెవిరెడ్డికి పార్టీ బాధ్యతలపై ఆశ్చర్యం
- ఆగమేఘాలపై ఒంగోలులో స్థలాల వ్యవహారం కదలిక
- రైతుల ఖాతాల్లో సాయంత్రానికి నిధుల విడుదల
- మార్కాపురాన్ని వదిలేది లేదు ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

అధిష్ఠానం తాజా నిర్ణయాలతో అధికార వైసీపీలో ప్రకంపనాలు ప్రారంభమయ్యాయి. తనను మళ్లీ మోసం చేశారంటూ ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ ప్రత్యేక సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డితో రుసరుసలాడారు. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి పార్టీలో ప్రత్యేక బాధ్యతలు ఇచ్చిన నేపథ్యంలో ప్రకాశం జిల్లాలోని యావత్తూ వైసీపీ నేతలు, శ్రేణుల్లో కలకలం ఆరంభమైంది. ఇంకోవైపు పోటీచేస్తే మార్కాపురంలో చేయాలే తప్పా గిద్దలూరు వెళ్లాలన్నా అధిష్ఠానం నిర్ణయాన్ని అంగీకరించకూడదని మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి అతని కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నట్లు తెలిసింది.

ఆకస్మికంగా పార్టీ బాధ్యతలు

ఒంగోలు లోక్‌సభతోపాటు ఎస్ఎన్‌పాడు, కందుకూరు, కావలి అసెంబ్లీ స్థానాల పార్టీ బాధ్యతలు చేవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి అప్పగించటం వైసీపీలో అలజడిని రేకెత్తించింది. ఈ విషయమై ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని తీవ్ర అసంతృప్తికి గురికావటమే కాక ఆ విషయాన్ని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. అధిష్ఠానం ఆకస్మికంగా భాస్కర్‌రెడ్డికి పార్టీ బాధ్యతలను అప్పగించడంపై కొందరు నేతలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆ ప్రాంతాల్లో గెలాక్సీ గ్రానైట్, రామాయపట్నం ఓడరేవుల ఆదాయ వనరులను దృష్టిలో పెట్టుకొని ఆ ప్రాంతాల బాధ్యతలను అప్పగించినట్లుగా భావిస్తున్నారు. దీంతో తీవ్ర అసంతృప్తికి గురైన బాలినేని వెంటనే సజ్జలకు ఫోన్ చేసినట్లు తెలిసింది. ఈ నిర్ణయంతో తనను మరోసారి మోసం చేశారని అంటూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది.

ఆగమేఘాలపై రైతులకు డబ్బులు

కాగా రాత్రికి రాత్రి హైదరాబాద్ వెళ్లిన బాలినేని తన రాజకీయ భవితవ్యంపై మంతనాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. రానున్న రెండు మూడు రోజుల్లో ఈ అంశాలపై తుది నిర్ణయంకు వచ్చే అవకాశం కనిపిస్తుంది. ఇదే సమయంలో ఒంగోలులో అధికారులు భూసేకరణకు సంబంధించిన రైతులకు ఇవ్వాల్సిన డబ్బులను హడావుడిగా వారి అకౌంట్లలో వేయటం విశేషం. గత మూడు నాలుగు రోజులుగా అధికారులు సాగతీశారు. గురువారం 216మంది రైతుల బ్యాంక్ అకౌంట్లకు రూ.126.34 కోట్లను జమచేశారు. అంతేకాక రైతుల అకౌంట్లలో డబ్బులు వేసి పట్టాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేసినట్లు సాక్షాత్తు ఆర్డీవోనే ప్రకటన విడుదల చేశారు. తద్వారా బాలినేనిని సంతృప్తిపర్చే ఎత్తుగడలో భాగంగానే హడావుడిగా రైతులకు డబ్బులు ఇచ్చినట్లుగా భావిస్తున్నారు.

మార్కాపురం వదలకూడదు

పార్టీ అధిష్ఠానం గిద్దలూరు నుంచి పోటీచేయాలని చేసిన సూచనను అంగీకరించకూడదని మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి నిర్ణయించుకున్నట్లుగా తెలిసింది. మార్కాపురంతో ఉన్న అనుబంధంతో పార్టీ టికెట్ ఇస్తే ఇక్కడే పోటీ చేయాలని లేకపోయినా పోటీకి దూరంగా ఉండాలే కాని గిద్దలూరు వెళ్లాలనే ప్రతిపాదనను అంగీకరించకూడదనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. తన తండ్రి పరంగా, తన మామ పరంగా నియోజకవర్గంలో ఉన్న అనుబంధను దృష్టిలో ఉంచుకొని కుటుంబసభ్యులు, అనుచరులతో తర్జనభర్జనల అనంతరం ఆ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అయితే ఆ విషయాన్ని అధిష్ఠానంకు సున్నితంగానే తెలిపాలని భావించి సమాచారం పంపినట్లు చెప్తున్నారు.

టీడీపీతోనే బీసీలకు రాజ్యాధికారం

పీసీపల్లి, ఫిబ్రవరి 1 : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాతే బీసీలకు రాజ్యాధికారం సాకారమైందని తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ బీసీ సెల్ కార్యదర్శి కొమటిగుంట్ల వీరయ్య అన్నారు. మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్ చార్జి డాక్టర్ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాలతో మండలంలోని నేరేడపల్లిలో గురువారం పార్టీ ఆధ్వర్యంలో జయహో బీసీ సదస్సును నిర్వహించారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో నే బీసీల అభ్యున్నతి జరిగిందన్నారు. బడుగు ల అభ్యున్నతి కోసం ఎన్టీఆర్ రూ.2కే కిలో బియ్యాన్ని ఇచ్చారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆదరణ పథకం ద్వారా పరికరాలు ఇచ్చి ఉపాధి కల్పనతో ఆర్థిక ఎదుగుదలకు తోడ్పడ్డారన్నారు.



పర్చూరులో గోటితో తలంబ్రాలను సిద్ధంచేస్తున్న మహిళా భక్తులు

కోటి తలంబ్రాల సేకరణలో మహిళా భక్తులు

» సీతారాముల కల్యాణానికి సిద్ధంచేస్తున్నవైనం

పర్చూరు, ఫిబ్రవరి 1: గోటి కోటి తలంబ్రాల కార్యక్రమంలో మహిళా భక్తులు పాల్గొని భక్తిని చాటుతున్నారు. భద్రాద్రిలో సీతారాముల కల్యాణ కార్యక్ర మానికి సంబంధించిన తలంబ్రాలను గోటితో వలచి సిద్ధం చేస్తున్నారు. పర్చూ రులోని శ్రీవే ణుగోపాలస్వామి ఆలయంలో అద్దంకి నాంచారమ్మ భక్త సేవాసమితి ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ రాష్ట్రం జైశంకర్ భూపాల్‌పల్లి జిల్లా, గణపవరం మండలం, చేల్పూరు గ్రామానికి చెందిన రామదాసు భక్తమండలి పంపిన తలంబ్రాలకు సంబంధించిన ధాన్యాన్ని మహిళా భక్తులు గోటితో ఒలిచి సిద్ధంచేసే పనిలో నిమగ్నమయ్యారు. స్వామివారి తలంబ్రాల కార్యక్రమంలో పాల్గొనే అవకాశాన్ని అదృష్టంగా భావిస్తున్నామని మహిళా భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. స్వామివార్ల తలంబ్రాలను రామదాసు, తిరుపతి దంపతులు పంపినట్లు సేవా సమితి ప్రతినిధులు కఠారి సత్యం, కొసనా వెంకటేశ్వర్లు తెలిపారు.

సెయింట్ ఆన్స్ విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల యాజమాన్య ప్రతినిధులు

చీరాల, ఫిబవరి 1: సెయింట్‌ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో టెక్‌మహీంద్ర కంపెనీ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో 30 మంది బీటెక్ ఆఖరి సంవత్స రం చదువుతున్న విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. ఈసందర్భంగా గురువారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొయిద వేణుగోపాలరావు మాట్లాడుతూ ఇటీవల టెక్‌మహీంద్ర కంపెనీ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలకు 331 మంది హాజరుకాగా, 30 మంది ఎంపికయినట్లు వివరించారు. వారిలో సీఎస్ఈ నుంచి 19 మంది, ఈసీఈ నుంచి నలుగురు, ఏఐఎంఎల్ నుంచి నలుగురు, ఐవోటీ నుంచి ముగ్గురు ఎంపికయ్యారన్నారు. కార్యక్ర మంలో ఆయా విభాగాధిపతులు డాక్టర్ హరిణి, డాక్టర్ జగదీష్, డాక్టర్ హరికి షన్, డాక్టర్ ఇంద్రనీల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అద్దంకి ఎంపీడీవోగా సత్యనారాయణ బాధ్యతల స్వీకరణ

అద్దంకిటౌన్, ఫిబ్రవరి 1: అద్దంకి మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారిగా గురువారం జీవీ సత్యనారాయణ బాధ్యతలు తీసుకున్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి నుంచి బదిలీపై వచ్చారు. ముందుగా సింగరకొండ ప్రసన్నాంజనేయస్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఎంపీడీవో పనిచేసిన దేవసేన కుమారి గుంటూరు జిల్లాకు బదిలీపై వెళ్ళారు.

తహసీల్దార్‌గా మహబూబ్ సుభాని

అద్దంకి, ఫిబ్రవరి 1: అద్దంకి తహసీల్దార్‌గా మహబూబ్ సుభానిని నియమిస్తూ కలెక్టర్ రంజిత్ బాషా ఉత్తర్వులు ఇచ్చారు. పెదనందిపాడు తహసీల్దార్‌గా పనిచేస్తున్న సుభానిని ఇక్కడికి బదిలీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న సుబ్బారెడ్డిని నెల్లూరు జిల్లాకు కేటాయించారు.

కొరిశపాడు ఎంపీడీవోగా సమతావాణి

మేదరమెట్ల , ఫిబ్రవరి 1: కొరిశపాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కె.సమతావాణి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సురేష్‌బాబును సార్వత్రిక ఎన్నికలలో భాగంగా నెల్లూరు జిల్లాకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో పల్నాడు జిల్లా దుర్గి మండల ఎంపీడీవోగా పనిచేస్తున్న సమతావాణిని నియమించారు. బాధ్యతలు తీసుకున్న అనంతరం ఆమె పంచాయతీ అధి కారులతో సమావేశం నిర్వహించారు.

అలాగే, కొరిశపాడు పోలీస్‌స్టేషన్‌కు సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా కె.శివయ్యను బదిలీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న జీవీ చౌదరిని వీఆర్‌కు బదిలీ చేశారు. వీఆర్‌లో ఉన్న శివయ్యను కొరిశపాడు ఎస్ఐగా బదిలీ చేశారు.

బీసీలకు సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలి

అద్దంకిటౌన్, ఫిబ్రవరి 1: రాజ్యాంగ పరంగా బీసీలకు అందాల్సిన రిజర్వేషన్లు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు చెన్నుపల్లి శ్రీనివాసరావు రాష్ట్ర బీసీ కార్పోరేషన్ చైర్మన్ కె.శంకర్‌నారాయణను కోరారు. గురువారం బీసీ కమిషన్ కార్యాలయంలో చైర్మన్‌ను బీసీ సంఘం నాయకలు కలిసి మెమోరాండం అందజేశారు. శంకర్‌నారాయణతో పాటు నూతన కమిషన్ మెంబర్‌గా బాధ్యతలు స్వీకరించిన కుందుర్తి గురువాచారిని కలిసి శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పొన్నపల్లి బ్రహ్మానందం, సంఘ నాయకులు పాల్గొన్నారు.

రైతు పక్షపాతిగా చెప్పుకోవడం దుర్మార్గం

ఒంగోలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 1: రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం రైతుపక్షపాతిగా చెప్పుకోవడం దుర్మార్గంగా ఉందని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి మండిపడ్డారు. రైతులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసింది ఏమిలేదన్నారు. రైతుల పట్ల ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కిసాన్ మోర్చా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నాకు బొంతల కృష్ణ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కుమారస్వామి మాట్లాడుతూ ఐదు లక్షల ఎకరాల సాగు, 15 లక్షల మంది ప్రజలకు తాగునీటిని అందించాలనే లక్ష్యంతో పశ్చిమ ప్రాంతంలో నిర్మిస్తున్న వెలిగొండ ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేయడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని 2005లో ప్రారంభించినా ఇంత వరకు పూర్తిచేయలేదన్నారు. టన్నెల్ పనులను పూర్తి చేయడంతో పాటు నిర్వాసితులకు ఆర్అర్ ప్యాకేజీని అందించాలని డిమాండ్ చేశారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు కొట్టుకొని పోయినా ఆ గేట్ల స్థానంలో కొత్త గేట్లు పెట్టేందుకు ప్రభుత్వం ముందుకు రాకపోవడం దుర్మార్గంగా ఉందన్నారు.

ఇటీవల మిచౌంగ్ తుపాన్ కారణంగా జిల్లాలో రైతాంగం తీవ్రంగా నష్టపోయినా ప్రభుత్వం ఆదుకోని పరిస్థితి ఏర్పడిందన్నారు.

శింగరకొండ దేవస్థానం పాలకమండలి నియామకం లేనట్టేనా!

» చివరి నిమిషంలో బ్రేక్ పడిన ఉత్తర్వులు

» వైసీపీలో అంతర్యుద్ధంతో ఆశావహుల్లో నిరుత్సాహం

» పది నెలలుగా ఎదురుచూపులే!



శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం

అద్దంకి, ఫిబ్రవరి 1: శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం పాలకమండలి నియామకం ప్రస్తుత ప్రభుత్వంలో జరిగే అవకాశాలు లేనట్లేనని పలువురు ఆశావహులు నిరుత్సాహం చెందుతున్నారు. గతంలో సుమారు పుష్కరకాలం పాటు పాలకమండలి నియామకం జరగలేదు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత సుమారు రెండేళ్ళకు పాలకమండలి నియామకం జరిగింది. చైర్మన్‌గా కోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గత ఏడాది మార్చి నెలతో పాలక మండలి గడువు ముగిసింది. అప్పటి వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాచిన కృష్ణచైతన్యతో కోట శ్రీనివాసరావుకు సత్సంబంధాలు లేకపోవటంతో, అనంతరం కొత్త వ్యక్తులను నియమించే విధంగా ఏర్పాట్లు జరిగాయి.

కొత్త పాలకమండలి నియామకానికి సంబంధించి అక్టోబర్‌లో ఉత్తర్వులు వచ్చినా చివరి నిమిషంలో బ్రేక్ పడింది. ఈలోపు వైసీపీ ఇన్‌చార్జ్‌గా పాణెం హనిమిరెడ్డి రావటంతో కథ మళ్ళీ మొదటికి వచ్చింది. పాత ఉత్తర్వులు బుట్టదాఖలు అయ్యాయి. త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉండటంతో ఈ ప్రభుత్వంలో కొత్త పాలక మండలి నియామకం జరగటం సాధ్యం కాదన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. దీంతో చైర్మన్ పోస్టు ఆశించిన పలువురు ఆర్యవైశ్యులు నిరుత్సాహానికి గురయ్యారు. వైసీపీ అధికారంలో ఉన్న కాలంలో రెండు పాలకమండళ్ళు పూర్తికాలం పనిచేసే అవకాశం ఉన్నప్పటికి ఒక పాలకమండలితో సరిపోయిందన్న విమర్శలు వస్తున్నాయి. వైసీపీ నేతల మధ్య అంతర్యుద్ధం వల్లనే ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం పాలకమండలి నియామకం జరగలేదన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఈ ప్రభావం వచ్చే ఎన్నికలలో ఆర్యవైశ్య ఓటర్లపై ప్రభావం చూపే అవకాశం ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. అద్దంకి పట్టణంలోని ఆర్యవైశ్యులలో వైసీపీ ఓటింగ్ శాతం ఇప్పటికే అంతంతమాత్రంగా ఉండగా చైర్మన్ నియామకం జరగకపోవటం ఇబ్బందికరమైన పరిస్థితి ఎదుర్కోక తప్పదన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది.

ఎన్నికల నియమావళిపై అవగాహన కలిగిఉండాలి

» నిబంధనలకనుగుణంగా విధులు నిర్వహించాలి

» బాపట్ల ఆర్డీవో రవీందర్



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో రవీందర్

పర్చూరు, ఫిబ్రవరి 1: ఎన్నికల నియమావళిపై అవగాహన కల్గిఉండాలి, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని బాపట్ల ఆర్డీవో గంధం రవీందర్ అన్నారు. గురువారం స్థానిక రోటరీ భవనంలో పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గస్థాయి సెక్టోరియల్ అధికారులు, పోలీసుశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల విధి విధానాలపై డిజిటల్ ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. ఈసందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన బుక్‌లెట్‌లో పొందుపరిచిన విషయాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రానికి సంబంధించి పూర్తిస్థాయిలో వసతులు కల్పించాల్సిన బాధ్యత సెక్టోరియల్ అధికారిదే అన్న విషయాన్ని గుర్తించాలన్నారు. గుర్తింపు కార్డు ఉన్న వ్యక్తులను మాత్రమే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించాలని చెప్పారు. ఎన్నికల ప్రక్రియకు ముందు విధిగా ఆయా రాజకీయపార్టీల సమక్షంలో మాక్‌పోలింగ్ నిర్వహించాలన్నారు. ఎన్నికల మధ్యలో ఈవీఎంలు మొరాయిస్తే ఉన్నత అధికారుల అనుమతితో మరో ఈవీఎంను ఉపయోగించుకోవచ్చునని చెప్పారు. పోలింగ్ సరళిని పరిశీలించేందుకు ఉన్నతాధికారులు వస్తే వారి వివరాలు విజిట్‌బుక్‌లో నమోదు చేయాలన్నారు. ఓటు కోసం వచ్చిన వ్యక్తి సంతకం 17(ఎ) సెక్షన్‌లో పొందుపరిచిన విధంగా రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. పోలింగ్ స్టేషన్‌కు వచ్చే ముందు సామగ్రిని పరిశీలించి తగిన విధంగా సిబ్బంది ఉన్నారా, లేరా అన్నవిషయాన్ని గ్రహించాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తప్పవన్నారు. నిబద్ధతతో విధులు నిర్వహించి ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తిచేసే విధంగా అధికారులు కృషిచేయాలని చెప్పారు. కార్యక్రమంలో పర్చూరు, యద్దనపూడి, మార్టూరు, ఇంకొల్లు, కారంచేడు, చినగంజాం మండలాలకు చెందిన సెక్టోరియల్ ఆఫీసర్లు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం పర్చూరు తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలోని స్త్రీ, శిశు సంక్షేమశాఖ కార్యాలయాన్ని పరిశీలించారు. తహసీల్దార్ సంధ్యశ్రీ, సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చారు.

స్వయం సహాయక సంఘాల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

ఓవైపు కళాశాల, హైస్కూల్‌లో తరగతులు.. మరోవైపు సంబరాలు



ఆసరా చెక్కులు అందజేస్తున్న హనిమిరెడ్డి, ఎస్తేరమ్మ

అద్దంకి/బల్లికురవ, ఫిబ్రవరి 1: స్వయం సహాయక సంఘాల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యమని వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పాణెం హనిమిరెడ్డి అన్నారు. వైఎస్ఆర్ ఆసరా నాలుగో విడత సంబరాలలో భాగంగా గురువారం అద్దంకి పట్టణంలోని స్వయం సహాయక సంఘాలకు మెప్మా ఆధ్వర్యంలో, బల్లికురవలో మండల సమాఖ్య ఆధ్వర్యంలలో చెక్కులను హనిమిరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్తేరమ్మ, కమిషనర్ శ్రీనివాసులు, వైసీపీ పట్టణ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కాగా, అద్దంకి పట్టణంలోని ప్రకాశం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఆసరా చెక్కుల పంపిణీ సంబరాలు ఏర్పాటుచేశారు. మైకుల మోతలతో అటు కళాశాల, ఇటు హైస్కూల్ విద్యార్థుల చెవులు రింగుమన్నాయి. విద్యార్థుల ధ్యాస మొత్తం మైదానం వైపు ఉండటంతో వాళ్ళను అదుపు చేయటంలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు ఇబ్బందులుపడ్డారు. వైసీపీ నేతలు మాత్రం విద్యార్థుల సంగతి మాకెందుకు, మా సంబరాలు మాకు ముఖ్యమన్న విధంగా వ్యవహరించటం విమర్శలకు తావిచ్చింది.

గ్రానైట్ యాజమాన్యాల అరెస్టులో కుట్ర

» దాడులు, అరెస్టులు ఉద్దేశపూర్వకమే!

» పోలీసుల తీరు హేయం

» ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



పర్చూరు, ఫిబ్రవరి 1: రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ప్రతిపక్ష పార్టీకి చెందిన పారిశ్రామిక వర్గాన్ని నిర్వీర్యం చేస్తూ కార్మికుల జీవనాన్ని పూర్తిగా దెబ్బతీశారని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఈమేరకు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. మార్టూరు గ్రానైట్ పరిశ్రమలపై మైనింగ్ అధికారులు వైసీపీ రౌడీలతో వచ్చి దాడులు నిర్వహించిన సంఘటనలో వారిని పోలీసులకు అప్పగించినా పారిశ్రామిక యాజమాన్యంపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ పెద్దల ఆదేశాల మేరకు ఉద్దేశపూర్వకంగా తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఫ్యాక్టరీలపై దాడులు నిర్వహించారని మండిపడ్డారు. మారణాయుధాలు, కారంపొట్లాలు, కర్రలతో వచ్చినవారిని వదిలి, వారిపై ఫిర్యాదు చేసేందుకు వచ్చిన పరిశ్రమల యాజమాన్యం, తెలుగుదేశం పార్టీ నాయకులపై కేసులు నమోదు చేయటం హేయమైన చర్య అన్నారు. వేలాది మంది కార్మికులతోపాటు, ఇతర రాష్ట్రాల కార్మికులకు జీవనోపాధిని అందిస్తున్న పరిశ్రమలపై ప్రభుత్వం కక్ష కట్టిందన్నారు. ప్రభుత్వ చర్యలతో గ్రానైట్ పరిశ్రమలు మూతపడే దిశగా తీసుకుపోయిన ఘనత ప్రభుత్వ పెద్దలకే దక్కుతుందన్నారు. తక్షణమే మైనింగ్ అధికారులు కక్షపూరిత ధోరణిని నిలిపివేసి పారిశ్రామికోన్నతికి తోడ్పాడు అందించాలన్నారు.

ఫిర్యాదు చేసిన వారిపై కేసులా..

మార్టూరు గ్రానైట్ పరిశ్రమల్లో మైనింగ్ అధికారులతో వచ్చిన వైసీపీ రౌడీ మూకలపై ఫిర్యాదు చేసేందుకు వెళ్ళిన గ్రానైట్ యాజమాన్యాలపై కేసు నమోదు చేయటం విడ్డూరంగా ఉందన్నారు. దాడులు చేసిన వారిని వదిలి పరిశ్రమల యాజమాన్యంపై తప్పుడు కేసులు బనాయించటం వైసీపీ ప్రభుత్వ పెద్దల నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. అధికార పార్టీకి పోలీసులు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష పార్టీ నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఏలూరి పేర్కొన్నారు.

ఉద్దేశపూర్వకంగా అరెస్టులు

రాజకీయ ఒత్తిళ్ళకు తలొగ్గి తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులపై దాడులు చేసి అరెస్టులు చేశారని, కేసులు, కోర్టులో ప్రవేశ పెట్టడంలోనూ జాప్యం చేశారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఈనెల 30న ఫిర్యాదు చేయటానికి వెళ్ళిన గ్రానైట్ పరిశ్రమ యాజమాన్యాలు, పార్టీ నాయకులను స్టేషన్‌లో బలవంతంగా ఉంచి రాత్రి మొత్తం స్టేషన్‌లోనే కూర్చోపెట్టారన్నారు. మరుసటిరోజు 31వ తేది ఉదయం 7 గంటలకు అద్దంకి కోర్టుకు తీసుకువెళ్ళి మధ్యాహ్నం 2.30 గంటల వరకు రిమాండ్ నిమిత్తం హాజరు పర్చకుండా పోలీసులు ఉద్దేశపూర్వకంగానే కాలయాపన చేశారన్నారు. దీనికి వెనుక కుట్రకోణం దాగి ఉందని ఏలూరి సాంబశివరావు ఆరోపించారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు రాజకీయ పక్షపాతం లేకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, పోలీసుపై నమ్మకం పెంచాలని హితవు పలికారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

» ధర్నాలో ఏపీటీఎఫ్ డిమాండ్

ఒంగోలు(విద్య), ఫిబ్రవరి 1: మునిసిపల్ ఉపాధ్యాయులకు సర్వీసు రూల్స్ వెంటనే అమలు చేయడంతో పాటు విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు సీహెచ్‌మంజుల డిమాండ్ చేశారు. మునిసిపల్, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నాకు జిల్లా అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ధర్నాలో మంజుల మాట్లాడుతూ మునిసిపల్ ఉపాధ్యాయుల బదిలీలను ఆనుసరించి పదోన్నతులనువెంటనే చేపట్టాలన్నారు. ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన పట్టణ జనాభాకు అనుగుణంగా మునిసిపల్ పాఠశాలల విస్తరణ జరగలేదని, ప్రభుత్వం చిత్తశుద్ధితో మునిసిపల్ పాఠశాలలను ఆధునీకరించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాసులు మాట్లాడుతూ మునిసిపల్ ఉపాధ్యాయుల పీఎఫ్ సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి బి. రఘబాబు మాట్లాడుతూ మునిసిపాలిటీలు, కార్పొరేషన్లకు ఎంఈవో, డిప్యూటీ డీఈవోల పోస్టులను మంజూరు చేయాలన్నారు.

కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు ఐ.విజయసారథి, నాయబ్‌రసూల్, శేషారావు, కె.తిరుమల, పి. హనుమంతరావు, రాజశేఖరరెడ్డి, లేవీ ప్రసాద్, ఎస్‌కే బషీరున్నీసా, కె.శ్రీనివాసరావు, కె.రవి, ఖాదర్‌బాషా, ఎం.శ్రీనివాసరావు, పి.సుబ్బారావు, టి.సుబ్బారావు, టి.సంజీవరెడ్డి పాల్గొన్నారు.

పచ్చాకు ట్రాక్టర్ బోల్తా.. ఒకరు మృతి

మద్దిపాడు, ఫిబ్రవరి 1: పచ్చాకు ట్రాక్టర్ బోల్తాపడి ఒకరు మృతిచెందిన సంఘటను గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఘడియపూడి కాలువకట్ట ఎగువన గడ్డం చెన్నయ్య అనే రైతుకు పొగాకు పనుల నిమిత్తం రాచవారిపాలెం దళితవాడకు చెందిన పలువురు కూలీలు ట్రాక్టర్‌లో వచ్చారు. ట్రాక్టర్‌కు పచ్చాకు నింపి ఇంటికి వచ్చే క్రమంలో ట్రాక్టర్ బోల్తాపడింది.

ఈ ప్రమాదంలో ట్రాలీ కిందపడి సుదర్శి శోభారాణి (38) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. యాదాల యల్లమ్మ, గోగులమూడి శుభ అనే మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. కూలినాలి చేసుకొని జీవనం సాగిస్తున్న శోభారాణి మృతి చెందడంపై గ్రామంలో విషాదఛాయలు అలుమున్నాయి. జీవనోపాధికి వెళితే జీవితమే పోయిందని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. స్థానికుల సమాచారం మేరకు మద్దిపాడు ఎస్ఐ బుదాల శ్రీకాంత్ సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. మృతదేహాన్ని 108 వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కమిషనర్‌గా అహ్మద్ రషీద్ బాధ్యతల స్వీకరణ



అహ్మద్ రషీద్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మేనేజర్ శ్రీదేవి

అద్దంకి, ఫిబ్రవరి 1: అద్దంకి మున్సిపల్ కమిషనర్‌గా అహ్మద్ రషీద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ కమిషనర్‌గా ఉన్న శ్రీనివాసులు రామచంద్రాపురం బదిలీ కాగా నూజివీడు నుంచి అహ్మద్ రషీద్ వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన రషీద్‌కు మేనేజర్ శ్రీదేవి, సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

చినగంజాం ఎంపీడీవోగా వరప్రసాద్

చినగంజాం, ఫిబ్రవరి 1: చినగంజాం మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారిగా యూబీ వరప్రసాద్ గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. పల్నాడు జిల్లా మాచవరం ఎంపీడీవోగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీవో కె.స్వరూపరాణి గుంటూరు జిల్లాకు బదిలీ అయ్యారు. ఇన్‌చార్జ్ ఎంపీడీవో ఎన్.వేణుగోపాలకృష్ణమూర్తి నుంచి వరప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోని మండల ప్రజాపరిషత్ కార్యలయ సిబ్బంది, ఉపాధిహామీ పథకం కార్యాలయ సిబ్బంది, పలు గ్రామాల గ్రామ కార్యదర్శులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పంగులూరు ఎంపీడీవో మృత్యుబాబు

పంగులూరు, ఫిబ్రవరి 1: పంగులూరు ఎంపీడీవో మృత్యుబాబు నియమితులయ్యారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బుధవారం జరిగిన బదిలీలలో ఉమ్మడి గుంటూరు జిల్లా రొంపిచర్ల మండలం నుంచి పంగులూరుకు బదిలీ అయ్యారు. గురువారం ఆయన విధులు చేపట్టారు.

సంతమాగులూరు ఎంపీడీవోగా కాశయ్య

సంతమాగులూరు, ఫిబ్రవరి 1: సంతమాగులూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జి.కాశయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సాదరణ బదిలీలలో భాగంగా ఆయన సంతమాగులూరుకు బదిలీ అయ్యారు. ఈసందర్భంగా పలువురు నాయకులు, కార్యాలయ సిబ్బంది ఎంపీడీవో జి.కాశయ్యను కలసి అభి నందనలు తెలిపారు.

మార్టూరు ఎస్ఐ బదిలీ

మార్టూరు, ఫిబ్రవరి 1: మార్టూరు ఎస్ఐగా పనిచేస్తున్న ఎం.శ్రీనివాసరావు చినగంజాం స్టేషన్‌కు బదిలీ అయ్యారు. మూడు నెలల క్రితమే ఆయన ఇక్కడికి వచ్చారు. గురువారం సాయంత్రం ఆయన మార్టూరు నుంచి రిలీవ్ అయ్యారు.

ఈపూరుపాలెం ఎస్సైగా శివకుమార్

చీరాలటౌన్, ఫిబ్రవరి 1: ఈపూరుపాలెం ఎస్సైగా ఎంవీ శివకుమార్‌ను నియమిస్తూ ఉన్నతాధికారులు గురువారం ఉత్తర్వులు విడుదల చేశారు. చీరాల వన్‌టౌన్ ఎస్సైగా వేమనను నియమించారు. ప్రస్తుతం వీరిద్దరు జిల్లా వేకెన్సీ రిజర్వులో ఉన్నారు. సోమవారం వీరు బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇప్పటివరకు ఈపూరుపాలెం ఎస్సైగా ఉన్న పెనుమాల జనార్దన్ కర్లపాలెం ఎస్సైగా బదిలీ అయ్యారు.

ఎస్‌హెచ్‌వోగా రాజశేఖర్ రెడ్డి

మార్టూరు, ఫిబ్రవరి 1: మార్టూరు స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా ఎస్సీ రాజశేఖర్ రెడ్డి గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. గుంటూరులో స్పెషల్ బ్రాంచ్‌లో పనిచేస్తున్న ఆయన మార్టూరుకు బదిలీ అయ్యారు.

దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం



మసీదు సెంటర్లో నూతనంగా వేసిన సీసీ రోడ్డు

చీరాల, ఫిబవరి 1: స్థానిక మసీదు సెంటర్లో నూతనంగా నిర్మించిన డ్రైయిన్లు, సీసీ రోడ్డుతో దశాబ్దాలకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్య పరిష్కారమైంది. గతంలో ఏ చిన్నపాటి వర్షం వచ్చినా అక్కడ వర్షపునీటితో చెరువును తలపించేది. దీంతో వాహనచోదకులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈనేపథ్యంలో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి ప్రత్యేక దృష్టి సారించారు. గతంలో నిర్మించిన డ్రైయిన్లు సరైన గమనంలో లేకపోవటంతో మురుగు పారుదల సక్రమంగా ఉండేదికాదు. ఒకింత ఆలస్యం అయినా సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారం కావాలనే ఉదేద్దశంతో డ్రైయిన్లు, సీసీ రోడ్ల పనులను రెంటింటిని సమతూకంగా చేపట్టంతో ఎట్టకేలకు దీర్ఘకాలిక సమస్య పరిష్కారమైంది.

సబ్సిడీతో బోట్లు, వలలు, ఇంజన్లు పంపిణీ

చినగంజాం, ఫిబ్రవరి 1: మత్స్యకారులకు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా 60 శాతం సబ్సిడీతో బోట్లు, వలలు, ఇంజన్లు అందజేయనున్నట్లు గ్రామ మత్స్య సహాయకులు ఎస్.పుల్లారావు తెలిపారు. పల్లెపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని తూర్పు పల్లెపాలెం రామాలయం ఆవరణలో ఎనిమిదో విడత మత్స్య సాగుబడిపై గురువారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సముద్రంలో వేటచేసే సమయంలో ప్రతి బోటులో సముద్ర రక్షణ పరికరాలైన లైఫ్ జాకెట్లు, లైఫ్ బాయిలు, జీపీఎస్ హ్యాండ్ సెట్లు కలిగి ఉండాలని పుల్లారావు సూచించారు. మత్స్యకారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న సదుపాయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సాగరమిత్రులు జి.లావణ్య పి.తేజస్విని, గ్రామ పెద్దలు, బోటు యజమానులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

నేడు మార్టూరులో విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభం

మార్టూరు, ఫిబ్రవరి 1: మండల కాంప్లెక్స్ వద్ద రూ.2.5 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని శుక్రవారం ప్రారంభిస్తున్నారు. ఈ సబ్‌స్టేషను ద్వారా మార్టూరు గ్రామంలో జాతీయరహదారికి పడమర వైపున ఉన్న విద్యానగర్, మద్ది సీతాదేవి కాలనీ, నాగరాజుపల్లి రోడ్డు, ఎంఎల్‌పీ కంపెనీ ఏరియా, బాలాజీ అపార్ట్‌మెంట్ ఏరియా, సంపత్ నగర్, తదితర కాలనీలలో లోఓల్టేజీ సమస్య తీరుతుంది.

ఇసుక అక్రమ తవ్వకాలపై నేడు చలో చినగంజాం

చినగంజాం, ఫిబ్రవరి 1: మండలంలో జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలపై జనసేన పార్టీ నిరంతర పోరాటం చేస్తున్నట్లు ఆపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయకుమార్ అన్నారు. స్థానిక సోపిరాల రైల్వే గేటు సెంటర్‌లో జనసేన మండల పార్టీ ఆధ్వర్యంలో చలో చినగంజాం గోడ పత్రికను గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చినగంజాం ప్రాంతంలోని ప్రభుత్వ భూములలో జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలపై శుక్రవారం చలో చినగంజాం కార్యక్రమానికి పిలుపు నిచ్చినట్లు చెప్పారు. అధికార పార్టీ నాయకులు విచ్చలవిడిగా తవ్వకాలు జరుపుతూ ప్రకృతి విధ్వంసం చేస్తున్నారని మండిపడ్డారు. అధికారుల కళ్ళ ఎదుటే ప్రభుత్వ భూములలో అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు జరుపుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని అన్నారు. స్థానికంగా ఉన్న సహజ వనరలని కాపాడుకోవడంలో భాగంగా మన ఊరు- మన ఇసుక- మన బాధ్యత అనే నినాదంతో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.


జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యుడు బుడే కన్నుమూత



మహమ్మద్ బుడే (ఫైల్)

మార్టూరు, ఫిబ్రవరి 1: శ్రీవిఘ్నేశ్వర కూరగాయల వర్తక సంఘం మాజీ అధ్యక్షుడు, ఉమ్మడి ప్రకాశం జిల్లా మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యుడు షేక్ మహ మ్మద్ బుడే (59) అనారోగ్యంతో గురువారం వేకువజామున మృతి చెందాడు. కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఇటీవల హైదరాబాదులో చికిత్స పొందుతున్నారు. బుధవారం రాత్రి పరిస్థితి విషమంగా మారడంతో మార్టూరుకు తీసుకువస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఆయనకు భార్య, కు మారుడు, కుమార్తె ఉన్నారు.

మార్టూరు ప్రాంతంలో కూరగాయల బుడేగా రైతులకు, రాజకీయ నాయకులకు, ప్రజానీకానికి అందరికీ ఆయన సుపరితుడు. చుట్టుపక్కల బాపట్ల, ప్రకాశం, పల్నాడు, గుంటూరు తదితర జిల్లాలో దేవాలయాల ధ్వజస్తంభాల ప్రతిష్ఠ, మాలధారులకు అన్నదానం, తదితర కార్యక్రమా లకు ఆయన గత 20 ఏళ్లనుంచి ఉచితంగా వేలాది రూపాయల విలువైన కూరగాయలను పంపించేవాడు. రోటరీ సభ్యునిగా పలు సేవాకార్యక్రమాలలో పాల్గొన్నాడు. మార్కెట్ యార్డు ఉపాధ్యక్షుడిగా కూడా పనిచేశాడు. గురువారం ఉదయం ఆయన స్వగృహంలో బుడే మృతదేహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



నిరాశ నిస్పృహ



• నిర్మలమ్మ బడ్జెట్‌పై అన్నివర్గాల్లో అసహనం

కేంద్ర విత్త మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌పై అన్ని వర్గాల ప్రజల్లో నిరాశ, నిస్పృహ నెలకొంది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నిర్మలమ్మ వరాలు కురిపిస్తుందని అందరూ భావించారు. అయితే, అందుకు భిన్నంగా బడ్జెట్ ఉండటంతో వేతనజీవులు, అన్నదాతలు, పింఛనర్లు తదితర వర్గాలు నిరాశ చెందాయి. పూర్తిస్థాయిలో బడ్జెట్ వివరాలు తెలియకపోయినా సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిన అంశాలను తెలుసుకుని అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు 'ఆంధ్రజ్యోతి'తో తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

- నెల్లూరు (హరనాథపురం)

వేతన జీవులకు తీవ్ర నిరాశ



కేంద్ర బడ్జెట్ సామాన్య వేతన జీవులకు తీవ్ర నిరాశ కలిగించింది. పెరిగిన ధరలు, ప్రస్తుత ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో ఉంచుకొని పాత పన్ను విధానంలో మార్పులు చేసి ఉంటే మధ్యతరగతి, సామాన్య వేతన జీవులకు మేలు చేకూరి ఉండేది. విద్యారంగానికి ఆశించిన స్థాయిలో నిధులు కేటాయించలేదు. సేవింగ్స్ పరిమితిని రూ. 2.5లక్షలకు పెంచుతారనుకొంటే అదీనూలేదు.

- అల్లంపాటి సురేంద్రరెడ్డి, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు

ఈపీఎఫ్ పెన్షన్ దారులకు నిరాశ



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశవ్యాప్తంగా ఉన్న 60 లక్షల మంది ఈపీఎఫ్ పెన్షన్‌దారులను నిరాశకు గురిచేసింది. నెలకు రూ.వెయ్యి నుంచి రూ.3000 పెన్షన్ పొందుతూ అంతా దుర్భర జీవితం గడుపుతున్నారు. వారి పెన్షన్‌ను పెంచాలి.

- ఎం. కాంతారావు, విశ్రాంత ఉద్యోగి, ఎన్‌డీసీసీబీ

పేదల బడ్జెట్



పార్లమెంటులో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. రైతులకు కూడా మేలు చేకూరుతుంది. 2047 నాటికి రికసిత్ భారత్ సాధిస్తాం అని చెప్పటం ఆనందదాయకం.

- ఎన్. రేఖారాణి, న్యాయవాది

వైద్యఖర్చుల మినహాయింపు ఏదీ!?



నూతన పన్ను విధానంలో పెరుగుతున్న వైద్య ఖర్చులను దృష్టిలో పెట్టు కోలేదు. ఖర్చులను దృష్టిలో పెట్టుకొని పెన్షనర్లకు ప్రత్యేక వైద్య ఖర్చుల మినహా యింపు ప్రకటించి ఉంటే బాగుండేది.

- పాముల సాయి ప్రసాద్, రిటైర్డు తెలుగు అధ్యాపకులు

ఆయుష్మాన్ భారత్‌కు భారీ కేటాయింపు



ఆయుష్మాన్ భారత్‌కు బడ్జెట్‌లో రూ.7500 కోట్లు కేటాయించడం హర్షదాయకం. అలాగే ఆహార, ప్రజా పంపిణీ వ్యవస్థకు బడ్జెట్‌లో రూ2.13 లక్షల కోట్ల కేటాయింపు బాగుంది. ప్రత్యక్ష, పరోక్ష పన్నుల్లో ఎలాంటి మార్పు చేయలేదు. పేదలకు ఎలాంటి గ్యారెంటీ లేని రుణాలు అందిస్తామని చెప్పడం హర్షదాయకం.

-వి. సత్యనారాయణ, అధ్యక్షుడు, నెల్లూరు ఆటోమొబైల్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

ఉద్యోగులకు ఒరిగిందేమిలేదు



పాత పన్ను విధానంలో 80 సీసీ కింద మినహాయింపు పెంపు ఉంటుందని ఆశించాము. పాత, కొత్త పన్ను విధానాలు రెండింటిలోనూ గత సంవత్సరంతో పోలిస్తే మార్పులు లేవు. ఈ బడ్జెట్ వల్ల ఉద్యోగులకు ఒరిగిందేమీ లేదు.

- వై. రమణారెడ్డి, ఏపీజీఈఏ జిల్లా అధ్యక్షుడు

రైతులను నిరాశ పరచిన బడ్జెట్



కేంద్ర బడ్జెట్ వ్యవసాయ రంగాన్ని, రైతులను తీవ్ర నిరాశ పరచింది. దేశ జనాభాలో 60శాతం ఆధారపడ్డ వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడం సరికాదు. బడ్జెట్ మొత్తంలో 2.66శాతం మాత్రమే వ్యవసాయ రం గానికి కేటాయించారు. వ్యవసాయ రుణాల మాఫీ, పీఎం కిసాన్ నగదు పెంపు, డీజిల్‌పై 50శాతం సబ్సిడీ, స్వామినాథన్ కమిటీ సిఫార్సుల మేరకు మద్దతు ధరలు, విద్యుత్ చట్ట సవరణ రద్దు, పోలవరం ప్రాజెక్టు నిధులు వంటి రైతుల డిమాండ్లపై ఎలాంటి స్పందన లేదు. బియ్యం ధరల నియంత్రణకు చర్యలు తీసుకుంటామని చెప్పడం వల్ల ధాన్యం ధరలు మళ్లీ తగ్గే అవకాశం ఉంది. రైతులకు మొండి చెయ్యి చూపారు

- కోటిరెడ్డి, ఏపీ రైతు సంఘాల సమాఖ్య అధ్యక్షుడు

బకాయిలు చెల్లించకుంటే బుద్ధిచెబుతాం

• యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

నెల్లూరు (విద్య), ఫిబ్రవరి 1 : ఉపాధ్యాయులకు సంబంధించిన ఆర్థిక బకాయిలు చెల్లించకుంటే వైసీపీ ప్రభుత్వానికి తగిన రీతిలో బుద్ధి చెబుతామని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. కలెక్టరేట్ ఎదుట యూటీఎఫ్ చేపట్టిన రిలే నిరా హార దీక్షలో రెండవ రోజు గురు వారం ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్థిక బకాయిల సాధన కోసం రెండు నెలలుగా వివిధ రూపా ల్లో పోరాటాలు చేపట్టి చివరకు నిరాహార దీక్ష చేస్తున్నామని చెప్పారు. ఉద్యోగులు దాచు కున్న నగదును తిరిగి ఇవ్వకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వానికి అంతిమ ఘడియలు ఆసన్నమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షప్రధాన కార్యద ర్శులు వీవీ శేషులు, జీవీ చలపతిశర్మ, ఉపాధ్య క్షులు ఎంసీ అచ్చయ్య, కోశాధికారి ఏ మురళీధర్ రావు, కార్యదర్శులు మధుసూదన్‌రావు, సురేంద్ర బాబు, దయాకర్, మాజీ కార్యదర్శి కే పరంధామ య్య, పెన్షనర్స్ సంఘం జిల్లా నేత ఎం మస్తానయ్య పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న యూటీఎఫ్ నాయకులు

ధైర్యంగా ఉండండి..

మృతుల కుటుంబాలకు భువనేశ్వరి భరోసా

కార్యకర్తలే టీడీపీకి బలం, వారిని కాపాడుకుంటాం

మేమున్నాం!



'కార్యకర్తలే పార్టీకి బలం.. వారిని కంటికి రెప్పలా కాపాడుకోవడమే మా కర్తవ్యం.. మన నాయకుడు చంద్రబాబు కోసం ప్రాణాలు వదిలిన కుటుంబాలకు ధైర్యం చెప్పేందుకే వచ్చాను. ఆయా కుంటుంబాలకు అండగా ఉంటాము. అన్ని విధాలుగా వారిని ఆదుకుంటాము. మృతుల కుటుంబంలోని పిల్లల చదవులకు అవసరమైన అన్ని సహాయ, సహకారాలు అందిస్తాము. ధైర్యంగా ఉండండి.. పార్టీ ఎప్పుడూ మీతోనే ఉం టుంది.' అంటూ నారా భువనేశ్వరి బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు.

నెల్లూరు (విద్య/వైద్యం), ఫిబ్రవరి 1 : టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక మరణించిన బాధిత కుటుంబాలను ఆయన సతీమణి నారా భువనేశ్వరి గురువారం పరామర్శించారు. 'నిజం గెలవాలి' కార్యక్రమం పేరిట ప్రజల ముందుకు వెళుతున్న ఆమెకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు బ్రహ్మరథం పడుతున్నారు. రెండవ రోజు గురువారం మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి తామంతా ఉన్నామంటూ భరోసా ఇవ్వడంతోపాటు ఒక్కో కుటుంబానికి రూ.3లక్షల ఆర్థిక సాయం అందచేశారు. 'నిజం గెలవాలి' పేరిట జిల్లాలో పర్యటిస్తున్న భువనేశ్వరి గురువారం కందుకూరు, ఉదయగిరి, నెల్లూరు రూరల్, సిటీ నియోజకవర్గాల్లో పర్యటించారు. నగరంలోని వెంకటరెడ్డి నగర్‌కు చెందిన చంద్రబాబు వీరాభిమాని రేగల వెంకయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అధైర్యపడవద్దని, ఏ అవసరం వచ్చినా పార్టీ పెద్దలని సంప్రదించాలని కోరారు. అలాగే ఇరుకళల పరమేశ్వరి ఆలయం వద్ద ఉన్న గిరిజన కాలనీలో పూల సుబ్బారావు కుటుంబాన్ని కూడా భువనేశ్వరి ఓదార్చారు. మృతుడి కుమారుడు శ్రీనివాసులు తమ గిరిజన కాలనీకి టీడీపీ ప్రభుత్వం రాజీవ్‌గృహాల వద్ద 3 ఎకరాలు కేటాయించిందని, అయితే వైసీపీ ప్రభుత్వం ఆ స్థలాన్ని ఎలాగైనా కైవసం చేసుకోవాలని చూస్తోందని ప్రస్తుతం హైకోర్టులో కేసు నడుస్తున్నట్లు తెలిపారు. దీనికి భువనేశ్వరి మాట్లాడుతూ ఈ విషయాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకువెళతానని చెప్పారు. టీడీపీ అధికారంలోకి వస్తే వెంటనే సమస్యను పరిష్కరించనున్నట్లు తెలిపారు.

● ఘన స్వాగతం

నెల్లూరులో తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులతోపాటు మహిళలు తరలివచ్చి భువనేశ్వరి స్వాగతం పలికారు. అందరినీ చిరునవ్వుతో పలకరిస్తూ అభివాదం చేస్తూ అందరితో ఫొటోలు, సెల్ఫీలు తీసుకున్నారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ, మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాధయ్య, కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి, మాజీ మేయర్ భానుశ్రీ, నాయకులు మమతారెడ్డి, కనపర్తి గంగాధర్, సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, షాబీర్‌ఖాన్, గుద్దేటి చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పొంగిన అభిమానం

గుడ్లూరు/కొండాపురం : మండల కేంద్రమైన గుడ్లూరులో భువనేశ్వరిని చూసేందుకు ప్రజలు తరలివచ్చి ఘనస్వాగతం పలికారు. అనంతరం కర్పూరపు సుబ్రహ్మణ్యం, పువ్వాడి చిన వెంకయ్య, దారకానిపాడు ఎస్సీకాలనీకి చెందిన దగ్గుమాటి వెంకటేశ్వర్లు కుటుంబాలను పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఒక్కో కుటుంబానికి రూ.3 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేశారు. పలుచోట్ల భువనేశ్వరి మాట్లాడుతూ కార్యకర్తలు, అభిమానులే టీడీపీకి బలమని, వీరిని కాపాడుకోవడమే కర్తవ్యంగా నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమి స్తున్నారని అన్నారు. ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు నూకసాని బాలాజీ, కందుకూరు ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ నాయకులు బి. విజయ్‌కుమార్, దివి శివరాం తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొండాపురం మండలం కొమ్మి గ్రామంలోని తాటిపర్తి సుధాకర్ కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. అంతకముందు ఉదయగిరి టీడీపీ ఇన్‌చార్జి బొల్లినేని వెంకట రామారావు, నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖరరెడ్డి, కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గుడ్లూరులో తనను చూసేందుకు వచ్చిన అభిమానులకు అభివాదం చేస్తున్న భువనేశ్వరి



నెల్లూరులో వెంకయ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న భువనేశ్వరి, చిత్రంలో పార్టీ నేతలు సోమిరెడ్డి, అజీజ్, శ్రీధర్‌రెడ్డి తదితరులు



గుడ్లూరు : కమ్మపాలెంలో చిన్న వెంకయ్య కుటుంబంతో..



కొండాపురం : సుధాకర్ భార్య వెంగమ్మకు చెక్కు ఇస్తూ..



కందుకూరులో మహిళల నుంచి గులాబీ స్వీకరించి..



నెల్లూరు : భువనేశ్వరితో మాట్లాడుతున్న కోటంరెడ్డి

డీఎస్పీల బదిలీ

నెల్లూరు(క్రైం), ఫిబ్రవరి 1 : రాష్ట్ర వ్యాప్తంగా పలువురు సివిల్, ఏఆర్ డీఎస్పీలను బదిలీ చేస్తూ రాష్ట్ర డీజీపీ కేవీ రాజేంద్రనాథ్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. అందులో భాగంగా జిల్లాలో పనిచేస్తున్న పలువురు డీఎస్పీలు బదిలీ అయ్యారు. అలాగే, డీఎస్పీ గా ఉద్యోగోన్నతి పొందిన పలు వురు సీఐలు పోస్టింగ్ పొందారు.

పేరు	ప్రస్తుతం	బదిలీ
ఏ రామచంద్ర	కందుకూరు	ఎస్‌బీ, ప్రకాశం
ఏ శివాజీరాజా	సీఐడీ (అటాచ్‌డ్ సీసీఎస్ నెల్లూరు)	సీఐడీ
వై శ్రీనివాసరావు	సిఐడి(అటాచ్‌డ్ నెల్లూరు ఎస్సీఎస్టీ సెల్)	సిఐడి
సీ విజయభాస్కర్	డీజీ కార్యాలయం	నెల్లూరు రైల్వే
ఆయుదాల శ్రీనివాసరావు	సీసీఎస్ నంద్యాల	కందుకూరు
టీ సాయినాథ్	కర్నూల్ రేంజ్ (పదోన్నతి)	దిశ, నెల్లూరు
ఏఆర్ విభాగం		
జీ మహాత్మాగాంధీ	డీఏఆర్, నెల్లూరు	డీఏఆర్, పల్నాడు
ఎస్ చంద్రమోహన్	హోమ్‌గార్డ్స్, నెల్లూరు	డీఏఆర్, బాపట్ల
పీ వెంకటేశ్వరరావు	డీఏఆర్, ఒంగోలు	డీఏఆర్, నెల్లూరు

ఆర్‌ఎస్‌ఐలు..

గుంటూరు రేంజ్ పరిధిలోని పలువురు ఆర్‌ఎస్‌ఐలను బదిలీలు చేస్తూ ఐజీ పాలరాజు ఉత్తర్వులు జారీ చేశారు. గుంటూరు జిల్లా నుంచి జీ రాజారత్నం, వెంకటేశ్వరరావు, జీ వెంకటేశ్వర్లు, బీ సుధీర్‌కుమార్, పల్నాడు జిల్లా నుంచి పీ ఏసురాజు, ప్రకాశం జిల్లా నుంచి వై శివరామకృష్ణ ప్రసాద్, ఎం శ్యావ్య, ఎం సునీల్‌బాబు బదిలీపై జిల్లాకు వస్తున్నారు. జిల్లాలో పనిచేస్తున్న పీ నారాయణరెడ్డి, కే కృష్ణప్రసాద్, ఎం తిరుమలరెడ్డి, ఆర్ నాగరాజు గుంటూరు జిల్లాకు, పీ చంద్రమౌళి, ఎం హరికృష్ణ పల్నాడు జిల్లాకు, ఎస్ రాజశేఖర్, వీ సురేష్‌బాబు ప్రకాశం జిల్లాకు బదిలీ అయ్యారు.

ఎంపీడీవోలకు మండలాల కేటాయింపు

నెల్లూరు (జడ్పీ), ఫిబ్రవరి 1 : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని ఎంపీడీవోలను బదిలీ చేసిన ప్రభుత్వం ఇతర జిల్లాల ఎంపీడీవోలను జిల్లాలో నియమించింది. చిత్తూరు, ప్రకాశం జిల్లాల నుంచి 31 మంది ఎంపీడీవోలు రావడంతో వారికి మండలాలు కేటాయిస్తూ జడ్పీ సీఈవో చిరం జీవి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

1. రాపూరు	- సీ గంగయ్య
2. కోట	- ఎం శంకరయ్య
3. సైదాపురం	- జీ సుధాకర్
4. ఏఎస్ పేట	- కే వెంకటేశ్వర్లు
5. నాయుడుపేట	- ఏ ప్రేమ్ రాజ్‌కుమార్
6. ఇందుకూరుపేట	- వీఆర్ నాగరాజ
7. అనంతసాగరం	- షేక్ తాజ్ మాస్రూర్
8. తోటపల్లిగూడూరు	- కేఎస్ బాలాజీ
9. సంగం	- పీ శేషగిరి రావు
10. బాలయపల్లి	- వీ అరుణ
11. చిల్లకూరు	- పీ భానుమూర్తి రావు
12. కలువాయి	- పీఎంఆర్ ప్రభాకర్
13. పెళ్లకూరు	- కే సురేష్ బాబు
14. సూళ్లూరుపేట	- పీ చంద్రమౌళి
15. ఓజిలి	- కే శ్రీనివాసులు
16. పొదలకూరు	- ఎస్ఏ మొహమ్మద్ రఫీ
17. చిట్టమూరు	- పీ సాయి లహరి
18. గూడూరు	- కే రామచంద్రా
19. దొరవారిసత్రం	- వో శివరాజు
20. వెంకటగిరి	- డీ నీలకంఠేశ్వర్ రెడ్డి
21. డక్కిలి	- సీ లీలా మాధవి
22. సీతారామపురం	- ఎస్ అబ్దుల్ కలామ్ ఆజాద్
23. మర్రిపాడు	- ఎస్ మనోహర్ రాజు
24. బోగోలు	- షేక్ జమీవుల్లా
25. కలిగిరి	- టీవీ కృష్ణకుమారి
26. బుచ్చిరెడ్డిపాళెం	- ఆర్ఎం రాజ్యలక్ష్మి
27. దగదర్తి	- డీ సురేష్ బాబు
28. కొడవలూరు	- వీ ప్రద్యుమ్న కుమార్
29. జలదంకి	- కే రాజశేఖర్‌రావు
30. కొండాపురం	- పీ సుజాత
31. కోవూరు	- బీ రామాంజనేయులు

సోమశిలలో 25.439 టీఎంసీల నీరు

అనంతసాగరం, ఫిబ్రవరి 1: సోమశిల పూర్తిసామర్థ్యం 77.988 టీఎంసీలు కాగా గురువారం నాటికి జలాశయంలో 25.439 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. దిగువ డెల్టాకు 2,350, ఉత్తర కాలువకు 500, దక్షిణ కాలువకు 200 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నారు.

రూ.4 కోట్ల భూమిని భోంచేశారు!

• యథేచ్ఛగా ప్రభుత్వ భూమి ఆక్రమణ • ఆపై అక్రమంగా రిజిస్ట్రేషన్

• రెవెన్యూ సిబ్బందితో అక్రమార్కుల కుమ్మక్కు

7

వ్యాపారుల గుట్టు.. తనిఖీలతో రట్టు!

• ప్రయాణికుల ముసుగులో నగదు రవాణా

• పోలీసుల తనిఖీలలో వెలుగులోకి

• ఒక్కరోజే రూ.7కోట్లకుపైగా నగదు స్వాధీనం

• చెన్నై, తిరుపతిలలో బంగారం కొనుగోలుకే..

• విచారణలో వెలుగులోకి వచ్చిన వైనం

నెల్లూరు (క్రైం), ఫిబ్ర వరి 1 : ఎన్ని కలు సమీపిస్తు న్న వేళ జిల్లావ్యాప్తంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. పోలీసులు తనిఖీలతో బిల్లులు లేకుండా ప్రభు త్వాన్ని మోసం చేస్తూ పలువురు బంగారు వ్యాపారులు చేస్తున్న చట్ట వ్యతిరేక చర్యలు వరుసగా వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల రేల్వే పోలీసులు బిల్లులు లేకుండా రూ.కోటికి పైగా విలువ చేసే బంగారు ఆభరణాలు, నగదును స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా నెల్లూరు, వెంకటాచలం పోలీసులు గురువారం చేపట్టిన తనిఖీల్లో 15 మంది ప్రయాణికుల ముసుగులో రూ.7.23 కోట్లకు పైగా నగదును సీజ్ చేశారు. పట్టుబడిన వారంతా కాకినాడ, రాజమండ్రి, నరసారావుపేట వాసులుగా గుర్తించారు. ప్రయాణికుల ముసుగులో చెన్నై, తిరుపతి ప్రాంతాలకు బంగారం కొనుగోలు చేసేందు సరైన పత్రాలు లేకుండా నగదును తరలిస్తున్నారని పోలీసుల విచారణలో తేలింది. ఈ మేరకు నెల్లూరులోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాలులో నగర, రూరల్ డీఎస్పీలు శ్రీనివాసరెడ్డి, వీరాంజనేయ రెడ్డి స్వాధీనం చేసుకున్న నగదు పూర్వాపరాలను వివరించారు.

● ఎన్నికల సమీపిస్తున్న నెల్లూరులోని ఆత్మకూరు బస్టాండు వద్ద నవాబుపేట సీఐ ఎమ్ బాబి, ఎస్ఐ బి శివప్రకాష్‌లు తమ సిబ్బందితో తనిఖీలు చేస్తుండగా రాజమండ్రికి చెందిన లచ్చిరెడ్డి అప్పారావు, బి పవన్, సురా దుర్గాప్రసాద్, బొబ్బిల్లి శ్రీరామ్‌కృష్ణ, కాకినాడకు చెందిన తోట తాతరావు, తోట రమేష్, తోట సత్యవేణి, పుప్పల మణికంఠలను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద బ్యాగులను పరిశీలించగా రూ.4,38,50,000 నగదును గుర్తించారు. వారి వద్ద ఎలాంటి బిల్లులు లేకపోవడంతో నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాగే నవాబుపేట పోలీసులు రైల్వేస్టేషన్ తూర్పు వైపు మెయిన్ గేటు వద్ద పోలీసులు తనిఖీ చేస్తుండగా రాజమండ్రికి చెందిన కె వికాస్, బి నరసింహం, వి సత్యనారాయణ, పి అరవింద్‌లను అదుపులోకి తీసుకుని, బిల్లులు లేని రూ.1,44,50,000 నగదును స్వాధీనం చేసుకున్నారు.

● వెంకటాచలం టోల్‌ప్లాజా వద్ద

వెంకటాచలం సీఐ బి అంకమరావు తమ సిబ్బందితో వెంకటాచలం టోల్‌ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టు వద్ద విజయవాడ నుంచి పుదుచ్చేరి వెళుతున్న శ్రీకృష్ణ ట్రావెల్స్ బస్సులో తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో పల్నాడు జల్లికు చెందిన దూదేకుల జిలాని, షేక్ దావూద్, షేక్ అర్షద్‌ల నుంచి రూ.1,40,50,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. నగదుకు సంబంధించిన రశీదులు చూపలేక పోవడంతో పెద్ద మనుషుల సమక్షంలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

• బంగారు కొనుగోలు చేసేందుకు

ప్రభుత్వం కళ్లుగప్పి అక్రమ మార్గాలలో బంగారం కొనుగోలు చేసేందుకు ప్రయాణికుల ముసుగులో అధిక మొత్తంలో నగదును తరలిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. కాకినాడ, రాజమండ్రి, పల్నాడు జిల్లాలు, విజయవాడ ప్రాంతాలకు చెందిన పలువురు వ్యాపారులు చట్ట వ్యతిరేక మార్గాలలో ఎలాంటి బిల్లులు లేకుండా చెన్నై, తిరుపతి ప్రాంతాల నుంచి బంగారు కొనుగోలు చేసి వాటిని అక్రమంగా తరలించి వ్యాపారం చేస్తున్నట్లు నిర్ధారించారు. తదుపరి విచారణ నిమిత్తం ఆదాయపన్ను అధికారులకు నగదును అప్పగించామని డీఎస్పీలు తెలిపారు. భారీగా నగదును సీజ్ చేసిన సిబ్బందిని వారు అభినందించారు. ఈ సమావేశంలో నవాబుపేట, వెంకటాచలం ఇన్‌స్పెక్టర్లు ఎం బాబి, బి అంకమ్మ, నవాబుపేట ఎస్‌ఐ శివప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న రూ.7.23 కోట్ల నగదు

చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర భవిష్యత్తు : బొల్లినేని



టీడీపీలో చేరిన వారితో బొల్లినేని, చెంచలబాబు, మన్నేటి

ఉదయగిరి రూరల్, ఫిబ్రవరి 1: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారంటీ ఉంటుందని మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు పేర్కొన్నారు. గురువారం మండలంలోని జీ.చెరువుపల్లి గ్రామంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ప్రజాదీవెన యాత్ర చేపట్టి ఇంటింటా మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని బడబాగ్ని చినరామరాజు, ఓంకారం వెంకటరామారాజు, తంబులూరి వెంకటేష్, మంచాల శ్రీనివాసులు, కోసినిపోగు రాజు, మంచాల వెంకటయ్య, శ్రీనివాసులు, నాగాంజనేయులు, వెంకటయ్య తదితర 40 కుటుంబాలు పార్టీలో చేరారు. వారికి బొల్లినేని పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. జగన్ రాక్షస పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కావాలన్నారు. ప్రతిఒక్కరూ ఒక సైనికుడిలా పనిచేసి జరగనున్న ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచలబాబుయాదవ్, నియోజకవర్గ పరిశీలకుడు వికాస్‌హరికృష్ణ, మండల టీడీపీ కన్వీనర్ బయ్యన్న, టీడీపీ నాయకులు బొజ్జా నరసింహులు, నల్లిపోగు రాజా, ఓబులరెడ్డి, గూడూరు వెంకటేశ్వరరావు, కప్పా శ్రీనివాసులు, బాబు, అర్షద్, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు జయహో బీసీ సమావేశం

స్థానిక చెంచలబాబు అతిథిగృహంలో శుక్రవారం ఉదయగిరి, వరికుంటపాడు మండలాల జయహో బీసీ సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల టీడీపీ కన్వీనర్ చింతనబోయిన బయ్యన్న గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు, మాజీ జడ్పీ చైర్మన్ చెంచలబాబుయాదవ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కె.శ్రీనివాసులు, నియోజకవర్గ పరిశీలకులు వికాస్‌హరికృష్ణలు పాల్గొంటారన్నారు. కావున ఆయా మండలాల్లోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

అంగన్‌వాడీలకు నియామక పత్రాల అందజేత



నియామకపత్రాలు అందజేస్తున్న సీడీపీవో లావణ్య

ఉదయగిరి, ఫిబ్రవరి 1: ఉదయగిరి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని సీతారామపురం, ఉదయగిరి మండలాల్లో ఎంపికైన అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలకు గురువారం సీడీపీవో పచ్చవ లావణ్య నియామక పత్రాలు అందజేశారు. గుడినరవ, గంధంవారిపల్లి కేంద్రాలకు కార్యకర్తలు, ఉదయగిరి, చెర్లోపల్లి, బసినేనిపల్లి ఆయా పోస్టులకు నియామక పత్రాలు అందజేశారు.

పాఠశాలల తనిఖీ

ఉదయగిరి రూరల్, ఫిబ్రవరి 1: విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధన చేయాలని ఎంఈవోలు మస్తాన్‌వలి, శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం వారు మండలంలోని సున్నంవారిచింతల, తిరుమలాపురం, పుల్లాయపల్లి పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సంబంధిత రిజిస్టర్లతోపాటు మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్‌రూమ్ పరిశీలన

ఉదయగిరి, ఫిబ్రవరి 1: పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ వసతిగృహంలో స్ట్రాంగ్‌రూమ్‌ను గురువారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజారమేష్‌ప్రేమ్‌కుమార్ పరిశీలించారు. ఎన్నికల దృష్ట్యా నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల తహసీల్దారులను గుంటూరు, పల్నాడు తదితర ప్రాంతాలకు బదిలీ చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో 1,18,467 పురుషులు, 1,20,091 మహిళలు, 13 థర్డ్‌జెండర్ ఓట్లు ఉన్నాయని తెలిపారు.

మర్రిపాడు ఎంపీడీవోగా మనోహర్‌రావు బాధ్యతల స్వీకరణ

మర్రిపాడు, ఫిబ్రవరి 1: నూతన ఎంపీడీవోగా ఎస్ మనోహర్‌రావు గురువారం బాధ్యతలు చేపట్టారు. అన్నమయ్య జిల్లా కలెక్టరు కార్యాలయంలో ఏవోగా పనిచేస్తూ ఎన్నికల బదిలీల్లో భాగంగా ఆయన మర్రి పాడుకు వచ్చినట్లు తెలిపారు. మండల ప్రజలు, నేతలు తనకు సహకరించాలని కోరారు.

తహసీల్దారుకు సన్మానం



తహసీల్దారు నాగరాజును సన్మానిస్తున్న సిబ్బంది

సంగం, ఫిబ్రవరి 1: స్థానిక తహసీల్దారు వై నాగరాజు ఎన్నికల బదిలీల్లో భాగంగా బాపట్ల జిల్లాకు బదిలీ అయ్యారు. దీంతో ఆయనను కార్యాలయ సిబ్బంది గురువారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. తనకు సహకరించిన సిబ్బందికి తహసీల్దారు నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీలు ప్రవీణ్ కుమార్, అశోక్ కుమార్, కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

ప్రైవేట్ లేఅవుట్ పరిశీలన



సంగంలోని ప్రైవేట్ లేఅవుట్‌ను పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్ సంజనా సిన్హా

సంగం, ఫిబ్రవరి 1: సంగంలోని ఓ ప్రైవేట్ లేఅవుట్‌ను ట్రైనీ కలెక్టర్ సంజనాసిన్హా గురువారం పరిశీలించారు. సంగం ఎర్రచెరువు సమీపంలో ముంబయి రహదారి పక్కన 273 సర్వే నెంబరులో ప్రైవేట్ లేఅవుట్ వేస్తున్నారు. ఈ లేఅవుట్‌లో ప్రభుత్వ భూమి ఉందని జిల్లా రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిట్టు రేణుకారెడ్డి కలెక్టర్‌కు స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు ట్రైనీ కలెక్టర్ లేఅవుట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రెవెన్యూ రికార్డులను తనిఖీ చేశారు. లేఅవుట్ వద్ద వేసిన ఆర్బీ రోడ్డు పోరంబోకు స్థలంలో ఉందని రెవెన్యూ అధికారులే చెప్పడంతో తొలగించమని నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం లేఅవుట్‌పై సాయంత్రానికి నివేదిక పంపమని తహసీల్దారు నాగరాజును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ శాంత, వీఆర్వో కుమార్ పాల్గొన్నారు.

భువనేశ్వరి సభకు తరలిన టీడీపీ నేతలు

వింజమూరు, ఫిబ్రవరి 1: మండల పార్టీ అధ్యక్షుడు గొంగటి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో గురువారం కొండాపురం మండలంలో నిజం గెలవాలి కార్యక్రమంలో నారా భువనేశ్వరి బహిరంగ సభకుమండలంలోని టీడీపీ నాయకులు తరలివెళ్లారు. పలు వాహనాల్లో కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు.

నేడు కలువాయికి రాక

కలువాయి : టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి శుక్రవారం ఉదయం 11గంటలకు కలువాయికి రానున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు జీ వెంకటేశ్వర్లు నాయడు తెలిపారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక మనోవేదనకు గురై మృతిచెందిన బొరిగర్ల చెన్నయ్య కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించనున్నట్లు తెలిపారు. కాగా, గురువారం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మస్తాన్ యాదవ్ బొరగర్ల చెన్నయ్య కుటుంబ సభ్యులను కలసి భువనేశ్వరి వస్తున్న విషయాన్ని తెలియజేశారు. ఆయన వెంట టీడీపీ సీనియర్ నాయకుడు అల్లంపాటి వేణుగోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

టిడ్కో గృహ సముదాయంలో వసతులు కల్పించాలి



తాగునీటి పైపులైను లీకేజీని పరిశీలిస్తున్న సీపీఎం నేత డేవిడ్‌రాజు

ఆత్మకూరు, ఫిబ్రవరి 1 : మున్సిపాల్టీ పరిధిలోని టిడ్కో గృహ సముదాయంలో మెరుగైన వసతులు కల్పించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి కె డేవిడ్‌రాజు కోరారు. గురువారం ఆయన టిడ్కో గృహాలను పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పైపులైను లీకు కావడంతో నీటి సరఫరా సమస్యగా మారిందని, డ్రైనేజి వ్యవస్థ అధ్వానంగా ఉందని, 1056 టిడ్కో గృహాలు ఉంటే కనీసం సగం మంది కూడా నివాసం ఉండే పరిస్థితి లేదన్నారు. ముఖ్యంగా తాగునీటి సౌకర్యం లేకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. టిడ్కో గృహసముదాయంలో మెరుగైన సదుపాయాలు కల్పించకపోతే చలో కలెక్టరేటుకు పిలుపునిచ్చి పోరాడుతామని హెచ్చరించారు.

ఇళ్ల రిజిస్ట్రేషన్ల ప్రారంభం

ఉదయగిరి, ఫిబ్రవరి 1: మండలంలోని 12 సచివాలయాల పరిధిలో పేదలందరికీ ఇళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైందని ఈవోపీఆర్డీ ఎన్ మల్లికార్జున గురువారం తెలిపారు. మండలంలో 900 మందికిపైగా ఇంటి స్థలాలు పొందిన లబ్ధిదారులకు ఇళ్ల రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని, లబ్ధిదారులు సచివాలయ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

గ్రామ జలసంఘం కమిటీలు ఏర్పాటు చేయాలి

ఉదయగిరి రూరల్, ఫిబ్రవరి 1: జలజీవన్ మిషన్ కింద గ్రామ జలసంఘ కమిటీలు ఏర్పాటు చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవీంద్రనాధ్ సూచించారు. గురువారం స్థానిక స్త్రీశక్తి భవనంలో పొదుపు మహిళలు, సచివాలయ సిబ్బందితో సమీక్షించారు. జలజీవన్ మిషన్ కింద పంచాయతీల్లో కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌తోపాటు తొమ్మిది పొదుపు సభ్యులతో సంఘం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ఖాజారంతుల్లా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూహక్కు-భూరక్షపై అవగాహన

ఉదయగిరి, ఫిబ్రవరి 1: మండలంలోని వెంగళరావునగర్ గ్రామంలో గురువారం వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దారు సానా శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు తమ భూమి వివరాలు సంబంధిత సిబ్బందికి అందజేసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతయ్య, పంచాయతీ కార్యదర్శి అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలువురికి ఆర్థిక సాయం

ఉదయగిరి రూరల్, ఫిబ్రవరి 1: మాజీ ఏఎంసీ చైర్మన్, మన ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకట రెడ్డి గురువారం పలువురికి ఆర్థిక సాయం చేశారు. ఉదయగిరి పట్టణం ఎస్సీ కాలనీలో అనారోగ్యంతో బాధపడుతున్న రమణయ్యకు రూ.10 వేలు, నాగిళ్ల వెంకటపతికి రూ.5 వేలు, మాసాయిపేట గ్రామానికి చెందిన రమణయ్య మృతిచెందడంతో ఉత్తరక్రియలకు ఆర్థికసాయం అందజేశారు. అలాగే ఉదయగిరి పట్టణంలో ఎస్టీ కాలనీలో మంచినీటి పథకం మోటార్‌కు తన సొంత నిధులు వెచ్చించి మరమ్మతులు చేయించి కాలనీ వాసుల తాగునీటి కష్టాలు తీర్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొజ్జా నరసింహులు, నల్లిపోగు రాజా, నరసింహా, ఓబులరెడ్డి, గూడూరు వెంకటేశ్వరరావు, గాజుల రంతుజానీ, అర్షద్, బాబు తదిదతరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



ఆత్మకూరు, ఫిబ్రవరి 1 : మండలంలోని కనుపూరుపల్లిలో గురువారం సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం సైడ్ డ్రైన్లను ప్రారంభించారు. అనంతరం ఆయన గ్రామంలో విజయీభవ యాత్ర నిర్వహించి ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్‌గా షేక్ ఫజుల్లుల్లా

ఆత్మకూరు, ఫిబ్రవరి 1: ఆత్మకూరు నూతన మున్సిపల్ కమిషనర్‌గా షేక్ ఫజుల్లుల్లా గురువారం బాధ్యతలు చేపట్టారు. ప్రకాశం జిల్లా చీమకుర్తి మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న ఆయన బదిలీపై ఆత్మకూరు వచ్చారు. విధులు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాల్టీ పరిధిలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా తదితర సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు. అనంతరం ఆయన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన వెంట ఆర్ఐ ఖాసీం ఉన్నారు.

రేపు సామాజిక తనిఖీ ప్రజావేదిక

వరికుంటపాడు, ఫిబ్రవరి 1: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో శనివారం 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీదేవి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ మండలంలో 2022 ఏప్రిల్ నుంచి గతేడాది మార్చి వరకు జరిగిన ఉపాధి హామీ పథకం పనులు, వేతన చెల్లింపులపై గ్రామాల్లో తనిఖీలు చేపట్టి గ్రామసభలు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం పంచాయతీల వారీగా సేకరించిన నివేదికలను ప్రజావేదికలో డీఆర్‌పీలు బహిర్గతం చేయడం జరుగుతుందన్నారు. కావున ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు. పంచాయతీ కార్యదర్శులు తప్పక హాజరుకావాలని కోరారు.

ఆంధ్రజ్యోతి www.andhrajyothy.com

వెల్లువెత్తిన అభిమానం

● భువనేశ్వరిని చూసేందుకు తరలివచ్చిన ప్రజలు



కొండాపురం : కొమ్మి గ్రామంలో మాట్లాడుతున్న నారా భువనేశ్వరి

గుడ్లూరు/లింగసముద్రం/కొండాపురం/కావలి రూరల్ : 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా గుడ్లూరు, లింగసముద్రం, కొండాపురం మండలాల్లో పర్యటించిన టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిని చూసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలతోపాటు అభిమానులు, ప్రజలు, మహిళలు భారీగా తరలివచ్చారు. మండల కేంద్రమైన గుడ్లూరు, దారకానిపాడు గ్రామాల్లో ప్రజలు ప్రత్యేకించి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఘనస్వాగతం పలికారు. అలాగే గుడ్లూరు నుంచి కొండాపురం మండలం కొమ్మి గ్రామానికి వెళుతూ మార్గమధ్యంలో గ్రామ టీడీపీ నాయకులు సోంపల్లి మనోహర్, టీడీపీ కార్యకర్తల వినతి మేరకు కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా భువనేశ్వరి అందరినీ ఆప్యాయంగా పలకరించి ప్రతి కార్యకర్తకి టీడీపీ అండగా ఉంటుందని, పార్టీ గెలుపుకు అంతా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సోంపల్లి శిరీషతోపాటు పలువురు భువనేశ్వరికి శాలువా కప్పి సత్కరించారు. అనంతరం ఆమె ప్రజలకు అభివాదం చేసి, విక్టరీ సింబల్‌ను చూపిస్తూ ప్రజలను ఉత్సాహపరిచారు. భువనేశ్వరి వెంట టీడీపీ నాయకులు దివి సౌభాగ్యం, జనిగర్ల నాగరాజు, చెన్నారెడ్డి మహేష్, పువ్వాడి వేణు, రావూరి వేణు, సోంపల్లి మనోహర్, ఉమ్మనేని నరసింహారావు, ఎంపీటీసీ తూమాటి గిరిజమ్మ, బోయపాటి వెంటేశర్వర్లు, మోతుకూరి పర్వతాలు, మాధవరపు బ్రహ్మయ్య, పి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు. అలాగే కొండాపురం మండలం కొమ్మి గ్రామంలో తాటిపర్తి సుధాకర్ కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరి భవిష్యత్తు కోసం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఆమె వెంట టీడీపీ రాష్ట్రకార్యదర్శి శాంతకుమారి, నాయకులు చెంచలబాబు, తాళ్లపాక అనూరాధ, మాహిళ్లపల్లి ఓంకారం, యారవ క్రిష్ణయ్య, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

● కాకర్ల ఆదుకున్నాడమ్మా...

చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక తన భర్త తాటిపర్తి సుధాకర్ మరణించగా, ఎవరూ పట్టించుకోలేదని కాకర్ల సురేష్ తమను ఆదుకున్నాడని సుధాకర్ భార్య వెంగమ్మ గురువారం నారా భువనేశ్వరితో అన్నారు. తమ కాలనీలోని కొందరు యువకులు సురేష్‌కు చెప్పడంతో తక్షణమే రూ. 50 వేలు ఇవ్వడమేకాక దశదినకర్మకు కూడా ఆర్థిక సహాయం చేశాడని తెలిపింది.

● కొత్తపల్లిలో పైలాన్ సందర్శన

నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా కొండాపురం మండలం కొమ్మి గ్రామం నుంచి నెల్లూరు వెళ్తున్న నారా భువనేశ్వరి గురువారం కావలి మండలం కొత్తపల్లిలో ఏర్పాటు చేసిన యువగళం పైలాన్‌ను సందర్శించారు. ఆమెకు టీడీపీ నాయకులు పొన్నగంటి రవీంద్రనాథ్, రాజా ల ఆధ్వర్యంలో రైతులు, మహిళలు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, నాయకులు గుత్తికొండ కిషోర్, పోతుగంటి అలేఖ్య, శ్రీకాంత్, జ్యోతి బాబురావు, అన్నదాత మణి, దామా మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు. కాగా అలాగే కావలి పట్టణ నాయకులు, మహిళలు భువనేశ్వరికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమెతో ఫొటోలు దిగారు.

నారా భువనేశ్వరితో టీడీపీ నేతల భేటీ



శ్రీగాయత్రి డిగ్రీ కళాశాల విద్యార్థినులతో మాట్లాడుతున్న భువనేశ్వరి



ఎన్టీఆర్ ఫొటోను భువనేశ్వరికి అందజేస్తున్న నూకసాని బాలాజీ, ఇంటూరి తదితరులు

కందుకూరు, ఫిబ్రవరి 1: నిజం గెలవాలి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చి పట్టణ శివార్లలో బుధవారం రాత్రి బసచేసిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరిని గురువారం ఉదయం ఆపార్టీ నాయకులు కలిశారు. నియోజకవర్గ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు, సౌజన్య దంపతులతోపాటు మాజీ ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దివి శివరాం, ఆయన సతీమణి దివి సౌభాగ్య, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆయన సతీమణి సరిత, జిల్లా డెయిరీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, టీడీపీ ఒంగోలు పార్లమెంటు అధ్యక్షుడు నూకసాని బాలాజీ, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తదితరులు ఆమెను కలిసి పార్టీ పరిస్థితులను వివరించారు.

● విద్యార్థినుల ఆత్మీయ స్వాగతం

ఆలావారి కళ్యాణ మండపం వద్ద నుంచి గుడ్లూరు మండలానికి వెళ్లేందుకు బయలుదేరిన భువనేశ్వరికి ఓవీ రోడ్డులో ఉన్న శ్రీగాయత్రీ కళాశాల విద్యార్థినులు ఆత్మీయస్వాగతం పలికారు. దీంతో భువనేశ్వరి కారు ఆపి హాయ్ చిల్డ్రన్స్.. అంటూ చిరునవ్వుతో పలకరించారు. కారు దిగి వారిని పలకరించారు. ఎలా ఉన్నారు, ఏం చదువుతున్నారు, అంతా హ్యాపీయేనా ? అంటూ కుశలప్రశ్నలు వేశారు. వారంతా ముక్తకంఠంతో ఫైన్ మేడమ్ అని సమాధానం చెప్పారు. కందుకూరు నుంచి గుడ్లూరు వెళ్లే మార్గంలోనూ అక్కడి నుంచి కొండాపురం వెళ్లే మార్గంలోని గ్రామాలలోనూ మహిళలు పెద్దఎత్తున భువనేశ్వరికి స్వాగతం పలికారు.

సమాజసేవకే బోగిరి కుటుంబం అంకితం



మణెమ్మ (ఫైల్)

బిట్రగుంట, ఫిబ్రవరి 1: సమాజసేవకే బోగిరి కుటుంబం అంకితమయిందని కావలి టీడీపీ నాయకులు కావ్య కృష్ణారెడ్డి, పసుపులేటి సుధాకర్ అన్నారు. బోగోలు మాజీ సర్పంచు బోగిరి మణెమ్మ ఇటీవల మృతి చెందారు. ఆమె కుటుంబ సభ్యులను గురువారం పలువురు అధికారులు, నేతలు, దళిత,గిరిజన నాయకులు పరామర్శించారు. మణెమ్మకు నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుగూ మణెమ్మ భర్త యోహాను రైల్వే ఉద్యోగిగా పనిచేస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఆమె కుమారుడు ప్రభాకర్ గిరిజన నాయకుడిగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. మణెమ్మ చిత్రపటానికి నెల్లూరు మేయర్ పోట్లూరి శ్రావంతి, దళిత సంఘాల నేతలు మొగిలి కల్లయ్య, ఎస్.మోహన్‌దర్మ, ఎస్.మల్లి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, సర్పంచులు అనిత, మాచర్ల, నేతలు వీరరఘు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి బీజేపీతోనే సాధ్యం



మాట్లాడుతున్న భరత్‌కుమార్

బిట్రగుంట, ఫిబ్రవరి 1: రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే బీజేపీతోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర నేతలు భరత్‌కుమార్, కందుకూరి వెంకటసత్యనారాణ అన్నారు. బోగోలు మండలం ఇబ్రహీంపేటలో గురువారం పార్టీ మండల అధ్యక్షుడు నూకసాని శ్రీనివాసులు యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీజేపీని గెలిపించుకుంటే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎన్.రాజ్యలక్ష్మి, సీవీసత్యం, కే.బ్రహ్మానందం, జీ.వెంకటేశ్వర్లు, డీ.మధు, ఎల్.మధుసూదన్‌రావు తదితరులు ఉన్నారు.

ప్రతి లబ్ధిదారుడి గృహం రిజిస్ట్రేషన్ : ఆర్డీవో



రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఆర్డీవో శీనానాయక్

అల్లూరు, ఫిబ్రవరి 1: ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం అందించిన జగనన్న పక్కా గృహానికి రిజిస్ట్రేషన్ ప్రారంభమయిందని, ఈ ప్రక్రియ గురువారం నుంచి మొదలు పెట్టినట్లు కావలి ఆర్డీవో శీనానాయక్ తెలిపారు. స్థానిక సబ్‌రిజిస్ట్రారు కార్యాలయంలో జరుగుతున్న గృహాల రిజిస్ట్రేషన్‌ను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ సచివాలయాల ద్వారా ఈ ప్రక్రియను చేపట్టాల్సి ఉండగా, ప్రస్తుతం సబ్‌రిజిస్ట్రారు కార్యాలయంలో ప్రారంభించామన్నారు. అల్లూరులో ఈ ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందని సబ్‌రిజిస్ట్రారు బీ ప్రసన్నలక్ష్మిని ఆయన ప్రశంసించారు. కార్యక్రమంలో తహసీల్దారు చంద్రశేఖర్, సబ్‌రిజిస్ట్రారు కార్యాలయ సిబ్బంది వంశీకృష్ణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పెదపవని గురుకులానికి ఉత్తమ గ్రీన్ పాఠశాల అవార్డు

లింగసముద్రం, ఫిబ్రవరి 1: మండలంలోని పెదపవనిలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలకు కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వశాఖ ఉత్తమ గ్రీన్ పాఠశాల అవార్డును అందజేసింది.గత నెల 30న ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో అవార్డును అందించినట్టు ప్రిన్సిపాల్ కే స్నేహలత గురువారం చెప్పారు. తమ పాఠశాల కో-ఆర్డినేటర్, ఫిజిక్స్ అధ్యాపకురాలు జీ నాగవేణి ఢిల్లీలో సీఎస్ఈ డైరెక్టర్ సునీత నుంచి ఈ అవార్డును అందుకున్నారని ఆమె చెప్పారు.ఈ అవార్డు తమకు రావడంతో గురువారం రాష్ట్ర గురుకుల పాఠశాలల కార్యదర్శి ఆర్ మహేష్‌కుమార్ తాడేపల్లిలో తనకు ప్రశంసాపత్రం అందించారని ఆమె చెప్పారు.

హెల్మెట్ తప్పనిసరి



బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న ఎంవీఐ సుందర్‌రావు

కావలి రూరల్ : ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఎంవీఐ సుందరరావు పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక విట్స్ కళాశాల నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ సుందరరావు, అసిస్టెంట్ ఎంవీఐ కరుణాకర్, ఒకటవ పట్టణ ఎస్ఐ అంబేడ్కర్ తదితరులు పాల్గొన్నారు.

7న గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుకు ఇంటర్వ్యూలు

కందుకూరు : స్థానిక టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల7న కెమిస్ట్రీ సబ్జెక్టు గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టరు ఎం. రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో పీజీలో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలని, అదనపు అర్హతలు, బోధనానుభవం కలిగిన వారికి ప్రాధాన్యం ఇస్తామన్నారు. నెలకు గరిష్ఠంగా రూ. 28వేలు వేతనం ఇస్తామని తెలిపారు. ఆసక్తికలవారు 7వ తేదీ ఉదయం 10 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకి హాజరుకావాలని కోరారు.

ఆటోనగర్‌గా సర్వీసు రోడ్లు

● రోడ్డుపైనే బైక్‌ల మరమ్మతులు



ఉదయగిరి రోడ్డుపై బైక్‌ల మరమ్మతులు

కావలి,ఫిబ్రవరి1: కావలి నడిబొడ్డున ఉన్న ఉదయగిరి బ్రిడ్జికి ఇరువైపులా ఉన్న సర్వీసు రోడ్లు మోటారు సైకిళ్ల, ఆటో రిపేర్ల మెకానిక్‌లతో నిండిపోయాయి. ఇది ఆటోనగరా? లేక రోడ్డునా.. అంటూ పలువురు సందేహిస్తున్నారు. గతంలో మెకానిక్‌ల కోసం ముసునూరు మందాటి చెరువు వద్ద స్థలాలు కేటాయించగా, వాటిని విక్రయించుకుని బ్రిడ్జి కిందకు చేరారు. వంతెనకు ఇరువైపులా రోడ్లను పూర్తిగా ఆక్రమించి బైక్‌ల మరమ్మతులు చేస్తున్నారు. దీంతో ఆ ప్రాంతంలో రాకపోకలకు ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. అయినా పోలీస్, మున్సిపల్ అధికారులు పట్టించుకోవ టంలేదనే విమర్శలు ఉన్నాయి. ఉన్నతాధికారులు స్పందించి రోడ్లపై ఆక్రమణలు తొలగించాల్సి ఉంది.

ఉచిత కంప్యూటర్ శిక్షణ ప్రారంభం

కావలిటౌన్, ఫిబ్రవరి 1: ప్రముఖ వ్యాపారవేత్త వేలూరు జయచంద్రనాయుడు సౌజన్యంతో గురువారం ఉచిత కంప్యూటర్ శిక్షణ ప్రారంభమైంది. వెంగళరావునగర్‌లోని రోటరీక్లబ్ కార్యాలయంలో సంయుక్త సేవాసంస్థ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నిరుద్యోగులు కంప్యూటర్ శిక్షణ పొంది నైపుణ్యం పెంపొందించుకుంటే ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయన్నారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు జీ సురేంద్ర, ఖాదర్‌బాషా, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మన్ననల్ని పొందండి

అల్లూరు, ఫిబ్రవరి 1: ప్రతి ఒక్కరూ ఓర్పుగా పనిచేసి, ప్రజల మన్ననల్ని పొందాలని తహసీల్దారు చంద్రశేఖర్ అన్నారు. అల్లూరు తహసీల్దారును పల్నాడు జిల్లాకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయనకు గురువారం ఘనంగా వీడ్కోలు పలికారు.కార్యక్రమంలో డీటీ నాగలక్ష్మి, సైమన్‌బాబు, సీనియర్ అసిస్టెంట్ సుధీర్, వీఆర్వోలు, సచివాలయ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

ట్రైసైకిళ్ల పంపిణీ



దివ్యాంగులతో మాట్లాడుతున్న సుగుణమ్మ

కావలిటౌన్ : దివ్యాంగులు దైవస్వరూపులని, వారికి సేవచేయడం సామాజిక బాధ్యతని పీఎస్సార్ చారిటబుల్ ట్రస్టు అధినేత పసుపులేటి సుధాకర్ సతీమణి పసుపులేటి సుగుణమ్మ పేర్కొన్నారు. ట్రస్టు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో దివ్యాంగులకు ట్రైకిళ్లను పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ తన భర్త సుధాకర్ గెలుపోటములతో పనిలేకుండా ముందుకు పోతున్నారన్నారు.

పోషకాహారంతోనే వ్యాధి నిరోధక శక్తి

కలిగిరి : అదనపు పోషకాహారంతో వ్యాధినిరోధకశక్తి పొందేందుకు వీలు కలుగుతుందని కలిగిరి పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ బిజ్జం గీతారెడ్డి పేర్కొన్నారు. స్థానిక పీహెచ్‌సీ పరిధిలోని 16మంది క్షయ వ్యాధిగ్రస్థులకు గురువారం అదనపు పోషకాహార కిట్స్ అందచేశారు. అనంతరం మందులు అందచేశారు. కార్యక్రమంలో సాయిలక్ష్మి, శివ, షబ్బీర్, పీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.